జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 01 ఫిబ్రవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 327 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మాఘ మాసము , ఉత్తరాయణము , శిశిర రుతువు, సూర్యోదయం : 06:44 AM , సూర్యాస్తమయం : 06:21 PM. దిన ఆనందాది యోగము : శ్రీవత్స యోగము, ఫలితము: ధనలాభం , కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## బడ్జెట్ ఆమోదంలో కాంగ్రెస్ విఫలం

**మరోమారు అమెరికాకు తప్పని షట్‌డౌన్**

వాషింగ్టన్,జనవరి31(ప్రజాజ్యోతి): అమెరికా ప్రభుత్వం మరోసారి షట్ డౌన్ అయింది. 2026 బడ్జెట్ ఆమోదానికి విధించిన గడువు అర్ధరాత్రితో ముగియడంతో ప్రభుత్వ కార్యకలాపాలు పాక్షికంగా నిలిచి పోనున్నట్లు

మిగతా1 2లో..

## కరీంనగర్ మేయర్ సీటు మాదే

**కేంద్రమంత్రి బండి సంజయ్ ధీమా**

కరీంనగర్,జనవరి31(ప్రజాజ్యోతి): కరీంనగర్ మేయర్‌తో పాటు మూడు చైర్మన్ పీఠాలు తమవేనని బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం, కరీంనగర్ కార్పొరేషన్ డివిజన్ ఇంచార్జ్‌లు, కన్వీనర్లు, కో కన్వీనర్లు సమావేశంలో బండి సంజయ్ ఈ వ్యాఖ్యలు చేశారు. అత్యధిక

మిగతా 2లో..

# నోటీసు అక్రమం

## సుప్రీం మార్గదర్శకాలు ఉల్లంఘించిన పోలీసులు

- నందినగర్ ఇంటికి నోటీసులు ఎలా అతికిస్తారు
- అయినా మీకు విచారించే అధికారం లేదు
- ఎర్రవెల్లిలో అందుబాటులో ఉంటానని చెప్పాను
- నేరుగా నోటీసులు ఇవ్వకుండా రాజ్యాంగ ఉల్లంఘన
- ఏసీపీకి తనను విచారించే అధికారమే లేదు
- జుబ్లీహిల్స్ ఏసీపీకి మాజీ సీఎం కేసీఆర్ లేఖ
- నేటి విచారణకు అందుబాటులో ఉంటానని వెల్లడి

**నోటీసులను నందినగర్‌లోని కేసీఆర్ నివాసం గోడకు సిట్ అతికించడంపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మీద ఈ దుర్మార్గపు వైఖరి ఏంటి? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఆయన స్వయంగా తానుంటున్న నివాసం అడ్రస్‌తో పోలీసులకు సమాధానం ఇచ్చిన తర్వాత కూడా ఆయన లేని నివాసానికి రాత్రిపూట వచ్చి గోడకు నోటీసులు అతికించి పైశాచిక ఆనందాన్ని పొందడం దారుణమని అన్నారు. ఇది అహంకారం కాకపోతే మరింకేమిటి! అని కేటీఆర్ మండిపడ్డారు.**



హైదరాబాద్,జనవరి31(ప్రజాజ్యోతి): జుబ్లీహిల్స్ ఏసీపీకి తనను విచారించే అధికార పరిధి లేదని మాజీ సిఎం కేసీఆర్ పేర్కొన్నారు. నోటీసుల జారీలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పోలీసులు ఉల్లంఘించారని ఆరోపించారు. ఈ మేరకు జుబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరికి మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావు ఆరు పేజీల సుదీర్ఘ లేఖ రాశారు. క్రైమ్ నంబర్ 243/2024 విచారణకు సంబంధించి తన వివరణను ఈ లేఖలో వివరించారు. ముఖ్యంగా నందినగర్ నివాసం గోడపై నోటీసు అతికించడంపై కేసీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. చట్ట విరుద్ధంగా నోటీసులు అతికించడం రాజ్యాంగ విరుద్ధమని కేసీఆర్ స్పష్టం చేశారు. 65 ఏళ్లు దాటిన వ్యక్తులను.. వారి నివాసం వద్దే విచారించాలని చట్టం చెబుతోందని గుర్తు చేశారు. తాను ప్రస్తుతం ఎర్రవల్లి నివాసంలో ఉంటున్నానని, అక్కడే విచారణ జరపాలని పోలీసులకు స్పష్టంగా

మిగతా 12లో..

## గెలుపు గుర్రాలకే

# టిక్కెట్లు

**స్థానికంగా గెలిచే వారికే పార్టీ అండ**

రెబల్స్ బెడద లేకుండా చూసుకోండి

కాంగ్రెస్ నేతలకు సూచించిన సీఎం రేవంత్



హైదరాబాద్,జనవరి31(ప్రజాజ్యోతి): మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, గెలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నేతలను కోరారు. ఈ మేరకు పలు సూచనలు చేశారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ ఆన్‌లైన్ మీటింగ్ నిర్వహించింది. ఈ జూమ్ మీటింగ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా నుంచే పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, పార్టీ సీనియర్ నాయకులు, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తి కావడంతో తదుపరి కార్యాచరణపై పార్లమెంట్ నియోజకవర్గ

మిగతా 2లో..

## గోదావరి పుష్కరాలకు

# సిద్ధం కండి

**పుష్కరఘాట్లు, రహదారుల విస్తరణపై దృష్టి**

- త్వరితగతిన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి
- దేవాలయాల్లో వసతులపై దృష్టిపెట్టి ముందుకు సాగాలి
- రాష్ట్రంలో రోడ్ల నిర్వహణ; మరమ్మత్తులకు పెద్దపీట
- అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దాలి
- విజన్ 2047 లక్ష్యసాధనపై అధికారులతో సీఎస్ సమీక్ష



హైదరాబాద్, జనవరి31(ప్రజాజ్యోతి): వచ్చే సంవత్సరం జరిగే గోదావరి పుష్కరాలకు పుష్కర ఘాట్ల అభివృద్ధి, రహదారుల విస్తరణ, ఇతర మౌలిక వసతుల కల్పనకు తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. గోదావరి నది తీరంలో దాదాపు 69 ప్రాంతాలలో 74 పుష్కర ఘాట్లను గుర్తించామని అధికారులు తెలిపారు. త్వరితగతిన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి తగు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను సిఎస్ ఆదేశించారు. విజన్ 2047

మిగతా 12లో..

# పద్దు 'నిర్మల'మేనా!?

నేడు పార్లమెంట్ ముందుకు కేంద్ర బడ్జెట్


ఉదయం 11 గంటలకు బడ్జెట్ ప్రసంగం

ప్రవేశపెట్టనున్న నిర్మలాసీతారామన్

**ఆదాయపు పన్ను మినహాయింపులపైనే అందరి చూపు**

**కేంద్ర బడ్జెట్ 2026 ఆర్థికపరమైన జాగ్రత్తలు, మూలధన వ్యయం మధ్య సమతుల్యతను కొనసాగించే అవకాశం ఉంది. అదే సమయంలో రక్షణతో పాటు మౌలిక సదుపాయాలు అత్యంత ముఖ్యమని సూచించే అవకాశాలున్నాయి.**

**50 మందికి పైగా పెట్టుబడి నిర్వాహకుల నుండి సేకరించిన సమాచారం ఆధారంగా, పెట్టుబడి వేదిక స్మాల్‌కేస్ ద్వారా ఓ నివేదిక వచ్చింది. కొత్త నివేదిక ప్రకారం, స్వల్పకాలిక ప్రోత్సాహకాల కంటే దీర్ఘకాలిక సామర్థ్యాన్ని పెంపొందించే రంగాలుపై నరేంద్ర మోదీ ప్రభుత్వం ఫోకస్ చేయవచ్చు. కేంద్ర బడ్జెట్ ప్రకటనల చుట్టూ స్వల్పకాలిక మార్కెట్ హెచ్చుతగ్గుల అంచనాలతో పాటు, కేపెక్స్ ఆధారిత అంశాలకు స్పష్టమైన ప్రాధాన్యతని సూచిస్తున్నాయి.**



న్యూఢిల్లీ,జనవరి31(ప్రజాజ్యోతి): కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. ఈ వార్షిక బడ్జెట్ ఎప్పటిలాగే కొన్ని మెరుపులు, మరికొన్ని విరుపులు ఉండేలా ఉంటుందన్న చర్చ సాగుతోంది. పెద్దగా ప్రభావితం కాకపోవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశ పెడతారు. బడ్జెట్ ప్రసంగం అనంతరం సభ వాయిదా పడుతుంది. అయితే ఆదివారం ప్రవేశ పెట్టనున్న కేంద్ర ఆర్థిక బ్జడెట్ 2026 కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా పన్ను చెల్లింపుదారులు తమకు ఊరట లభించేలా బ్జడెట్ ఉంటుందనే ఆశతో ఉన్నారు. వారి ఆశలు నిజం చేసే దిశగానే కేంద్రం బ్జడెట్ ఉండనుందని సమాచారం. పన్నుల విషయంలో కీలక మార్పులు జరగవచ్చని

మిగతా 2లో..

## జీహెచ్‌ఎంసీ బడ్జెట్‌కు ఆమోదం

- రూ. 11,460 కోట్ల బడ్జెట్ ప్రకటన
- ఫిబ్రవరి 10తో ముగియనున్న పదవీకాలం

హైదరాబాద్,జనవరి31(ప్రజాజ్యోతి): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పాలక మండలి 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రూ.11,460 కోట్ల బడ్జెట్‌కు ఆమోదం తెలిపింది. గ్రేటర్ పదవీకాలం ఫిబ్రవరి 10తో ముగియనుంది. ఈ నేపథ్యంలో శనివారం చివరి కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రూ.11,460 కోట్ల బడ్జెట్‌కు కౌన్సిల్

మిగతా 2లో..

## మహా ఉప ముఖ్యమంత్రిగా సునేత్రా పవార్ ప్రమాణం

- శాసనసభా పక్ష నాయకురాలిగా ఏకగ్రీవంగా ఎన్నిక
- కార్యక్రమానికి దూరంగా శరద్ పవార్, సుప్రియా సూలె
- సునేత్రాకు అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ

ముంబై,జనవరి31(ప్రజాజ్యోతి): నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నేత, రాజ్యసభ ఎంపీ, దివంగత అజిత్ పవార్ సతీమణి సునేత్ర పవార్

మిగతా 12లో..

## కోఠి బ్యాంక్ స్ట్రీట్‌లో కాల్పుల కలకలం

హైదరాబాద్, జనవరి31(ప్రజాజ్యోతి): కోఠి బ్యాంక్ స్ట్రీట్‌లో కాల్పుల కలకలం చోటుచేసుకుంది.

మిగతా 2లో..

## చర్లపల్లి వద్ద విషాద ఘటన

**తల్లీ ఇద్దరు పిల్లలు ఆత్మహత్య**

**రైలుకింద పడి బలవన్మరణం**

హైదరాబాద్, జనవరి31(ప్రజాజ్యోతి): నగరంలో విషాద ఘటన చోటు చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర కలకలం రేపుతోంది. రైలుకింద పడి ఓ కుటుంబం బలవన్మరణానికి పాల్పడింది. శనివారం

మిగతా 12లో..

# ముగిసిన జనజాతర

## గద్దెలు వీడిన అమ్మవార్లు



చిలకలగుట్ట చేరిన సమ్మక్క

జయజయధ్వానాలతో వీడ్కోలు

ఇళ్లకు పయనమైన భక్త జనం

మేడారం,జనవరి31(ప్రజాజ్యోతి): మేడారం గద్దెపై కొలువై.. మూడు రోజులుగా పూజలందుకున్న సమ్మక్క తల్లిని భక్తుల జయజయధ్వానాల నడుమ పూజారులు వన ప్రవేశం చేయించారు. శనివారం సాయంత్రం నిర్వహించిన ఈ వేడుక ఆద్యంతం ఉద్వేగభరితంగా సాగింది. అమ్మవారిని సాగనంపే క్రతువులో గిరిజన

మిగతా 12లో..

# సంపాదకీయం

## బడ్జెట్ అంటేనే.. పన్నులు, రాయితీలు.. కోతలు!

బడ్జెట్ అంటేనే..పన్నులు, రాయితీలు..కోతలు..కేటాయింపులు అన్న సంగతి తెలిసిందే. అయితే ఎన్ని బడ్జెట్లు వచ్చినా సగటు భారతీయుడి బతుకుమారడం లేదు. ఉద్యం రాక కొందరు, చేసిన అప్పులు తీర్చ లేక కొందరు..పంటలకు గిట్టుబాటు లేక కొందరు రైతులు..పంటల కోసం చేసిన అప్పులు తీర్చలేక మరికొందరు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దేశంలో మౌళికంగా మార్పులు తీసుకుని వచ్చేలా బడ్జెట ప్రభావం చేయలేకపోతోంది. అనేక విధాలుగా చేసే అవకావం ఉన్నా ప్రభుత్వాలు అచేతనంగా ఉంటున్నాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అర్థం చేసుకోని బడ్జెట్లు ఎన్ని ప్రవేశ పెట్టినా భారత్ ఆర్థిక ప్రగతి గొర్రెతోక బెత్తెడే అన్న చందంగా ఉండిపోతోంది. యన ఆరథిక వ్యవస్థలను అర్థం చేసుకోలేక పోతున్నారు. వచ్చే సంపదను వృధా చేస్తున్నారు. ప్రధానంగా రాజకీయంగా వారి దుబారా ఖర్చులకు ఎక్కువ మొత్తం వృదా అవుతోంది. రాజకీయ నేతల జీతాలు, పెన్షన్ల, విమాన ప్రయాణాలు, అద్దెలు, అలవెన్సులు ఇలా చెప్పుకుంటూ పోతే చాంతాండంత జాబితా తయారవుతుంది. వీటిలో కోతపెట్టే పని ఏ బడ్జెట్ చేయలేక పోయింది. మోడీ గత 12 ఏళ్లుగా కూడా ఈ పనిచేయలేదు. ఇకముందు చేస్తారన్న గ్యారెంటీ లేదు. రాజకీయ నాయకుల విలాసాలకు ప్రజల డబ్బు ఖర్చు పెట్టాల్సి వస్తోంది. ప్రజలేమో అధికర ధరలు, పన్నులు, అప్పులతో తిప్పలు పడుతున్నారు. ఇక బడ్జెట్ విషయానికి వస్తే...గతంలో.. సంప్రదాయకంగా ఫిబ్రవరి చివరి రోజున సాయంత్రం 5 గంటలకు బడ్జెట్ ను ప్రవేశపెట్టేవారు. ఇంగ్లాండ్, భారత్ లలో ఒకేసారి ప్రకటనలు చేయగలిగే వలసరాజ్యాల యుగం నాటి సంప్రదాయంగా ఈ సమయం ఉంది. అయితే భారతదేశం లండన్ సమయం కంటే 4 గంటల 30 నిమిషాలు ముందుంది. కాబట్టి ఇండియాలో సాయంత్రం 5 గంటలకు బడ్జెట్ ను సమర్పించడం వల్ల యూకేలో మరుసటి రోజు ఉదయం పూట జరుగుతుంది. అయితే 1999లో అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వంలో అప్పటి ఆర్థిక మంత్రి యశ్వంత్ సిన్హా ఉదయం 11 గంటలకు బడ్జెట్‌ను ప్రవేశపెట్టి.. తొలిసారి సమయాన్ని మార్చారు. అప్పటి నుంచి బడ్జెట్‌లను ఉదయం 11 గంటలకు ప్రవేశపెడుతున్నారు. ఒకప్పుడు బడ్జెట్‌ను ఫిబ్రవరి నెల చివరి రోజున ప్రవేశపెట్టేవారు. ఇది బ్రిటీష్ కాలం నుంచి వస్తున్న ఆచారం. అయితే 2017లో మోదీ ప్రభుత్వం ఈ పాత సంప్రదాయాన్ని మార్చేసింది. నాటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్ తేదీని ఫిబ్రవరి 1కి మార్చారు. మన దేశంలో కొత్త ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1న మొదలవుతుంది. ఫిబ్రవరి చివరలోబడ్జెట్ ప్రవేశపెడితే, దానిపై చర్చలు ముగిసిన.. నిధులు విడుదలయ్యే సరికి మే లేదా జూన్ నెల వచ్చేది. దీనివల్ల కొత్త పథకాలు ప్రారంభం కావడానికి ఆలస్యమయ్యేది. అందువల్ల ఫిబ్రవరి 1నే బడ్జెట్ ప్రవేశపెడితే.. ఏప్రిల్ 1 నాటికి అన్ని పక్రియలు పూర్తవుతాయి. 2017 నుంచి ఈ కారణంతోనే ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశ పెడుతున్నారు. ఇకపోతే దేశ చరిత్రలోనే తొలిసారిగా ఆదివారం నాడు కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నారు. ఫిబ్రవరి 1 ఆదివారం అయినా సంప్రదాయం మేరకు బడ్జెట్ ప్రతిపాదనలకు పార్లమెంట్ సిద్దంగా ఉంది. వరుసగా 9వసారి ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో బడ్జెట్ ను ప్రవేశపెడతారు. ఆదాయపు పన్ను స్లాబ్‌లలో ఏవైనా మార్పులు ఉంటాయా? అని మధ్యతరగతి ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా స్టాండర్డ్ డిడక్షన్ పరిమితిని పెంచుతారని ప్రచారం జరుగుతోంది. ఈ ప్రకటనలు మీ భవిష్యత్తు పొదుపు, పన్ను బాధ్యతలపై నేరుగా ప్రభావం చూపుతాయి. గ్యాస్ సిలిండర్ ధరల సవరణ ప్రతి నెల ఒకటో తేదీన ఆయిల్ కంపెనీలు ఎల్‌పీజీ ధరలను సమీక్షిస్తాయి. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరల్లో వస్తున్న మార్పుల వల్ల ఫిబ్రవరి 1 ఉదయం 6 గంటలకే కొత్త ధరలు వెల్లడికానున్నాయి. కమర్షియల్ సిలిండర్లతో పాటు డొమెస్టిక్ గ్యాస్ ధరలు తగ్గుతాయా లేదా పెరుగుతాయా అనేది నేడు తేలిపోతుంది.బ్యాంకింగ్, సేవింగ్స్ ఖాతాల్లో మార్పులు ఫిబ్రవరి 1 నుంచి ఐసీఐసీఐ , హెచ్‌డిఎఫ్‌సి వంటి ప్రధాన బ్యాంకులు తమ సేవా రుసుములను మార్చుతున్నాయి. ముఖ్యంగా క్రెడిట్ కార్డ్ రివార్డ్ పాయింట్లు, రెంట్ పేమెంట్స్‌పై అదనపు ఛార్జీలు , మినిమమ్ బ్యాలెన్స్ మెయింటెనెన్స్ నియమాలు మారబోతున్నాయి. కొన్ని బ్యాంకులు తమ ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను కూడా సవరించే అవకాశం ఉంది. ఇవన్నీ ఇలావుంటే దేశ ద్రవ్యలోటు 2025 డిసెంబరు చివరకు రూ.8.55 లక్షల కోట్లుగా నమోదైంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యలోటు, జీడీపీలో 4.4శాతం లేదా రూ.15.69 లక్షల కోట్లుగా ఉండొచ్చని కేంద్రం అంచనా వేసింది. ఈ అంచనాల్లో తాజా గణాంకాలు 54.5 శాతానికి సమానం. 2024-25 ఇదే సమయంలో ద్రవ్యలోటు బడ్జెట్ లక్ష్యంలో 56.7 శాతంగా ఉంది. ప్రభుత్వ ఆదాయ, వ్యయాల వ్యత్యాసాన్ని ద్రవ్యలోటుగా పరిగణిస్తారు. కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్ గణాంకాల ప్రకారం.. డిసెంబరు చివరకు ప్రభుత్వానికి రూ.25.25 లక్షల కోట్ల ఆదాయం వచ్చింది. బడ్జెట్ అంచనాల్లో ఈ మొత్తం 72.2 శాతానికి సమానం. ఇందులో రూ.19.39 లక్షల కోట్లు పన్నుల రూపేణ, రూ.5.39 లక్షల కోట్లు పన్నేతర ఆదాయంగా లభించింది. రుణ రహిత పెట్టుబడి సాధనాల్లో రూ.46,047 కోట్లు సమకూరాయి. ఏప్రిల్- డిసెంబరు నెలల్లో పన్ను ఆదాయంలో వాటా రూపేణ రాష్ట్రాలకు రూ.10.38 లక్షల కోట్లు బదిలీ చేశారు. 2024-25 ఇదే కాలంలో బదిలీ చేసిన మొత్తం కంటే ఇది రూ.1.37 లక్షల కోట్లు అధికం. ఏప్రిల్-డిసెంబరులో మొత్తం ప్రభుత్వ వ్యయాలు రూ.33.8 లక్షల కోట్లకు చేరాయి. బ్జడెట్ అంచనాల్లో ఇవి 66.7 శాతానికి సమానం. ఇందులో రూ.25.93 లక్షల కోట్లు రెవెన్యూ వ్యయాలు కాగా.. రూ.7.87 లక్షల కోట్లు పెట్టుబడి వ్యయాలు. రెవెన్యూ వ్యయాల్లో రూ.9.11 లక్షల కోట్లు వడ్డీ చెల్లింపులకు, రూ.3.17 లక్షల కోట్లు ప్రధాన రాయితీలకు వెచ్చించారు. ఇంతగా లోటు ఉన్నప్పటికీ ఆదాయం బాగానే ఉంటోంది. అంటే వృధా ఖర్చుల కారణంగా ద్రవ్యలోటు పెరుగుతోంది. దీనికి నిర్మలమ్మ సమాధానం బడ్జెట్‌లో లభిస్తుందా లేదా అన్నది చూడాలి. వృధాఖర్చుల, అనవసర పథకాలు వంటివన్నీ పక్కన పెడితే తప్ప దేశం గట్టెక్కదు.

## కోఠి బ్యాంక్ స్ట్రీట్‌లో కాల్పుల కలకలం

మొదటిపేజీ తరువాయి..

ఎస్‌బిఐ ప్రధాన కార్యాలయం వద్ద శనివారం ఉదయం ఈ ఘటన జరిగింది. తుపాకీతో కాల్పులు జరిపిన దుండగులు రూ.6 లక్షలు ఎత్తుకెళ్లారు. ఉదయం 7 గంటలకు ఏటీఎంలో డబ్బులు డిపాజిట్ చేసేందుకు రిషద్ అనే వ్యక్తి వచ్చాడు. అతడిని దుండగులు వెంబడించి.. కాల్పులు జరిపారు. రూ. 6 లక్షల నగదు ఎత్తుకెళ్లారు. ఘటనలో రిషద్ కాలికి తూటా గాయమైంది. అతడిని ఉస్మానియా ఆస్పత్రికి తరలించి.. ఘటనాస్థలిలో సీసీటీవీ ఫుటేజీని సుల్తాన్ బజార్ పోలీసులు పరిశీలిస్తున్నారు. బైకుపై వచ్చిన ఇద్దరు దుండుగులు కాల్పులు జరిపి డబ్బు ఎత్తుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. బాధితుడు రిషద్‌ను నాంపల్లిలోని వస్త్ర వ్యాపారిగా గుర్తించారు. ఘటనాస్థలిని డీసీపీ శిల్పవల్లి పరిశీలించారు. క్లూస్ టీమ్స్ ఇప్పటికే ప్రాథమిక వివరాలు సేకరించినట్లు తెలిపారు. ఉదయం 6:30 నుంచి 7 గంటల మధ్య ఘటన జరిగినట్లు మాకు సమాచారం అందింది. కాల్పులు జరిగిన వెంటనే అలర్ట్ అయ్యాం. నిందితుల కోసం ఐదు బృందాలు గాలిస్తున్నాయి. రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఇలా జరగడం దురదృష్టకరం. నిందితులు తప్పించుకోలేరని అన్నారు.

# పద్దు ‘నిర్మల’మేనా!?

మొదటిపేజీ తరువాయి..

ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. బడ్జెట్ 2026లో ఆదాయపు పన్ను నిబంధనలో పలు మార్పులు రానున్నాయి. ముఖ్యంగా ఉద్యోగులు, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు, సీనియర్ సిటిజన్లకు లాభం చేకూరేలా ఈ మార్పులను కేంద్రం తీసుకువస్తుందని సమాచారం. పన్ను నిర్మాణాన్ని సరళీకృతం చేయడం, పన్ను విషయంలో భారాన్ని తగ్గించడం, పారదర్శకత, డిజిటల్ పన్ను వ్యవస్థను ఎంచుకోవడానికి ఎక్కువ మందిని ప్రోత్సహించడమే లక్ష్యంగా బడ్జెట్ ఉండనుందన్న వార్తలు వస్తున్నాయి. పాత ఆదాయపు పన్ను చట్టం 1961 నుంచి.. కొత్త ఆదాయపు పన్ను చట్టం 2025 వరకు సరళమైన పరివర్తనలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. సత్వర పన్ను వాపసులు, సరళీకృత సమ్మతి కీలక లక్ష్యాలుగా ఉండనున్నాయని సమాచారం. వార్షిక సమాచార ప్రకటన, పన్ను చెల్లింపుదారుల సమాచార సారాంశం వంటి వ్యవస్థలు పన్ను దాఖలును సులభతరం చేశాయి. డిజిటల్ వ్యవస్థను మరింత నమ్మదగినదిగా, పారదర్శకంగా మార్చడంపై బడ్జెట్ 2026 దృష్టి సారించే అవకాశముంది. ఏఐని సరిగ్గా ఉపయోగించినట్లయితే పన్ను రిటర్న్‌లను ఆటోమేటిక్‌గా దాఖలు చేయొచ్చని, లోపాలను తగ్గించవచ్చని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పన్ను వాపసుల కోసం రియల్‌టైమ్ ట్రాకింగ్ వ్యవస్థ కూడా సాయపడనుంది. ఆదాయపు పన్ను కేసుల వేగవంతమైన పరిష్కారంపై ప్రాధాన్యం, క్రిప్టో, డిజిటల్ ఆస్తులపై స్పష్టమైన నియమాలకు ఉపయోగ పడుతుంది. మరోవైపు.. కొత్త పన్ను విధానం వచ్చినప్పటికీ కొన్ని అంశాల్లో పాత పన్ను విధానం అందుబాటులో ఉంటుందని సమాచారం. ముఖ్యంగా గృహ రుణాలు, బీమా ప్రీమియంలు, పదవీ విరమణ పొదుపులు, ఇతర పెట్టుబడులకు సంబంధించిన పన్ను తగ్గింపులకు సంబంధించి పాత విధానాలే ఉంటాయని తెలుస్తోంది. బాగా పన్ను రాయితీ కలిగిన వారు పాత పన్ను విధానం నుంచి ప్రయోజనం పొందడం కొనసాగించవచ్చు. అయితే తక్కువ పన్ను మినహాయింపులు ఉన్న వ్యక్తులు కొత్త విధానాన్ని మరింత ఆకర్షణీయంగా భావించవచ్చని నిపుణులు చెబుతున్నారు. సరైన విధానాన్ని ఎంచుకోవడం ప్రతి ఆర్థిక సంవత్సరంలో



ఒక ముఖ్యమైన నిర్ణయం అవుతుంది. విద్యా, గృహ ఖర్చులు, రోజువారీ జీవన వ్యయాలను నిర్వహించే కుటుంబాలకు ఈ మార్పులు ఆర్థికంగా ఊపిరి పీల్చుకునే అవకాశాన్ని అందించవచ్చు. 2026లో ఆదాయపు పన్ను నియమాల మార్పు నుంచి సీనియర్ సిటిజన్లు కూడా ప్రయోజనం పొందవచ్చు. ముఖ్యంగా పెన్షన్ ఆదాయం, వాటి వడ్డీ ఆదాయాలపై సరళీకృత పన్ను విధించడం ద్వారా పన్ను దాఖలును సులభతరం చేస్తాయి. ఏది ఏమైనప్పటికీ.. ట్యాక్స్ ప్లేయర్లకు కేంద్రం శుభవార్త చెప్పనుందని ఆర్థిక నిపుణులు బలంగా చెబుతున్నారు. గత సంవత్సరం ప్రవేశ పెట్టిన పన్ను విధానం పెద్దగా ప్రయోజనకారిగా లేదన్న విమర్శలు వచ్చాయి.

## కరీంనగర్ మేయర్ సీటు మాదే

మొదటిపేజీ తరువాయి..

స్థానాలను కైవసం చేసుకోవడమే మా లక్ష్యం. గెలిచే చోట కార్యకర్తలకే సీట్లు ఇస్తున్నాం. గెలిచే అవకాశం లేనిచోట మాత్రమే ప్రత్యామ్నాయ నేతలకు టిక్కెట్లుటిక్కెట్ రాని వారికి నామినేటెడ్,



పార్టీ పదవులతో న్యాయం చేస్తాం. తొందరపడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు. తప్పుడు ప్రచారాలు నమ్మకండి. డివిజన్లలో అందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి పార్టీని గెలిపించండి’ అని పిలుపునిచ్చారు. ఇదిలావుంటే కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో నామినేషన్ల పరిశీలన పక్రియ కొనసాగింది. శనివారం డివిజన్ల వారీగా వచ్చిన నామినేషన్లను వేరు చేసి ఒక్కొక్కటిగా రిటర్నింగ్, సహాయ అధికారులు పరిశీలించారు. మొత్తం 1,257 నామినేషన్లు వచ్చాయి. దీనికి 736 మంది దరఖాస్తు చేశారు.

# గెలుపు గుర్రాలకే టిక్కెట్లు

మొదటిపేజీ తరువాయి..

ఇన్‌ఛార్జ్‌లకు, నేతలకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలి. అభ్యర్థుల ఎంపికలో నిర్లక్ష్యం వద్దు. భాజపా, బీఆర్ఎస్ అభ్యర్థులకు దీటుగా కాంగ్రెస్ అభ్యర్థులు ఉండాలి. ప్రతి డివిజన్, ప్రతి వార్డు గెలుపు మనకు ముఖ్యమే. రెబల్స్ విషయంలో మాట్లాడి సమన్వయం చేసుకోవాలి. పార్టీ బలహీనంగా ఉన్న మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, మంత్రుల మధ్య అంతరం లేకుండా చూడాలి‘ అని పార్టీ శ్రేణులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచనలు చేశారు. మున్సిపల్ ఎన్నికల సర్వే నివేదికలను టీపీసీసీ చీఫ్ సీఎంకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ 90 శాతం స్థానాలను కైవసం చేసుకోవాలని రేవంత్ రెడ్డి టార్గెట్ నిర్దేశించారు. రెబల్స్ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు. ఫిబ్రవరి 3 నుంచి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. తెలంగాణలో 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఈ ఎన్నికల్లో జీహెచ్‌ఎంసీకి మినహాయింపునిచ్చారు. మొత్తం 2,996 వార్డులకు పోటీ జరగనుంది. ఈనెల 28 నుంచి ప్రారంభమైన నామినేషన్ల పక్రియ శుక్రవారంతో ముగిసింది. శనివారం నాడు నామినేషన్ల పరిశీలన జరుగనుంది. ఫిబ్రవరి మూడున నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనుంది. ఆ రోజు ఉదయం 7:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13న ఫలితాలు వెలువడనున్నాయి. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. ఫిబ్రవరి 1న హైదరాబాద్‌కు రానున్నారు. ఆయన వచ్చాక పార్టీ ముఖ్య నేతలతో కీలక సమావేశం నిర్వహించి మున్సిపల్ ఎన్నికలు, ప్రస్తుత రాజకీయ పరిణామాలపై చర్చించనున్నట్లు సమాచారం. ఆపై ఫిబ్రవరి 3 నుంచి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్న సీఎం.. పలు జిల్లాల్లో నిర్వహించే ప్రచార సభల్లో పాల్గొననున్నట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

# రేవంత్ రెడ్డిది ప్రతీకార వాంఛ

### ట్యాపింగ్ చేయమని ఏ సిఎం చెప్పరు

### ఫోన్ ట్యాపింగ్ పేరుతో రేవంత్ వేధింపులు

### బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్

సిద్దిపేట,జనవరి31(ప్రజాజ్యోతి): రాజకీయ నేతలకు ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధం లేదని బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఐపిఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఫోన్ నెంబర్లు ఇచ్చి ట్యాప్ చేయమని ఏ ముఖ్యమంత్రి కూడా చెప్పరని అన్నారు. రేవంత్ రెడ్డి అసలు సమస్యలను పక్కదారి పట్టించడం కోసం ఇలా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. సిద్దిపేట పట్టణంలోని రంగదాంపల్లి అమర వీరుల స్థూపం వద్ద బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ పేరుతో రెండేళ్ల నుంచి బీఆర్ఎస్‌పై వేధింపులు కొనసాగుతున్నాయి. తెలంగాణలో సమస్యలను పక్క దారి పట్టించి.. అలీబాబా 40దొంగలు తరహాలో కాంగ్రెస్ నాయకులు అనేక కుంభకోణాలు చేస్తున్నారు.

బీఆర్ఎస్ నాయకుల గొంతు నొక్కడం కోసం సిట్ పేరిట కుట్రలు కొనసాగుతున్నారు. రాజకీయ నాయకులకు ట్యాపింగ్‌తో ఎలాంటి సంబంధం ఉండదు. 1875లోనే ట్యాపింగ్‌పై చట్టం వచ్చింది.ఏ ముఖ్యమంత్రి కూడా ట్యాపింగ్ చేయమని ఎవరికి చెప్పరు. ప్రతిపక్ష నాయకులను వేధించడం కోసం సిట్ వేశారు. విచారణ జరుగుతున్న క్రమంలో వ్యక్తిగత హననం చేసేలా మీడియాకి లీకులు ఇస్తున్నారు. కాంగ్రెస్ కుట్రల నుండి కేసీఆర్ తెలంగాణ తేవడమే నేరమా?. రేవంత్ రెడ్డి కక్షతోనే కేసీఆర్‌కి నోటీసులు ఇస్తూ వేధిస్తున్నారు. రాష్ట్ర మంత్రులు సమ్మక్క సారలమ్మ జాతరకి రమ్మని ఎర్రవెల్లికి వెళ్ళి ఆహ్వానిస్తారు. కానీ, పోలీస్ అధికారులు నంది నగర్ ఇంటి వెళ్లి నోటీసులు ఇస్తారు. ఇది దుర్మార్గమైన చర్య. ప్రతీకార వాంఛతో రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారు. ఎలక్షన్ అఫిడవిట్‌లో హరీష్ రావు అడ్రస్ సిద్దిపేటలో ఉంటే హైదరాబాద్ ఇంటి అడ్రస్‌కి నోటీస్ ఇచ్చారు. కేసీఆర్‌కి మాత్రం హైదరాబాద్‌లో నోటీస్ ఇచ్చారు. రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు శిక్ష వేయడం ఖాయం అని ఘాటు విమర్శలు చేశారు.

## జీహెచ్ఎంసీ బడ్జెట్‌కు ఆమోదం


మొదటిపేజీ తరువాయి..

ఆమోదం తెలిపింది. సమావేశంలో వివిధ పార్టీల కార్పొరేటర్ల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కేసీఆర్ హయాంలో జీహెచ్ఎంసీ అప్పుల పాలైందని, అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ కార్పొరేటర్లు ఆరోపించారు. దీనికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆందోళన చేశారు. అయితే మేయర్ గద్వాల విజయలక్ష్మి నచ్చచెప్పడంతో ఇరు పార్టీల కార్పొరేటర్లు సర్దుమణిగారు. అనంతరం 2026-27 బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోద ముద్ర వేసింది. బడ్జెట్ పద్దుల్లో జీహెచ్ఎంసీకి వివిధ మార్గాల్లో వచ్చిన ఆదాయం : రూ.6,441కోట్లుగా చూపారు. ఇందులో జీహెచ్ఎంసీ ఖర్చు : రూ.4,057కోట్లు, రెవెన్యూ మిగులు : రూ.2,384 కోట్లు, జీహెచ్ఎంసీ రెవెన్యూ గ్రాంట్స్ : రూ.400 కోట్లుగా చూపారు. కొత్తగా విలీనమైన మున్సిపాలిటీల కోసం కేటాయింపులు: రూ.2,260 కోట్లుగా చూపారు. విలీనమైన 27 మున్సిపాలిటీల నుంచి వచ్చిన రెవెన్యూ : రూ.1,860 కోట్లుగా ప్రకటించారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ.. ’ఇది మా చివరి సమావేశం. భావోద్వేగంతో కూడుకున్నది. ప్రతి నిర్ణయం వెనుక మీ బాధ్యత కనిపించింది. ఉద్యోగులు, సిబ్బంది సమర్థంగా పని చేశారు. నగర అభివృద్ధికి చేసిన కృషి మరువలేనిది. అంతా కలిసికట్టుగా పని చేశారు. ప్రజలకు మెరుగైన సేవల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాం.

## బడ్జెట్ ఆమోదంలో కాంగ్రెస్ విఫలం

మొదటిపేజీ తరువాయి..

అంతర్జాతీయ మీడియా శనివారం వెల్లడించింది. అమెరికాలో డొనాల్డ్ ట్రంప్ సర్కార్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతిపాదనలను ఆమోదించడంలో కాంగ్రెస్ విఫలం కావడంతో ప్రభుత్వం మరోసారి షట్ డౌన్ లోకి వెళ్లిపోయింది. 2026 సంవత్సరానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను ఆమోదించడానికి అర్ధరాత్రి వరకూ గడువు ఉన్నా.. ఆ లోపు దాన్ని కాంగ్రెస్ ఆమోదించలేకపోయింది. ఈ నేపథ్యంలో నిర్ణీత గడువును కాంగ్రెస్ దాటవేయడంతో ప్రభుత్వం శనివారం పాక్షికంగా షట్ డౌన్ అయింది. దీంతో పలు సేవలు నిలిచిపోబోతున్నాయి. షట్‌డౌన్ స్వల్పకాలికంగా ఉండవచ్చని సెనేటర్లు చెబుతున్నారు. మరోవైపు గడువుకు ముందు బడ్జెట్ పై ఎలాంటి ఒప్పందం కుదరకపోవడంతో, తాత్కాలిక లేదా



పూర్తి-సంవత్సర నిధుల చర్యను కాంగ్రెస్ ఆమోదించే వరకు కీలకం కాని పలు ప్రభుత్వ కార్యకలాపాల్ని నిలిపేస్తున్నారు. సభ తిరిగి సమావేశం అయ్యాక సెనేట్ మద్దతు ఉన్న ఒప్పందాన్ని ఆమోదించడానికి తగినంత మద్దతును కూడగట్టడానికి చట్టసభ సభ్యులు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. తాజా పరిణామాల నేపథ్యంలో ?. అమెరికాలో దాదాపు మూడో వంతు ప్రభుత్వ కార్యకలాపాలు ప్రభావితమయ్యాయి. విద్య, ఆరోగ్యం, గృహ నిర్మాణం, రక్షణను నిర్వహించే అనేక ఏజెన్సీలలో షట్‌డౌన్ చర్యలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ విభాగాలు రాత్రికి రాత్రే షట్‌డౌన్ ప్రణాళికలను అమలు చేయడం ప్రారంభించాలని భావించాయి. కానీ ఇది తాత్కాలికమేనన్న అంచనాలతో ఆ ప్రతిపాదన విరమించుకున్నాయి. వచ్చే వారం ప్రారంభంలో కాంగ్రెస్ ఊహించిన విధంగా ప్యాకేజీని ఆమోదిస్తే, కొన్ని రోజుల్లో నిధుల పునరుద్ధరణ ఉంటుందని అంచనా వేస్తున్నారు. షట్‌డౌన్ కొనసాగితే మాత్రం పదివేల మంది ప్రభుత్వ కార్మికులు జీతం లేని సెలవును ఎదుర్కోవలసి రావచ్చు, లేదా నిధులు అందేవరకు జీతం లేకుండా పని చేయాల్సి రావచ్చు.

**IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE AT : KAMAREDDY**

**O.S.No. 208 of 2025**

Between:

Vadla Bala Laxmi ..... Plaintiff

AND

The Tahsildar, Tahsil Office, Machareddy Mandal & others .... Defendants

To,

**Whomsoever it may concern,**

Please take notice that the above named plaintiff has filed above petition for declaring her as legal heir of the deceased VADLA NARSAVVA W/O VADLA BUCHI RAJAM @ BUCHCHI RAJAIAH R/o Akkapur (v).

Hence it is informed through this notice, if any person/s having any claim, objection and interest against the claim of plaintiff, amy appear before the above court on **18.03.2026 at 10.30 AM** to answer the claim, failing which court will proceed further and grant the relief as prayed.

**// BY ORDER OF COURT //**

**B.TIRUPATHI,** Advocate

Kamareddy

**Cell: 9490059862**

**CHANGE OF NAME**

I, **MANGALAGIRI VENKATESH S/o. M. Sarabha Chary,** H.No. 10-148/3, Plot 135, Sai Nagar, Balanagar Mandal, Medchal-Malkajgiri Dt, TG -42. My daughter name was appearedin Aadhaar (7287 5000 0137) as JAMMOJU AVYAKTHA VARSHINI has changed the name after adoption order RSTE20250724545811 at District Megistrate of Medchal-Malkajgiri, and here by called as MANGALAGIRI AVYAKTHA VARSHINI D/o MANGALAGIRI VENKATESH. My daughter name hereby appears as JAMMOJU AVYAKTHA VARSHINI, in Aadhaar and need to be changed as MANGALAGIRI AVYAKTHA VARSHINI D/o. MANGALAGIRI VENKATESH.

**Sd/-MANGALAGIRI VENKATESH**

**9885985298**

**CHANGE OF NAME**

I, **MANGALAGIRI VENKATESH S/o. M. Sarabha Chary,** H.No. 10-148/3, Plot 135, Sai Nagar, Balanagar Mandal, Medchal-Malkajgiri Dt, TG -42. My son name has appearedin Aadhaar (2708 4128 1468) as JAMMOJU AASHRITH VIRAT has changed the name after adoption order RSTE20250724545811 at District Megistrate of Medchal-Malkajgiri, and here by called as MANGALAGIRI AASHRITH VIRAT S/o. MANGALAGIRI VENKATESH.My son name hereby appears as JAMMOJU AASHRITH VIRAT, in Aadhaar and need to be changed as MANGALAGIRI AASHRITH VIRAT S/o. MANGALAGIRI VENKATESH.

**Sd/- MANGALAGIRI VENKATESH**

**9885985298**

**TELANGANA GRAMEENA BANK**

**ADILABAD MAIN BRANCH**

**Beside Dwaraka Hotel, Dwaraka nagar, Adilabad**

**DEMAND NOTICE TO THE BORROWER**

**(Notice under Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act 2002 Section 13(2))**

It is hereby inform that borrower **Sri MD Tajuddin** S/o Sri Ahmed Mohiuddin availed loan facilities from the bank and failed to pay principal and interest to the concern loan and the loan has been classified as non performance asset (NPA) Under Section 13(2) of Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act 2002 notice has been issued to his last known address. But, the same has been returned without handover to him. Hence this information has been informing through this public notice.

| Name of Borrower | Property details | Notice Date 06-01-2026 | Outstanding Amount (As on Notice date) |
|---|---|---|---|
| **MD Tajuddin** S/o Sri Ahmed Mohiuddin H.No: 1-4-349/9/A, Masood Nagar, Adilabad-504001 Mob: 9989520350, 9494312139, 8919913209 | Door No: 4-4-120/2/4 (4-7-120/1) Commercial Complex, Sy. No: 31, Plot No: 77 admeasuring 385 Sy.Yds =3465 sft, situated at Revenue village, Bhuktapur, Adilabad. **North:** Road, **South:** land of Khaja Moinuddin, **East:** Road, **West:** Road. | NPA Date 31/12/2025 | Rs. 2,39,016/- |

The above person has failed to pay the above mentioned amount along with future interest and incidental expenses. Hence for the rules SARFAESI Act Section 13(2) with in 60 days from the notice date the above mentioned person failed to pay the above mentioned amount along with future interest and incidental expenses the bank may take SARFAESI Act Section 13(4)and any other provisions in the act. This notice is issued without prejudice to the rights of the Bank under available provision of any other act or any acts or legal acts.

Date: 31-01-2026

Place: Adilabad

**Sd/- Authorised Officer,**

**Telangana Grameena Bank, Adilabad Main Branch**

## పెంబి మండలకేంద్రంలో ఘనంగా గద్దర్ జయంతి

- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రేఖ నాయక్




**ఖానాపూర్ జనవరి 31 (ప్రజా జ్యోతి) :** పెంబి మండల కేంద్రంలో విప్లవ గాయకుడు, ప్రజాయుద్ధ నౌక గద్దర్ 77వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే రేఖ శ్యాం నాయక్ ముఖ్య అతిథిగా హాజరై గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్దర్ ప్రజల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని, ఆయన విప్లవ గీతాలు సమాజానికి ఎల్లప్పుడూ మార్గదర్శకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెంబి గ్రామ సర్పంచ్ మల్లెపెల్లి సత్యనారాయణ స్వామి వివిధ గ్రామాల మండల సర్పంచ్‌లు,టీకశీ భీమ్ రావు , ప్రజాప్రతినిధులు తులల శంకర్ కృష్ణమాచారి, మాజీ మార్కెట్ చైర్మన్ పుప్పాల శంకర్ నాయకులు, యువత గ్రామస్తులు పాల్గొన్నారు. సర్పంచుల ఫోరం అధ్యక్షులు స్వామి కి సన్మానం ఈ సందర్భంగా పెంటి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మల్లెపల్లి సత్యనారాయణ స్వామిని శాలువాతో మాజీ ఎమ్మెల్యే రేఖ శ్యాం నాయక్ సన్మానించారు దేవేందర్ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా, శాంతియుతంగా కొనసాగింది.

## అండర్ ట్రయల్ ఖైదీల కేసులపై సమీక్ష సమావేశం

సమావేశంలో పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి , జిల్లా ఎస్పీ




**నిర్మల్, జనవరి 31 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో జిల్లా న్యాయ మూర్తి ఛాంబర్‌లో, జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు శ్రీవాణి అధ్య క్షతన, జిల్లా పోలీసు అధికారి డా.జి.జానకి షర్మిల సమక్షంలో అండర్ ట్రయల్ ఖైదీల కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జైల్లో ఉన్న అండర్ ట్రయల్ ఖైదీలకు సంబంధించిన కేసుల స్థితిగతులను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న కేసుల్లో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీట్లు దాఖలు చేయాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. అనవసరంగా ఖైదీలు జైల్లో ఉండకుండా, న్యాయపరమైన ప్రక్రియ వేగవంతం చేయాలనే ఉద్దేశంతో ఈ సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు.అలాగే, చట్టపరమైన అర్హత ఉన్న ఖైదీలకు బెయిల్, విడుదల వంటి అంశాలను కూడా పరిశీలించాలని, న్యాయ సూత్రాలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా న్యాయమూర్తి శ్రీ వాణి, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తో పాటు అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి,డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ రాధిక, ఆర్ డి ఓ రత్న కల్యాణి, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది ఉన్నారు.

## ఫేర్వెల్ డే వేడుకల్లో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే



**నేరడిగొండ జనవరి 31(ప్రజా జ్యోతి) :** నేరడిగొండ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫేర్వెల్ డే వేడుకలకు ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు చేసిన నృత్యాలను వీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. విద్యార్థినిలు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నీలిమ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్ తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నర నారాయణ స్వామి ఆలయంలో కుంకుమ పూజలు



**జన్నారం,జనవరి31(ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని కలమడుగు నర నారాయణస్వామి దేవాలయ 41వ వార్షికోత్సవ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు నిర్వహించారు.వేద పండితులు కాకేరి రాజా నరేంద్ర శర్మ ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో కుంకుమ పూజలు నిర్వహించగా ఈ కుంకుమ పూజలలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ స్వదేశ్ రావు,సర్పంచ్ బొంతల నాగమణి మల్లేష్,కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా నరసింహుని కళ్యాణం

- నరసింహుని నామ స్మరణతో మార్మోగిన ఆలయప్రాంగణం
- వేదమంత్రాలతో పులకించిన భక్తజనం




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జనవరి 30, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కడం మండలంలోని దిల్దార్ నగర్, ఎలగడప, సారంగాపూర్ గ్రామాలకు చెందిన అక్కకొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈరోజు స్వామి వారి కళ్యాణోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఉదయాత్పూర్వమే అర్చకులు ఒద్దిపర్తి వెంకటరమణా చార్యులు, ఒద్దిపర్తి విష్ణువర్ధన చార్యులు స్వామి వారికి పంతామృత అభిషేకం చేసి, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాఃవాచనం, మత్సంగ్రహణం, పుట్టమన్ను తీసుకరావటం, ధ్వజారోహనం నిర్వహించి, గరుడ ఆరాధనతో సంతానార్థులకు విశేష గరుడ ప్రసాదాన్ని అందచేశారు. అనంతరం విశేషంగా భక్తులు వీక్షింస్తుండగా చిన్నజీయర్ స్వామి శిష్యులైన శ్రీమాన్ చీదళ్ళ విశ్వనాథా చార్యులు, శ్రీమన్ వింజమూరి శాయిమనీశ్, చక్రపాణి నర్సింహమూర్తి, ఆద్వర్యంలో గోవిందుల శ్రీ నివాస చార్యులు, సేనాపతి కృష్ణచంద్ర, తిరుక్కండ్యూర్ సౌమిత్ అత్యద్భుతంగా కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమీటీ గౌరవ చైర్మన్ కొండాడి జగ్గారావు, చైర్మన్ కొప్పుల లక్ష్మణ్ స్వయంగా పర్యవేక్షించి వచ్చిన భక్తులందరికి అన్నదానాన్ని నిర్వహించి సకల సౌకర్యాలను కల్పించారు.

# జిల్లాలో షీ టీమ్ భరోసాపై విస్తృత అవగాహన

- నిర్మల్ ఉత్సవాల్లో ప్రశాంత వాతావరణం
- విద్యార్థులకు గుడ్ టచ్-బ్యాడ్ టచ్, పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన
- మహిళలు, బాలికల రక్షణే ప్రధాన లక్ష్యం
- జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల






**నిర్మల్, జనవరి 31 (ప్రజా జ్యోతి) :** జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆదేశానుసారం షీటీమ్,భరోసా సిబ్బంది జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు, ప్రజల మధ్య రోజంతా విస్తృత అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమాల్లో భాగంగా ఇటీవల నిర్వహించిన నిర్మల్ ఉత్సవాల సందర్భంగా ఎక్కడా కూడా ఈవ్ టీజింగ్, ఆకతాయిల వేధింపులు లేదా ఇతర అవాంఛనీయ సంఘటనలు జరగకుండా షీ టీమ్--భరోసా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తించి శాంతిభద్రతలను సమర్థవంతంగా కాపాడారు.అదేవిధంగా, పట్టణంలోని వాసవి స్కూల్ పరిసరాల్లో రెండు--మూడు రోజులుగా కొంతమంది మైనర్లు స్కూల్ ముగిసే సమయంలో అక్కడే చక్కర్లు కొడుతున్నారన్న సమాచారాన్ని స్కూల్ హెడ్‌మాస్టర్ తెలియజేయగా, భరోసా సిబ్బంది వెంటనే అక్కడికి వెళ్లి పహరా నిర్వహించి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారు మైనర్లు కావడంతో భరోసా సెంటర్‌కు పిలిపించి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. అలాగే భరోసా-షీ టీమ్ ఆధ్వర్యంలో జెడ్పీహెచ్‌ఎస్ వడ్యాల్, కనకాపూర్ పాఠశాలల్లో విద్యార్థులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పిల్లలకి భరోసా సెంటర్ అందించే సేవల వివరాలు, పోక్సో చట్టం, నేరాలకు విధించే శిక్షలు,కొన్ని కేస్ స్టడీస్ ద్వారా అవగాహన సోషల్ మీడియా లాభాలు, నష్టాలు, విద్య యొక్క ప్రాముఖ్యత, గుడ్ టచ్-బ్యాడ్ టచ్ ఇలా అవగాహన కల్పిస్తున్నారు. అంతేకాకుండా డయల్ 100, 1098, 1930 హెల్ప్‌లైన్ నంబర్ల ప్రాముఖ్యతను గురించి కూడా క్లుప్తంగా వివరించడం జరిగింది.మహిళలు, బాలికలు, విద్యార్థుల భద్రతే లక్ష్యంగా జిల్లాలో షీ టీమ్ భరోసా సిబ్బంది నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, చట్టపరమైన రక్షణ కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని జిల్లా ఎస్పీ తెలిపారు.

# సీఎం కప్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

- వాలీబాల్ ఆడి క్రీడలు ప్రారంభించి
- శారీరకంగా ఫిట్ ఉండాలంటే క్రీడల్లో పాల్గొనాలి




**నేరడిగొండ జనవరి 31 (ప్రజాజ్యోతి) :** సీఎం కప్ పోటీల్లో భాగంగా నెరడిగొండ మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో నిర్వహించిన జిపి మరియు మండల స్థాయి టౌర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి ప్రారంభించారు. విద్యార్థులు ఘన స్వాగతం స్వీకరించిన అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ. క్రీడల్లో ఎంత ఉత్సాహంతో పాల్గొనితే అంతా ఎత్తుకు ఏదుగుతారని, తాను సైతం క్రీడల్లో రాణించి పిఈటీ టీచర్ గా అయ్యాయని అన్నారు. గిరిజన విద్యార్థులు ఎక్కువగా క్రీడల్లో రాణించాలని అన్నారు. గ్రామీణ విద్యార్థులను ప్రోత్సహించాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీలిమ రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ గులాబ్, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ సర్పంచ్ రమణ, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, సర్పంచులు శ్రీకాంత్, జ్యోతి, లక్ష్మీ, సుధాకర్, అమృత్, మహేందర్ రెడ్డి, కృష్ణ, విజయ్ గార్లతో పాటు నాయకులు ప్రతాప్, ఫయాజ్, సరిచంద్, అధికారులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల్లో సుదర్శన హోమం

- చందనోత్సవంతో స్వామి దర్శనం
- అక్కకొండలో భక్త జనసందోహం




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జనవరి 31, (ప్రజాజ్యోతి) :** కడం మండలం దిల్దార్నగర్ సమీప అటవీ ప్రాంతంలో కోలువైన శ్రీ అక్కకొండ లక్ష్మీనృసింహ స్వామి పంచాహ్నిక బ్రహ్మోత్సవాలు 3 వ రోజు శనివారం అత్యంత వైభవంగా కొనసాగాయి. వైదిక వేదపండితులు క్షేత్ర వైభవానికి లోక రక్షణకు సుదర్శనం హోమం జరిపించారు.

శ్రీమన్నారాయణుని సుదర్శనం సర్వ ఆపదలను నివారిస్తుందని పండితులు తెలిపారు .ఇలాంటి యాగం వలన క్షేత్ర వైభవం మరింత పెరిగి భక్తుల కామికాలను నెరవేర్చి దివ్యక్షేత్రంగా విరాజిల్లుతుందన్నారు. వేద పండితులు ఇందూర్తి ఆచార్య కళ్యాణ్ ,సేనాపతి కృష్ణ చంద్ర స్వామికి వారి చందనోత్సవ అలంకరణ అద్భుతంగా చేశారు. చందనోత్సవ శ్రీ లక్ష్మీనృసింహున్ని దర్శించుకున్న భక్తులు తన్మయం చెందారు గోవింద నామస్మరణతో గుట్ట మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు స్వర్ణారెడ్డి. కడం సిఐ సాయికిరణ్, ఎస్ ఐ, ఆలయ అర్చకులు వెంకటరమణాచార్య, ఆచార్య విష్ణు, విశ్వనాథచార్య, మనీష్ ఆచార్య శశాంక్, శ్రావణ్ ఆలయకమిటీ ఛైర్మన్ లక్ష్మణ్, జగ్గారావు ఎలగడప లక్ష్మణ్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**క్షేత్ర పాలకుడు అంజన్నకు ప్రత్యేక పూజలు :** అక్కకొండ శ్రీలక్ష్మీనృసింహ క్షేత్రం ప్రవేశంలో వున్న క్షేత్ర పాలకులు శ్రీ ఆంజనేయ స్వామికి శనివారం ప్రత్యేక పూజలు చేశారు . ఛైర్మన్ లక్ష్మణ్ సంకల్పం మేరకు భాజా బజంత్రీలతో వేదమంత్రాల పఠనంతో అంజన్న గుడికి చాలీస పారాయణంతో వెళ్లారు.వేదపండితులు శ్రావణ్ ,గోపాలకృష్ణ శర్మలు అభిషేకం చేశారు .అష్టోత్తర పూజ చేసి తీర్థ ప్రసాద వితరణ చేశారు.

## మంచిర్యాల జిల్లాలోని మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పోరేషన్ అత్యధికంగా నామినేషలు

- మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్లోలో 60 డివిజన్‌లకు 615
- 4 మునిసిపాలిటీల 89 వార్డు లకు 984
- జిల్లాలో గ్రాండ్ టోటల్ నామినేషన్ల సంఖ్య 1599






**మంచిర్యాల, 31, జనవరి (ప్రజా జ్యోతి) :** 2026 మునిసిపల్ ఎన్నికల సందర్భంగా మంచిర్యాల జిల్లా లోని మున్సిపాలిటి, మంచిర్యాల మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నామినేషన్ల దాఖలు ప్రక్రియ పూర్తయినట్లు జిల్లా ఎన్నికల అధికారులు తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని మున్సిపాలిటీ ,మున్సిపల్ కార్పోరేషన్ లలో నామినేషన్ల స్వీకరణ చివరి రోజైన శుక్రవారం అత్యధికంగా నామినేషలు దాఖలు అయ్యాయి. మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్లోలో 60 డివిజన్ లకు 615 నామినేషన్లు, 4 మునిసిపాలిటీల 89 వార్డు లకు 984 నామినేష న్లు గ్రాండ్ టోటల్ గా నామినేషన్లు: 1599 నామినేష న్లు దాఖలు అయిఅట్లు మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ ,అదనపు జిల్లా ఎన్నికల అధికారి వివరాలను తెలిపారు . నామినేషన్ల ఆకరి రోజు శు క్రవారం అర్ధ రాత్రి వరకు కూడా అక్కడ ఉన్న వివిధ రాజకీయ పార్టీలకు చెందిన వారు, అలాగే స్వతంత్ర అభ్యర్థుల నుంచి నామినేష న్లు తీసుకున్నారు. .మునిసిపాలిటీలు , మునిసిపల్ కార్పొరేషన్లకు రెండవ సాధారణ ఎన్నికలు --2026 లో భాగంగా వార్డు సభ్యుల నామినేషన్ల దాఖలుపై నివేదిక వివరాలను తెలిపారు. నామినేషన్లు స్వీకరించిన తేదీ ఈ నెల 28 నుంచి చివరి తేదీ 30 వరకు ప్రతిరోజూ స్వీకరించిన వివరాలను తెలిపారు . మునిసిపాలిటీ, మంచిర్యాల కార్పొరేషన్ వారీగా నామినేషన్ల వివరాల ప్రకారం మొత్తం ఎన్నికలు జరుగుతున్నా 4 మునిసిపాలిటీ వార్డుల సంఖ్య: 149 కాగార్ మంచిర్యాల మునిసిపల్ కార్పొరేషన్ లో డివిజన్ల సంఖయ్ 60.

**మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్లో లో....** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో నామినేషన్ల లు వేసిన అభ్యర్థులు 377 కాగా దాఖలైన నామినేషన్ల సంఖ్యా 429. నామినేషన్ల లు వేసిన రాజకీయ పార్టీ ల, స్వతంత్ర అభ్యర్థులు వివరాల ప్రకారం అం ఆద్మీ పార్టీ-11, బిజెపి - 177, బి ఎస్ పి - - 10, సిపిఎం - 2, కాంగ్రెస్ పార్టీ - 150, ఏఐఎంఐఎం - 4, బి ఆర్ ఎస్- 159, ఇతర రాష్ట్రాల గుర్తింపు పార్టీలు, టిజిఎస్ఈసి రిజిస్టర్ పార్టీలు -58, స్వతంత్రులు- 44 కలిపి మొత్తం 615 నామినేషన్లను స్వీకరించారు.

**4 మునిసిపాలిటీలలోని వివరాలు ....** బెల్లంపల్లి నియోజకవరం లోని బెల్లంపల్లి మునిసిపాలిటీలో వార్డులు-34 లలో అభ్యర్థులు-261 మంది , నామినే షన్లు -264 దాఖలు అయ్యాయి .వివరాల ప్రకారం బిజపి-36, -బి ఎస్ పి-10, సిపిఎం-8, కాంగ్రెస్ పార్టీ -166, ఏ ఐ ఎంఐఎం -3, బిఆర్ఎస్ - 108, ఇతర పార్టీలు-8, స్వతంత్రులు-22, మొత్తం-361 నామినేషన్లను స్వీకరించారు. చెన్నూర్ నియోజక వర్గం లోని చెన్నూర్ మునిసి పాలిటీలో వార్డులు-18 లలో అభ్యర్థులు-159 మంది, నామినే షన్లు -196 దాఖలు అయ్యాయి .వివరాల ప్రకారం .. అం ఆద్మీ పార్టీ - - 2, బిజపి - 37, -బిఎస్పి - 1, సిపిఎం - 1, కాంగ్రెస్ పార్టీ - 74, బిఆర్ఎస్-49, ఇతర పార్టీలు- 19, స్వతంత్రులు-42, మొత్తం-225 నామినేషన్లను స్వీకరించారు. ఇదే నియోజక వర్గం లోని మరో మునిసిపాలిటీ క్యాతన్‌పల్లి లో వార్డులు-22 లలో అభ్యర్థులు-193 మంది, నామినే షన్లు -209 దాఖలు అయ్యాయి వివరాల ప్రకారం బిజపి - 34, -బిఎస్పి - 3, సిపిఎం- 5, కాంగ్రెస్ పార్టీ - 87, బిఆర్ఎస్-53, ఇతర పార్టీలు- 26, స్వతంత్రులు-33, మొత్తం- 241 నామినేషన్లను స్వీకరించారు. ఇక లక్సెట్టిపేట మునిసిపాలిటీలో వార్డులు- 15, అభ్యర్థులు-107, నామినేషన్లు- 157 దాఖలు అయ్యాయి. వివరాల ప్రకారం బిజపి - 42, -బిఎస్పి - 4, సిపిఎం - 3, కాంగ్రెస్ పార్టీ - 42, బిఆర్ఎస్ - 42, ఇతర పార్టీలు-6, స్వతంత్రులు- 18, మొత్తం- 157 నామినేషన్లను స్వీకరించారు. జిల్లా మొత్తంగా తీసుకుంటే మొత్తం వార్డులు డివిజన్లు కలిపి-149, మొత్తం అభ్యర్థులు- 1097, మొత్తం నామినేషన్లు 1255 దాఖలు అయ్యాయి.వివరాల ప్రకారం అం ఆద్మీ -13, బిజపి-326, -బిఎస్పి - 28, సి పి ఎం-19, కాంగ్రెస్ పార్టీ-519, ఏఐఎంఐఎం -7, బి ఆంఎస్-411, ఇతర గుర్తింపు పార్టీలు-117, స్వతంత్రులు-159, గ్రాండ్ టోటల్ నామినేషన్లు- 1599 అని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ ,అదనపు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

# ఘనంగా టి జీ డబ్ల్యూ డబ్ల్యూ సి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జన్నారం,జనవరి31(ప్రజాజ్యోతి) :** తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కల్లెడ భూమయ్య ఆదేశాల మేరకు జన్నారం మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి 6వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం రోజున ఘనంగా నిర్వహించారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి మండల అధ్యక్షుడు మగ్గిడి తిరుపతి జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు చెందిన సర్పంచులను, ఉప సర్పంచులను, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుల హక్కులు భద్రత సంక్షేమం కోసం కమిటీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. గల్ఫ్ లో ఆపదలో ఉన్న కార్మికులను అక్కడి శాఖల నాయకులు తమ శక్తిని మించి సొంత డబ్బులు ఖర్చు చేసుకుంటూ ఎంబసీ తో మాట్లాడి ప్రభుత్వ శాఖల తో సమన్వయం చేసుకుంటూ ఆదుకుంటున్నారని ఇప్పటివరకు తెలంగాణతో సహా ఇతర రాష్ట్రాల కుటుంబాలకు మా కమిటీ సహాయం చేసిందని అన్నారు. గల్ఫ్ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధచూపాలని కోరారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నారై అడ్వైజర్ కమిటీని ఏర్పాటు చేసి ఒక సంవత్సరం పూర్తయినప్పటికీ గల్ఫ్ కార్మికుల కోసం గల్ఫ్ బోర్డ్ ఏర్పాటు విషయంలో ఇప్పటికీ ఎలాంటి స్పష్టమైన పురోగతి కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి సంబంధించి ప్రభుత్వానికి నివేదిక అందజేసి సంపూర్ణ గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే గల్ఫ్ దేశాల్లో మరణించిన గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా పూర్తిస్థాయిలో అమలు అమలు కావడం లేదని అన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధనలతో పాటు 2024 సంవత్సరానికి ముందు గల్ఫ్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు కూడా ఎక్స్‌గ్రేషియా వర్తింపజేసి న్యాయం చేయాలని కోరారు. గల్ఫ్ కార్మికుల హక్కులు, భద్రత, కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణమే నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాంపూర్, తిమ్మాపూర్, మహమ్మద్బాద్, రోటిగూడ, చింతగూడ, జన్నారం, పొనకల్, అక్కపెల్లి గూడెం, దేవునిగూడెం, కవ్వాల్, కామన్ పెల్లి, కిష్టపూర్, ధర్మారం, బాదంపల్లి, చెర్లపల్లె, ఇందన్ పెల్లి, మురిమడుగు, కమిటీల సభ్యులు, మండల నాయకులు, జిల్లా నాయకులు మరియు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.




# ఎన్నికల విధులు పకడ్బందీగా నిర్వహించాలి

- ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేదు
- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, జనవరి 31 (ప్రజా జ్యోతి): జిల్లాలో ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికలను నియమ నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రిసైడింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ సందర్శించి పలు సూచనలు చేశారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏవైనా





సందేహాలు ఉంటే మాస్టర్ ట్రైనర్లను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని, ఎన్నికల రోజున ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల నియమ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ విధులు నిర్వర్తించాలని తెలిపారు. పోలింగ్‌కు ముందు రోజు కేటాయించిన పోలింగ్ కేంద్రంలోనే పోలింగ్ సిబ్బంది తప్పనిసరిగా రాత్రి బస చేయాలని ఆదేశించారు. టెండర్ ఓటు విధానంపై ప్రిసైడింగ్ అధికారులకు కలెక్టర్ అవగాహన కల్పించారు. పోస్టల్ బ్యాలెట్ నిర్వహణలో అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఓటు వేయడానికి వచ్చే ఓటర్లు ఎన్నికల కమిషన్ అనుమతించిన 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి తప్పనిసరిగా వెంట తీసుకొని రావాల్సి ఉంటుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలు రాజకీయ పార్టీల గుర్తులతో జరుగుతున్నందున ఎన్నికల సిబ్బంది అప్రమత్తంగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ నోడల్ అధికారి రామ మహేశ్వర రావు, మున్సిపల్ డీఈ మహమ్మద్ యూసఫ్, డీపీఓ రఘునాథ్ రెడ్డి, తహసిల్దార్ రమేష్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిజానికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు

- మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి
- ఘనంగా ప్రజా జ్యోతి క్యాలెండర్ ఆవిష్కరణ

నాగర్ కర్నూల్ జనవరి 31 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి) జర్నలిజానికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు





ఉంటుందని కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం ప్రజా జ్యోతి దినపత్రిక నూతన క్యాలెండర్ను గ్రాండ్గా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికా రంగానికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు స్థానం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. అదేవిధంగా నిస్వార్థంగా ప్రజల పక్షాన వార్తలు రాయాలని ఆయన సూచించారు. ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ, ఎన్నో సమస్యలను పరిష్కరించే దిశలో రిపోర్టర్ల పాత్ర వేల కట్టలేనిదని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు ప్రజా జ్యోతి దినపత్రిక జిల్లా స్టాపర్ సయ్యద్ షఫీతో పాటు ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్లు హమీద్ ఖాన్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ శ్రేణులు కౌన్సిలర్ అభ్యర్థులు ఎండి రుక్కుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# పోలింగ్ నిర్వహణ బాధ్యతతో నిర్వర్తించాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల జనవరి31(ప్రజా జ్యోతి ప్రతినిధి): ఎన్నికల పోలింగ్ లో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర ఎంతో కీలకమని,బాధ్యతతో పనిచేసి మున్సిపల్ ఎన్నికలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శనివారం ఐడిఓసి సమావేశపు మందిరంలో ప్రీసైడింగ్ అధికారులకు పోలింగ్ నిర్వహణపై మొదటి విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ మాట్లాడుతూ,పోలింగ్ విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులకు ఏమైనా సందేహాలు ఉంటే ముందుగానే శిక్షకులను





అడిగి పరిష్కరించుకోవాలని సూచించారు.హ్యాండ్బుకు క్షుణ్ణంగా అధ్యయనం చేసి అందులోని నిబంధనల ప్రకారం పోలింగ్ ప్రక్రియ సజావుగా నిర్వర్తించాలన్నారు. ఎలక్టోరల్ ఓటరు జాబితాలో పేర్లు ఉన్న వారందరికీ ఓటు హక్కు కల్పించాలని, ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించాలన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో అభ్యర్థులు రాజకీయ పార్టీల గుర్తులతో పోటీ చేస్తున్నందున అధికారులు ఎలాంటి సమస్యలు ఉత్పన్నం అవ్వకుండా జాగ్రత్తగా తమ విధులు నిర్వర్తించాలన్నారు.ప్రతి ఒక్క ఓటు ముఖ్యమేనని,పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగి ఉండి ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులకు పోస్టల్ బ్యాలెట్ వేసేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు.గ్రామపంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించి విజయవంతం చేసినట్లే,మున్సిపల్ ఎన్నికల్లో కూడా సమర్థవంతంగా పనిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ ప్రిసైడింగ్ అధికారులకు పిలుపునిచ్చారు.అంతకుముందు మాస్టర్ శిక్షకులు పోలింగ్ నిర్వహణపై ప్రిసైడింగ్ అధికారులకు సమగ్రంగా శిక్షణ ఇచ్చారు.ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,ఎన్నికల జనరల్ పరిశీలకులు చంద్రశేఖర్ రెడ్డి,జెడ్పి డిప్యూటీ సీఈవో నాగేంద్రం,ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి రమేష్ బాబు,శిక్షకులు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమం, భద్రతే తొలి ప్రాధాన్యత

- విద్యార్థుల ఆరోగ్యంపై రాజీ లేదు
- ప్రభుత్వ వసతి గృహాలు, పాఠశాలల్లో నాణ్యమైన భోజనం తప్పనిసరి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, జనవరి 31 (ప్రజా జ్యోతి): ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల భద్రత, ఆరోగ్యం తమ తొలి ప్రాధాన్యత అని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో ఎలాంటి రాజీ ఉండదని హెచ్చరించారు. కొత్తకోట బీసీ బాలికల వసతి గృహంలో కలుషిత ఆహారం కారణంగా పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటన నేపథ్యంలో శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించేందుకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్ నేతృత్వంలో విచారణ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు కొత్తకోట బీసీ బాలికల వసతి గృహ అధికారితో పాటు ఇద్దరు వంటమనుషులను తక్షణమే సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని బీసీ సంక్షేమ అధికారిని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల్లో విద్యార్థులకు వార్డెన్లు అప్రమత్తంగా ఉండాలని, చిన్న పొరపాటు జరిగినా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించడం అధికారుల బాధ్యత అని పేర్కొన్న కలెక్టర్, ఈ



వడ్డించే ముందు ఆహారాన్ని సంబంధిత అధికారులు తప్పనిసరిగా రుచి చూసి, నాణ్యతను ధృవీకరించిన తర్వాతే వడ్డించాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాల్స్, హాస్టల్ విషయంలో నిర్లక్ష్యాన్ని ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్, ఎస్సీ వెల్ఫేర్ అధికారి మల్లికార్జున్, జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు:సీఐ రాంలాల్ రాథోడ్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 31 (ప్రజా జ్యోతి): జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు మఖ్తల్ మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు ప్రమాదాలను నివారించాలన్న ముఖ్య లక్ష్యంతో మఖ్తల్ పోలీసులు,హైవే అథారిటీ,రోడ్ సేఫ్టీ అధికారులు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా గురయ్యే బ్లాక్ స్పాట్స్ బస్టాండ్ ఏరియా, నల్ల జానమ్మ టెంపుల్ రోడ్డు,దండు రోడ్,చందాపూర్, కన్యక పరమేశ్వరి టెంపుల్ రోడ్డు తదితర ప్రదేశాలను పరిశీలించి ప్రమాదాలకు కారణమవుతున్న వాటిని గుర్తించి త్వరలో ఓవర్ స్పీడ్ వాహనాల నియంత్రణకు చర్యలు తీసుకునే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ వివరాలను జిల్లా ఎస్పీ, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే హైవే అథారిటీ 167 అధికారులు, రోడ్ సేఫ్టీ అధికారులు, సైన్



బోర్డ్స్,రంబుల్ టిప్స్, స్పీడ్ బ్రేకర్లు, ఐమాక్స్ లైట్లు, బ్లింకింగ్ లైట్స్, జీబ్రా క్రాసింగ్ లైన్స్, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలను నివారిస్తామని తెలిపారు. అలాగే పట్టణ కేంద్రంలో వాహనాలను ఎక్కడ పడితే అక్కడ పార్క్ చేయడం వల్ల ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందని, ముఖ్యంగా హోటళ్ల ముందు, వివిధ బ్యాంకుల ముందు, షాపుల సమీపంలో రోడ్లపై వాహనాలు నిలిపివేయడం వల్ల రోడ్డు ప్రమాదాల పెరుగుతున్నట్లు, అందుకు ప్రతి వ్యాపార సంస్థ తప్పనిసరిగా సెక్యూరిటీ సిబ్బందిని నియమించి, వాహనాల పార్కింగ్ రోడ్లపై జరగకుండా, కేటాయించిన పార్కింగ్ ప్రదేశాల్లోనే జరిగేలా చూడాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ రాంలాల్ రాథోడ్ హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు మరింత పటిష్టంగా అమలు చేయడం జరుగుతుందని సిఐ స్పష్టం చేశారు. ప్రజలంతా పోలీస్ శాఖకు సహకరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. ఈ పరిశీలనలో మఖ్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి,167 హైవే అథారిటీ అధికారులు, రోడ్ సేఫ్టీ ఈఈ వెంకటరమణ,మున్సిపాలిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ మేయర్ పదవి కేటాయింపులో గత సంప్రదాయం కొనసాగించాలి.!

-డిప్యూటీ మేయర్ పదవి ముస్లింలకే కేటాయించాలి
- గతంలో మైనారిటీలకు డిప్యూటీ ఛైర్మన్ పదవి ఇచ్చినట్లే ఇప్పుడు కూడా న్యాయం చేయాలి : ఆల్ పార్టీ ముస్లిం అడ్వైజరీ ఫోరం

మహబూబ్‌నగర్, జనవరి 31 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ముస్లిం సమాజానికి జనాభా నిష్పత్తికి తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని ఆల్ పార్టీ ముస్లిం అడ్వైజరీ ఫోరం గట్టిగా డిమాండ్ చేసింది. ముఖ్యంగా డిప్యూటీ మేయర్ పదవిని ముస్లిం అభ్యర్థికే కేటాయించాలని స్పష్టం చేసింది. ఈ డిమాండ్‌కు



కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కూడా మద్దతు తెలుపుతూ మైనారిటీలకు పెద్దపీట వేయాలని కోరుతున్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ముస్లిం మతపరమైన, సామాజిక సంస్థలను ఏకం చేసిన ఈ వేదిక విడుదల చేసిన ప్రకటనలో మహబూబ్‌నగర్‌లో ముస్లిం ఓటర్లు గణనీయమైన సంఖ్యలో ఉన్నారని తెలిపింది. గత మున్సిపల్ కౌన్సిల్‌లో 14 మంది ముస్లిం కౌన్సిలర్లు ఎన్నిక కావడం, ముస్లిం సమాజం రాజకీయంగా ప్రభావవంతమైన పాత్ర పోషిస్తున్నదనడానికి నిదర్శనమని పేర్కొంది. ఇప్పటికే మున్సిపాలిటీ కార్పొరేషన్‌గా రూపాంతరం చెంది డివిజన్ల సంఖ్య 60కి పెరిగిన నేపథ్యంలో ముస్లింలకు మరింత అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఫోరం అభిప్రాయపడింది. డివిజన్లు పెరిగినా ప్రాతినిధ్యం తగ్గిపోతే అది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమవుతుందని పేర్కొంది. గతంలో మున్సిపాలిటీలో డిప్యూటీ ఛైర్మన్ పదవిని మైనారిటీలకు కేటాయించిన చరిత్ర ఉందని గుర్తు చేస్తూ, అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ కార్పొరేషన్‌లో డిప్యూటీ మేయర్ పదవిని ముస్లిం అభ్యర్థికే ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఇది కేవలం ఒక వర్గానికి అనుకూలం కాకుండా సమానత్వానికి, సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొంది. ఎన్నికల సమయంలో మైనారిటీల మద్దతు కోరుతూ, ఎన్నికల అనంతరం వారికి ప్రాధాన్యం ఇవ్వకపోవడం సరైంది కాదని ఫోరం స్పష్టం చేసింది. ముస్లింలకు తగిన సంఖ్యలో టికెట్లు, కీలక పదవుల్లో భాగస్వామ్యం కల్పించాలనే అంశంపై అన్ని రాజకీయ పార్టీలు స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరింది. మహబూబ్‌నగర్‌లో సామాజిక సమతుల్యత, మత సామరస్యం కొనసాగాలంటే అన్ని వర్గాలకు న్యాయం జరగాలని, ముస్లింలకు తగిన గౌరవం, అవకాశాలు ఇవ్వడం ద్వారానే ప్రజాస్వామ్య విలువలు నిలుస్తాయని ఫోరం అభిప్రాయపడింది. తమ డిమాండ్లను పరిగణనలోకి తీసుకోకపోతే ప్రజాస్వామ్యపరమైన మార్గాల్లో తదుపరి చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఈ ప్రకటనను ఫోరం సహ–కన్వీనర్లు ఖాలిద్ నవీద్, మిర్ షోయబ్ అలీ, హాజీ సలీం అడ్వకేట్ సంయుక్తంగా విడుదల చేశారు.

# పుర పోరుకు బస్తీ బాట..

- కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం
- బస్తీ ప్రచారంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రచారం

వనపర్తి ప్రతినిధి, జనవరి 31 (ప్రజా జ్యోతి): పుర పోరుకు బస్తీ ప్రచారంలో భాగంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శనివారం ఉదయం పట్టణంలోని 4వ వార్డులో మార్నింగ్ వాక్ నిర్వహిస్తూ ఎన్నికల ప్రచారం చేపట్టారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి శరవందకు మద్దతుగా ఎమ్మెల్యే ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని వీధుల గుండా పర్యటిస్తూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి శరవందను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. నాలుగో వార్డులో శివాలయం అభివృద్ధి కోసం రూ.50 లక్షలు, బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.8 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే రూ.85 లక్షల వ్యయంతో 5 లక్షల లీటర్ల సామర్థ్యం గల తాగునీటి ట్యాంకును నిర్మించినట్లు చెప్పారు. ఇప్పటికే రూ.40 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేశామని, మరో రూ.60 లక్షలతో త్వరలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పట్టణం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందలేదని విమర్శించిన ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో వనపర్తి పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్



కార్డులు, ఉచిత విద్యుత్తు, ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రైతులకు బోనస్, రైతు భరోసా, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు వంటి అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు చీర్ల విజయ్ చందర్, పార్టీ నాయకులు పరశురాములు, చంద్రశేఖర్ రెడ్డి, లక్కాకుల సతీష్, ఎస్ఎల్ఎన్ రమేష్, బ్రహ్మం చారి, పాకనాటి కృష్ణయ్య, ఎల్ఐసీ కృష్ణ, బొంబాయి మన్నెంకొండ తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూపర్వైజర్లు,బిఎల్ఓ లు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పని చేయాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల జనవరి31(ప్రజా జ్యోతి ప్రతినిధి): ఓటర్ల జాబితా సవరణకు చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు సూపర్వైజర్లు, బిఎల్వోలు






క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు.శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల అధికారులతో కలిసి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎన్నికల అధికారులతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణకు చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను అన్ని జిల్లాలలో వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.మ్యాపింగ్ లో తప్పిదాలకు అవకాశం లేకుండా ఈఆర్ఓ లు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను సమగ్రంగా పర్యవేక్షించి,వేగంగా పూర్తి చేయించాలని సూచించారు.గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత అధికారులతో కలిసి వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మాట్లాడుతూ,జోగులాంబ గద్వాల జిల్లాలో ఇప్పటివరకు 54.87 శాతం మ్యాపింగ్ పూర్తయిందని,ఎస్ఐఆర్ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని తెలిపారు.బీఎలవోలు,సూపర్వైజర్లకు లక్ష్యాలు కేటాయించి,క్షేత్ర స్థాయిలో వేగంగా ప్రక్రియ కొనసాగేలా కృషి చేస్తామన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ,ఆర్డిఓ అలివేలు,ఎన్నికల విభాగం అధికారి కరుణాకర్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ పరిశీలనకు కట్టుదిట్టమైన బందోబస్తు

మహబూబ్‌నగర్, జనవరి 31 (ప్రజా జ్యోతి): మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ పత్రాల పరిశీలన జరుగుతున్న నేపథ్యంలో మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జిల్లా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఈ ఏర్పాట్లను జిల్లా ఎస్పీ దరావత్ జానకి స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. శనివారం కార్పొరేషన్ కార్యాలయాన్ని సందర్శించిన ఎస్పీ బందోబస్తు విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందిని తనిఖీ చేసి, అభ్యర్థులు, ఎన్నికల సిబ్బంది ఎలాంటి అసౌకర్యం లేకుండా నామినేషన్




పరిశీలన సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యాలయ పరిసరాల్లో భద్రతను మరింత బలోపేతం చేసి, అనవసర గుంపులు, ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అవకాశం ఇవ్వకూడదని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ శాంతియుతంగా, పారదర్శకంగా జరిగేందుకు పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామనుజుల రెడ్డి, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్యతో పాటు ఇతర అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# 41 ఏళ్ల సుదీర్ఘ సేవలకు ఘన సన్మానం

కానిస్టేబుల్‌గా ప్రారంభమైన సేవా ప్రయాణం సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ముగింపు – జిల్లా పోలీసుల అభినందనలు

మహబూబ్‌నగర్, జనవరి 31 (ప్రజా జ్యోతి బ్యూరో ) : పోలీసు శాఖలో 41 సంవత్సరాల పాటు నిర్విరామంగా సేవలు అందించి పదవీ విరమణ పొందుతున్న శివయ్య, సబ్ ఇన్‌స్పెక్టర్ (సీసీఎస్)కు జిల్లా పోలీసు కార్యాలయంలో ఘన సన్మానం నిర్వహించారు. జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన సేవలను ప్రశంసిస్తూ శాలువా, స్మారక చిహ్నంతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కానిస్టేబుల్‌గా సేవా ప్రయాణాన్ని ప్రారంభించి హెడ్ కానిస్టేబుల్, అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ హోదాల ద్వారా ఎదిగి సబ్ ఇన్స్పెక్టర్ స్థాయికి చేరుకోవడం క్రమశిక్షణ, నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. నాలుగు దశాబ్దాలకు పైగా శాఖకు అంకితభావంతో పనిచేసి ప్రజా సేవలో ప్రత్యేక గుర్తింపు సాధించడం అభినందనీయమన్నారు. ప్రజల భద్రతే ధ్యేయంగా విధులు నిర్వహించిన శివయ్య సేవలు యువ పోలీసు సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, యోగ, ధ్యానం వంటి మంచి అలవాట్లను అలవరచుకోవాలని సూచించారు.



పోలీసు సేవలో సంపాదించిన అనుభవం జీవితాంతం మార్గదర్శకంగా ఉంటుందని పేర్కొంటూ ఆయనకు ఆరోగ్యం, ఆనందం, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీటీసీ డీఎస్పీ గిరి బాబు, ఏ.ఓ రుక్మిణి భాయి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ బాలరాజ్, ఆర్ఐ అడ్మిన్ కృష్ణయ్య, సీసీ రామ్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న స్వామీజీ

మల్దకల్ జనవరి 31(ప్రజా జ్యోతి డివిజన్): ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని తెలంగాణ రాష్ట్ర సాధు సంతు సంఘం అధ్యక్షులు శంకర స్వామి (వికారాబాద్)శనివారం సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామీజీకి ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,అర్చకులు





ఘనంగా స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించారు.అనంతరం స్వామీజీకి దేవాలయ విశిష్టత గురించి ఆలయ చైర్మన్ వివరించారు.ఈ సందర్భంగా స్వామీజీని ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పరి చిట్టెమ్మ గోపాల్, సీతారాం రెడ్డి,మధుసూదన్ రెడ్డి,చంద్రశేఖర రావు,బాబు రావు,పలువురు ప్రముఖులు, శివ స్వాములు,భక్తులు పాల్గొన్నారు.

# సమ్మక్క- సారక్క తల్లులను దర్శించుకున్న చల్లా దంపతులు



**ఆత్మకూరు, జనవరి 31 (ప్రజాజ్యోతి) :** ఆత్మకూరు మండలం అగ్రంపాడ్ శ్రీ సమ్మక్క-సారలమ్మ మహా జాతర సందర్భంగా శ్రీ సమ్మక్క-సారలమ్మ తల్లులను మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దంపతులు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో, ఉండాలని దీవించండి అని అమ్మవార్లను మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్రంప్పాడు జాతరలో కొనసాగిన భక్తుల రద్దీ



**ఆత్మకూరు, జనవరి 31 (ప్రజాజ్యోతి) :** అగ్రంప్పాడు జాతరలో కొనసాగిన భక్తుల రద్దీ కొనసాగింది. వేలాదిగా భక్తులు తరలి వచ్చి మొక్కులు చెల్లించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు వివిధ రాష్ట్రాల నుండి భక్తులు తరలి వచ్చారు. భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించి అమ్మవారికి నిలువెత్తు బంగారం సమర్పించారు. జాతర సందర్భంగా భక్తులు భారీగా కదిలి వచ్చారు. అమ్మ వారికి భక్తిశ్రద్ధలతో ముక్కులు చెల్లిస్తూ తమ మొక్కులు తీర్చుకున్నారు. పరిసర గ్రామాలతో పాటు దూర ప్రాంతాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు హాజరై జాతరను ఘనంగా నిర్వహించారు. భక్తుల రద్దీతో అగ్రంపాడు జాతర ప్రాంతం భక్తితో ఉప్పొంగింది. సాయంత్రం పూజారులు అమ్మ వారిని వన ప్రవేశం చేయించారు. పోలీస్ బందోబస్తూ మధ్య బలి హరణం చేయించి వన ప్రవేశం చేశారు.

# యూరియా బుకింగ్ యాప్ ప్రారంభం..



**నడికూడ జనవరి 31, (ప్రజా జ్యోతి) :** రైతులకు యూరియాను సులభంగా, పారదర్శకంగా అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం యూరియా బుకింగ్ యాప్‌ను ప్రారంభించినట్లు నడికూడ మండల వ్యవసాయ అధికారి పోరిక జైసింగ్ తెలిపారు. ఈ బుకింగ్ యాప్ విధానము లో ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ను గూగుల్ ప్లే స్టోర్ లో డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు. ఈ యాప్ ద్వారా రైతులు తమ అవసరాలకు అనుగుణంగా యూరియాను బుక్ చేసుకోవచ్చని తెలిపారు. మక్కజొన్న మరియు వరి సాగు చేయు రైతులు లింక్ ద్వారా మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీ ఆధారంగా యూరియా బుకింగ్ పూర్తి చేయాలని సూచించారు. యూరియా బుక్ చేసుకున్న రైతులు భూమి వివరాలు, పంట వివరాల ఆధారంగా సరైన సమయంలో యూరియాను పొందవచ్చని తెలిపారు. భూమి విస్తీర్ణాన్ని అనుసరించి 15 రోజులకు ఒకసారి మాత్రమే యూరియా బుకింగ్ చేసే విధానం అమలులో ఉంటుందని, రైతులు ఈ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని నడికూడ మండల వ్యవసాయ అధికారి పోరిక జైసింగ్ కోరారు. అలాగే రైతులు ఏమైనా సలహాలు సందేహాలు ఉన్నట్లయితే క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని తెలిపారు.

# కంపు కొడుతున్న అగ్రంప్పాడు జాతర పరిసరాలు



**ఆత్మకూరు/అగ్రంప్పాడు, జనవరి 31 (ప్రజాజ్యోతి) :** మినీ మేడారంగా పేరుగాంచిన అగ్రంప్పాడు జాతర పరిసరాలు దుర్వాసనతో కంపుకొడుతున్నాయి. లక్షలాది మంది భక్తులు సమ్మక్క సారలమ్మలను దర్శించుకునేందుకు జాతరకు తరలివస్తుండగా, పరిశుభ్రత లోపంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జాతర ప్రాంగణంలో ఏర్పాటుచేసిన తాత్కాలిక మరుగుదొడ్లు సరిగా నిర్వహించక పోవడంతో పాటు, వ్యర్థాలను సకాలంలో తొలగించకపోవడం వల్ల చుట్టుపక్కల ప్రాంతాల్లో తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోంది. చెత్తకుప్పల మధ్య పందులు స్వేచ్ఛగా తిరుగుతుండటంతో భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోట్ల రూపాయలు ఖర్చుచేసి జాతర నిర్వహిస్తున్నా, కనీస పరిశుభ్రత చర్యలు పాటించకపోవడం పట్ల అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకుని, పారిశుధ్య పనులను ముమ్మరం చేసి భక్తులకు శుభ్రమైన వాతావరణం కల్పించాలని భక్తులు, స్థానికులు కోరుతున్నారు.

# వర్ధన్నపేట మున్సిపాలిటీలో గెలుపు మనదే





**వర్ధన్నపేట జనవరి 31, ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట టౌన్ పరిధిలోని 12 వార్డుల ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే నాగరాజు విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వర్ధన్నపేట పట్టణ అభివృద్ధి, కొనసాగుతున్న ప్రభుత్వ పనులు, ప్రజా సమస్యలు, అలాగే మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ, వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాలు వర్ధన్నపేట పట్టణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని, ప్రజలకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాల కల్పనలో కూడా విఫలమయ్యాయని తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వర్ధన్నపేటలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా ప్రజల ఆరోగ్యం, విద్య, సాగునీరు, మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. వర్ధన్నపేట పట్టణంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేయడం ద్వారా పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని, సబ్ జైలు నిర్మాణం వల్ల ప్రాంతానికి అవసరమైన పరిపాలనా సౌకర్యాలు మరింత బలోపేతం అవుతాయని,రూ.200 కోట్ల వ్యయంతో ఆధునిక సౌకర్యాలతో కూడిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రభుత్వ విద్యకు కొత్త ఊపిరి లభిస్తుందని, పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని వర్ధన్నపేట కోనారెడ్డి పేట చెరువు ఫీడర్ ఛానల్ మరమ్మతులు పూర్తయితే రైతులకు సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, సుమారు రూ.20 కోట్ల రూపాయల నిధులతో మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి అభివృద్ధి పనులు విస్తృతంగా కొనసాగుతున్నాయని వివరించారు. ఈ అభివృద్ధి పనులన్నీ కేవలం నేటి అవసరాలను మాత్రమే కాకుండా వర్ధన్నపేట భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చేపడుతున్నవేనని తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలన్నదే కాంగ్రెస్ పార్టీ యొక్క ప్రధాన ఆశయమని స్పష్టం చేశారు. గత పాలకులు వర్ధన్నపేట పట్టణాన్ని కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూశారని, కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం ప్రజల కష్టాలు, అవసరాలను అర్థం చేసుకొని నిజాయితీగా పని చేస్తోందని అన్నారు. మాటలకే పరిమితం కాకుండా చేతల్లో అభివృద్ధిని చూపిస్తున్నది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమేనని ఎమ్మెల్యే నాగరాజు గారు పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికలు వర్ధన్నపేట పట్టణ భవిష్యత్తును నిర్ణయించే కీలక ఎన్నికలని పేర్కొంటూ, అభివృద్ధి నిరంతరంగా కొనసాగాలంటే ప్రజలు మరోసారి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. ప్రజల కోసం పని చేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పార్టీ శ్రేణులు, 12 వార్డుల నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మాజీ టెస్కాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు, జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వరద రాజేశ్వర్ రావు, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు చిటూరి రాజు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జీలు, 12 వార్డుల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్క్రూటినీ సమయంలో ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 31 (ప్రజాజ్యోతి) :** ఎన్నికల నియమావళి ప్రకారం నామినేషన్ల స్క్రూటినీ సమయంలో ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. నామినేషన్ల పరిశీలన ప్రక్రియపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి మున్సిపల్ కమిషనర్లు, రిటర్నింగ్ ఆఫీసర్లు, మాస్టర్ ట్రైనర్ల తో గూగుల్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నామినేషన్ల పరిశీలన విధానం గురించి కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నామినేషన్ల స్క్రూటినీ సమయంలో అనుసరించాల్సిన నియమాలు, ధ్రువపత్రాల పరిశీలన విధానం, అభ్యర్థుల అర్హతలు, రిజర్వేషన్ ప్రమాణాలు, చట్టపరమైన అంశాలపై స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి, ఎన్నికల నియమావళి ప్రకారం పారదర్శకంగా నిష్పాక్షికంగా ప్రక్రియ నిర్వహించాలని ఆదేశించారు. స్క్రూటినీ ప్రక్రియలో ఏవైనా సందేహాలు వచ్చినపుడు వెంటనే ఉన్నతాధికారులతో సంప్రదించాలని సూచించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.

# అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి కోసం మార్చి 31 లోపు దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి బి.విక్రమ్ కుమార్**

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 31 (ప్రజాజ్యోతి) :** అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి క్రింద ఎస్సీ విద్యార్థుల ఉన్నత చదువులకు అందించే ఆర్థిక సహాయానికి అర్హులైన ఎస్సీ విద్యార్థులకు అందించే ఆర్థిక సహాయం కొరకు మార్చి 31 లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి డా.బి.విక్రమ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి గాను అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా ఎస్సీ విద్యార్థుల ఉన్నత చదువులకు అందించే ఆర్థిక సహాయానికి అర్హులైన వారు ఏదైనా 4 సంవత్సరాల డిగ్రీ చదివిన వారు, చివరి సంవత్సరం చదువుతున్న వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, అమెరికా, ఇంగ్లాండ్, స్విట్జర్లాండ్, కెనడా, న్యూజిలాండ్, సింగపూర్, సౌత్ కొరియా, మొదలగు దేశాలలో ఉన్నత చదువు చదివేందుకు వెళ్ళేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆసక్తి గల జనగామ జిల్లాలోని అభ్యర్థులు మార్చి 31 లోపు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

# గొల్ల కురుమలు హక్కుల సాధనకై పోరాటానికి సిద్ధం కావాలి

**- జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ - జిఎంపిఎస్ వరంగల్ జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ**





**రాయపర్తి జనవరి 31 ప్రజా జ్యోతి :** హక్కుల సాధనకై గొల్ల కురుమలు పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ గొర్రెలు,మేకల పెంపకం దార్ల సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ అన్నారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోగొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ను స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం మండల అధ్యక్షులు చందు మల్లేష్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ మాట్లాడుతూ గొల్లకురుమలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, సంఘం ఆధ్వర్యంలో అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న 1016, 559 జీవో లను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు, ఈ జీవో ల ద్వారా తుమ్మ చెట్లు, పంచరాయి, పోరంబోకు,చెరువు శికం, పంటకు వీలులేని భూములలో మూగజీవాల మేత కోసం ఉపయోగించవచ్చు అని జీవోలు ఉన్నాయని ఆయన అన్నారు, జీవోలను అమలు చేసి ప్రతి సొసైటీ కి 20 ఎకరాల భూమిని కేటాయించాలని, ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్రెల కాపరికి 10 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, సొసైటీ ఎన్నికలు నిర్వహించాలని, ప్రతి గ్రామంలో సొసైటీ భవనాలు నిర్మించాలని, 50 సంవత్సరాలు నిండిన గొల్లకురుమలకు పెన్షన్ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, హక్కుల సాధనకై పోరాటమే మార్గమని గొల్లకురుమలకు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గాజు యాకయ్య, ఉపాధ్యక్షులు బెల్లి రాజాలు, రాయపర్తి యాదవ సంఘం పెద్ద గొల్ల కసరబోయిన రాజు, చందు కుమార్, అధ్యక్షులు కుంట హనుమంతు, ఉపాధ్యక్షులు కసరబోయిన శ్రీను, కార్యదర్శి చందు సతీష్, కుంట రాజు, బండి లింగన్న, పనికిరా మల్లయ్య, కుంట ప్రభాకర్,ఉడత రాజు, నాగుల రాంబాబు,బి. లింగయ్య,నాగుల రాజు, బూడిక నాగరాజు, దండిగా యాకయ్య, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయలకు అతీతంగా గ్రామ అభివృద్ధి చేసుకుందాం

**రామవరం సర్పంచ్ క్రాంతి కుమార్ గౌడ్**



**కొడకండ్ల, జనవరి 31 (ప్రజాజ్యోతి) :** రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్ధి చేసుకుందాం అని రామవరం సర్పంచ్ గిరగాని క్రాంతి కుమార్ గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని రామవరం గ్రామం లోని రైతు వేదికలో జరిగిన గ్రామ సభలో మాట్లాడుతూ గ్రామపంచాయతీ నిధులు కాకుండా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే నిధులను వినియోగం చేసుకోవాలనీ, వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఇందుకు గ్రామ ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇంటి నెంబరు చేర్పులు, సవరణలో మండల, జిల్లా అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంగన్ వాడి, ఐకేపీ భవనం నిర్మాణం కు రెవెన్యూ అధికారులతో చర్చించి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహకారం తో నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రదానోపాధ్యాయులు, గ్రామ కార్యదర్శి బాకీ నాగమణి, వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. కాగా గ్రామ పంచాయతీ ముందు ఉప సర్పంచ్ కర్ణేకంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో ఏడుగురు వార్డు సభ్యులు పాల్గొని గ్రామసభ నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిపిఓ రవి పాల్గొన్నారు. పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా పౌరుల హక్కులు, బాధ్యత గూర్చి వివరించారు. గ్రామంలో రెండు సభలు జరిగాయని ఇలాంటి సభలు ఎప్పుడూ జరుగలేదని అనుకుంటున్నారు. ఇప్పటి కైన ఎంపిడిఓ, ఎంపిఓలు ప్రజలకు పంచాయతీ రాజ్ చట్టం పైన అవగాహన సదస్సు నిర్వహించవలసిన అవసరం ఉందని, మండల స్థాయిలో అధికారులు గ్రామ సభలో పాల్గొన్నాలని, మేధావులు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

# 14వ వార్డులో బిఆర్ఎస్ ప్రచారం



**పరకాల, జనవరి 31, (ప్రజా జ్యోతి):** పరకాల పట్టణంలో 14వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి కొక్కిరాల దీప్తి రాకేష్ రావు ప్రచారం ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి బి ఆర్ ఎస్ చేసిన సంక్షేమ పథకాలను తెలుపుతూ వార్డులో ఉన్న సమస్యలను తీర్చి వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఆశీర్వదిస్తే కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. వారి ప్రచారానికి కాలనీవాసులు స్వాగతం పలుకుతూ బిడ్డ మా ఓటు నీకే అని ఆశీర్వదించారు. ఈ ప్రచారంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అగ్రంపాడు జాతరలో అపశృతి, భక్తురాలి తలకు గాయం



**ఆత్మకూరు, జనవరి 31 (ప్రజాజ్యోతి) :** అగ్రంపాడు జాతరలో అపశృతి చోటుచేసుకుంది. జాతరకు వచ్చిన ఓ భక్తురాలు ప్రమాదవశాత్తు తలకు కొబ్బరి కాయ తగలడం తో తీవ్ర గాయమయ్యింది. ఈ ఘటనలో ఆమెకు తల పగిలి భారీగా రక్తస్రావం జరిగింది. హనుమకొండ జిల్లా గోపాలపూర్‌కు చెందిన శ్రావణి కుటుంబ సభ్యులతో దర్శనానికి వచ్చింది. భక్తుల తాకిడి అధికముగా ఉండటంతో దూరం నుండి వేరే భక్తులు కొబ్బరి కాయ విసిరారు. అది నేరుగా భక్తురాలు శ్రావణి తలకు తగలటంతో ప్రమాదం జరిగింది. వెంటనే అక్కడున్న రెవెన్యూ అధికారులు స్పందించి ఆమెను చికిత్స కోసం సమీప ప్రభుత్వ వైద్య శిబిరానికి తరలించారు. మెడికల్ అధికారులు డాక్టర్ జాస్మిన్, సౌమ్య చికిత్స అందించారు. ప్రస్తుతం శ్రావణి ఆరోగ్య పరిస్థితి బాగానే ఉన్నట్టు వైద్యాధికారులు తెలిపారు.

# శ్రీ పశుపతినాథ్ దేవస్థానములో శని త్రయోదశి ప్రత్యేక పూజలు

**నిర్వహించిన ఆలయ అర్చకులు సదా నిరంజన్ సిద్ధాంతి**



**ఎల్కతుర్తి జనవరి 31 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామంలో శనివారం శ్రీ పశుపతినాథ్ దేవస్థానంలో శని త్రయోదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పంచామృత రుద్రాభిషేకం, అర్చనలు నిర్వహించగా శ్రీ శనీశ్వర స్వామికి తైలాభిషేకం చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు ధూప దీప నైవేద్య సంఘం ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు సదా నిరంజన్ సిద్ధాంతి నేతృత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గంజి భువనఋషి, శ్రావణ్ రావు, రవీందర్, మహిపాల్, విజయ, మమత తో పాటు గ్రామ ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

# సన్నూరులో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**- పరిపాటి శ్రీనివాస్ రెడ్డి**

**రాయపర్తి జనవరి 31 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం వెంకటేశ్వర పెల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో (నేడు)ఆదివారం రోజున సాయంత్రం 5:00కు స్వయంవ్యక్త శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం లో సన్నూర్ శ్రీవారి కళ్యాణోత్సవం తలంబ్రాలు నిర్వహించడం జరుగుతుంది.కార్యక్రమంలో ముఖ్య అతిదులు గా పాల్గొనున్న రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మరియు ఎస్సార్ అర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా పార్టీ నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి కావున ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొని విజయవంతం చేయగలరు.

## వెంకటేశ్వర స్వామి దేవాలయానికి నూతన శోభ - తలుపులు చేయించిన సర్పంచ్

తుంగతుర్తి, జనవరి 31,(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని దేవుని కూడా తండా గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి నూతన తలుపులు ఏర్పాటు చేయించారు. గ్రామ సర్పంచ్ గుగులోతు స్వాతి భాస్కర్ చొరవతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఈ పనులు చేపట్టారు. ఆలయ సౌందర్యం పెరగడంతో పాటు భక్తులకు మరింత భద్రత కలగనుంది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, భక్తులు సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... దేవాలయం అభివృద్ధి అంటే కేవలం నిర్మాణం కాదు, సంస్కృతి సంప్రదాయం భక్తి యొక్క ప్రతీక అని అన్నారు.దేవాలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని సర్పంచ్ తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాలు, ఆలయ పూజారి ఉన్నారు.



## సీతారాంపురంలో మినీ సమ్మక్క-సారలమ్మ దేవతల దర్శనం చేసుకున్న పాఠశాల విద్యార్థులు

గుండాల, జనవరి 31(ప్రజా జ్యోతి): గుండాల మండలంలోని సీతారాంపురం గ్రామంలో మినీ సమ్మక్క సారలమ్మ దేవతలను మడిపడిగా పాఠశాల విద్యార్థులు భక్తిశ్రద్ధలతో





దర్శనం చేసుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయురాలు ధనలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులు వనదేవతలకు పూజలు నిర్వహించి చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు ధనలక్ష్మి మాట్లాడుతూ, విద్యార్థుల్లో సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ దర్శన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. సమ్మక్క సారలమ్మ దేవతల చరిత్ర, వారి ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు దేవతల దర్శనంతో ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తూ, భక్తి భావంతో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు యాదగిరి, గ్రామ గూడెపు నవనీత, పాల్గొన్నారు.

## జిపిఓపై దాడి ఘటనకు నిరసనగా మెమోరండం

భూదాన్ పోచంపల్లి, జనవరి 31 (ప్రజాజ్యోతి): మహబూబాబాద్ జిల్లాలో జిపిఓపై జరిగిన దాడి ఘటనను ఖండిస్తూ,



భూదాన్ పోచంపల్లి తహసిల్దార్ కార్యాలయంలో గ్రామ పాలనా అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది డిప్యూటీ తహసీల్దార్ శ్రీ నాగేశ్వరరావుకు మెమోరండం అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకట్‌రెడ్డి, గ్రామ పాలన అధికారుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండ రాజేంద్ర కుమార్, దబ్బేటి కృష్ణయ్య (జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ), ఖయ్యూం, శ్రీనిధి, జ్యోతి, పారిజాత, మమత, వెంకటేష్, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ ను కలిసిన మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్

ఆలేరు జనవరి 31 (ప్రజా జ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు బండపల్లి మహేష్ శనివారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా బ్రాహ్మణపల్లిలో గ్రామ సభ

### పౌరుల హక్కుల పరిరక్షణే లక్ష్యం–సర్పంచ్ అలకుంట్ల సుధాకర్

గుండాల, జనవరి 31(ప్రజా జ్యోతి): పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గుండాల మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఎస్సీ కమిటీ హాల్ సమీపంలో గ్రామ సభ సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశానికి గ్రామ సర్పంచ్ అలకుంట్ల సుధాకర్ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ అలకుంట్ల సుధాకర్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులు ప్రతి ఒక్కరికీ సమానంగా అందేలా కృషి చేయడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని పేర్కొన్నారు పౌరుల హక్కుల పరిరక్షణే తన ప్రతి అడుగు లక్ష్యమని తెలిపారు గ్రామంలో అన్ని వర్గాల అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇస్తూ పాలన కొనసాగిస్తున్నామని అన్నారు గ్రామ సభలో తాగునీరు పారిశుధ్యం రహదారులు విద్యుత్ సరఫరా సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై చర్చ జరిగింది గ్రామస్తులు తమ సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు ఈకార్యక్రమంలో ఎంపీడీవో చండీరాణి ఎంపీఓ సలీం ఆర్ఐ శ్రీనివాసరావు జీపీఓ సైదులు పంచాయతీ కార్యదర్శి సోఫియా ఉప సర్పంచ్ పూల పెద్దిరాజు ఏపీఓ ఇమ్మానుయేల్ వార్డు సభ్యులు అట్ల రంజిత్ గవ్వల శారద చుక్కల లింగయ్య ముత్యం సోమయ్య కారోబార్ శ్రీను ఐసీడీసీ సూపర్‌వైజర్ యాకుపాషా బేగం ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు మహిళలు యువకులు గ్రామ ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేశారు.




## అనంతారం పాఠశాలలో క్రీడా దుస్తుల పంపిణీ

### క్రీడలతోనే విద్యార్థుల్లో ప్రతిభ వికాసం– సురేందర్ రెడ్డి

గుండాల,జనవరి 31 (ప్రజా జ్యోతి): మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అనంతారంలో శనివారం క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు కి.శే.తుమ్మ మరి రెడ్డి జ్ఞాపకార్థంగా వారి కుమారుడు శ్రీ తుమ్మ సురేందర్ రెడ్డి విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేశారు ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయురాలు పి రజనీ కుమారి సమక్షంలో జరిగింది ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే లక్ష్యమని క్రీడల ద్వారా శారీరక మానసిక వికాసం సాధ్యమవుతుందన్నారు. ప్రధానోపాధ్యాయురాలు రజనీ కుమారి మాట్లాడుతూ దాత సురేందర్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు పిల్లల సర్వతోముఖ అభివృద్ధికి పాఠశాల పూర్తి స్థాయిలో తోడ్పడుతుందని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం సుధాకర్ స్వీపర్ ఎన్ రమేష్ స్కావెంజర్ ప్రమీల అంగన్వాడీ ఆయా నాంచారమ్మ తదితరులు పాల్గొన్నారు.





## తప్పుడు ప్రచారాలతో పబ్బం గడుపుకుంటున్న కాంగ్రెస్ నేతలకు బుద్ధి చెప్తాం

నడిగూడెం, జనవరి 31 ,ప్రజాజ్యోతి: ఇటీవల లాక్ అప్ డెత్ అయిన కర్లరాజేష్ మరణంపై కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేస్తున్న ఆరోపణలు అర్థరహితం అని మండల టిఆర్ఎస్ సమన్వయ నాయకులు అనంతల ఆంజనేయులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం పనిచేసిన మల్లయ్య క్లీన్ ఇమేజ్‌ను దెబ్బతీయడమే ధ్యేయంగా గ్రామ స్థాయి నేతలు నోరు పారేసుకోవడం హాస్యాస్పదం. అని సీఎంఆర్ఎఫ్ నిధులలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్న వారు, ఇప్పుడు అధికారంలో ఉన్నది మీరే అన్న సంగతి మర్చిపోవద్దు అని దమ్ముంటే నిష్పక్షపాతంగా విచారణ జరిపించి నిజాలు తేల్చాలని తప్పుడు ఆరోపణలతో బురద చల్లడం ఆపండి అని అన్నారు. ఒక దళిత యువకుడి మరణాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నది కాంగ్రెస్ నాయకులే. రాజేష్ మరణానికి అసలు కారణం ఏమిటో, ఎవరి ఒత్తిళ్ల వల్ల అతను ఇబ్బంది పడ్డాడో నియోజకవర్గ ప్రజలకు బాగా తెలుసు అని గత ఏడాది కాలంగా నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడింది. ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, ప్రజల దృష్టిని మళ్లించడానికి



ఇలాంటి పాత విషయాలను, స్కామ్‌లను తెరపైకి తెస్తున్నారు.

కోదాడ నియోజకవర్గంలో బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ అందాయి అని మల్లయ్య ప్రజలకు ఉన్న నమ్మకాన్ని ఇలాంటి చౌకబారు విమర్శలు చెరపలేవు. మల్లయ్య విజ్ఞత గురించి మాట్లాడే ముందు, మీరు అధికారంలోకి వచ్చి ప్రజలకు ఏం చేశారో చెప్పండి. తప్పుడు ప్రచారాలు చేస్తే ప్రజలే మీకు బుద్ధి చెబుతారు. రాజేష్ మరణానికి బాధ్యులు ఎవరో కాలమే నిర్ణయిస్తుంది, అంతవరకు ఈ శవ రాజకీయాలు కట్టిపెట్టండి."అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దున్న సుధాకర్ బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి మేకల గంగరాజు మండల నాయకులు బొల్లం శ్రీనివాస్ నల్లమాద నారాయణరావు వల్లెపు శ్రీనివాస్ ఉద్యమ నాయకులు మహమ్మద్ రఫీ నడిగూడెం గ్రామ కార్యదర్శి కాసాని సతీష్ యూత్ నాయకులు మేకల వీరబాబు అమర బోయిన సైదారావు పోలె బోయిన నాగరాజు శ్రీరాముల శేషు చరణ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా విశ్రాంత ఉద్యోగుల సామూహిక జన్మదిన వేడుకలు

కోదాడ టౌన్, జనవరి 31 (ప్రజా జ్యోతి): విశ్రాంత ఉద్యోగులకు రావలిసిన బకాయిల సాధనకై అందరం



కలిసికట్టుగా ఉద్యమిద్దామని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావేళ్ల సీతారామయ్య పిలుపునిచ్చారు. శనివారం కోదాడ లోని సంఘ భవనం లో జనవరి నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల పుట్టినరోజు వేడుకలను సామూహికంగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలన్నారు. 2024 మార్చి తర్వాత రిటైర్ అయిన వారికి నేటికీ వారి బకాయిలు రాకపోవడం అత్యంత బాధాకరమని వెంటనే వారికి రావాల్సిన బకాయిలను చెల్లించాలని డిమాండ్చేశారు. అసోసియేట్ అధ్యక్షులు జానయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, కార్యదర్శి పందిరి రఘువర ప్రసాద్, ఆర్థిక కార్యదర్శి వీరబాబు విద్యాసాగర్ రావు, హాజీ నాయక్, బాలేమియా, ఎస్ దాని, భ్రమరాంబా, శోభ, నీరజ, బిక్షం,నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

ఆలేరు జనవరి 31 (ప్రజా జ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా సెక్రెటరీ యాట విజయలక్ష్మి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో శనివారం చేరారు . ఈ



సందర్భంగా ఎన్నికల ఇన్చార్జి పసుల ప్రభాకర్ రెడ్డి మేకల శ్రీనివాసులు పార్టీ కండువా కప్పి సాధనంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, మాజీ ఎంపీపీ అనసూయ, కుండే సంపత్,కొలుపుల హరినాథ్ ,మాదాన్ని ఫిలిప్స్ ,బాలస్వామి, వెంకటేష్ నాగరాజు, లతా రవి, శివ, సునీత రమణారెడ్డి ,మాధవి వెంకటేష్ ,రేణుక, శ్రీనివాస్ ,రవీందర్ ,కృష్ణ తదితరు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12 సమ్మె

భూదాన్ పోచంపల్లి, జనవరి 31(ప్రజాజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 1 నుంచి అమలు చేయబోతున్న నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల పాలిట శాపాలని ఐఎఫ్‌టీయూ నాయకులు పొతగళ్ల నర్సింహ అన్నారు. నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మె సన్నాహక సమావేశం భూదాన్ పోచంపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన




మాట్లాడుతూ, ఈ కోడ్ల వల్ల కార్మికుల హక్కులు కోల్పోయి, పని గంటలు పెరిగే ప్రమాదం ఉందని, కార్మిక సంఘాల స్వేచ్ఛను పరిమితం చేసే నిబంధనలు ఉన్నాయని విమర్శించారు. ఈ కోడ్లకు వ్యతిరేకంగా జరిగే ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెను కార్మికులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా కోశాధికారి పగడాల శివ, గోరుగంటి ముత్యాలు, కొత్త బాబు యాదవ్, పందుల సత్తయ్య, పోతగాళ్ల వెంకటమ్మ, పోతగల బాలయ్య, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేత

### బిఆర్ఎస్ పార్టీ నాలుగో వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి కళ్యాణి మధు

ఆలేరు జనవరి 31 (ప్రజా జ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ మహిళా అధ్యక్షురాలు విలసాగర్ రేణుక కుమారుడు మరణించగా శనివారం బిఆర్ఎస్ పార్టీ నాలుగో వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి బీజాని కళ్యాణి మధు వారి పార్థివ



దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కోర్సు మెంబర్ సీసా రాజేష్, కూతాడి అంజన్ కుమార్, బాలరాజు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహేష్ కుమార్ గౌడ్ కి పుష్పగుచ్చం అందించిన ఉపేందర్ రెడ్డి

ఆలేరు జనవరి 31 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ని యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం



కొల్లూరు గ్రామానికి చెందిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరు పాల్గొన్నారు.

## చలిలో ఓదార్పు... దుప్పట్ల పంపిణీ

భూదాన్ పోచంపల్లి, జనవరి 31 (ప్రజాజ్యోతి): మండలంలోని వంకమామిడి గ్రామంలో హెల్పేజ్ ఇండియా వృద్ధుల స్వయం సహాయక సంఘం అధ్యక్షుడు నర్సింహ,



వాలంటీర్ సంతోష ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్పేజ్ ఇండియా ప్రాజెక్టు ఆఫీసర్ షద్రక్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వేణు పాల్గొన్నారు.

## రాచకొండ ఉర్సు ఉత్సవ పోస్టర్ ఆవిష్కరణ

సంస్థాన్ నారాయణపురం, జనవరి 31, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ గుట్టల్లో ఫిబ్రవరి 13న ప్రారంభమయ్యే హజరత్ గాలి షాహిద్ ఉరుసు ఉత్సవాల గోడపత్రికలను శనివారం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఆవిష్కరించారు. కాంగ్రెస్ నాయకులతో కలిసి సర్పంచ్ ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. పురుష ఉత్సవాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండేటి నరసింహ, కాంగ్రెస్ నాయకులు మాధగోని జంగయ్య గౌడ్, రహీం షరీఫ్, సిపిఐ వార్డు సభ్యుడు పందుల యాదగిరి గౌడ్, నాయకులు రాపర్తి బుచ్చయ్య, ఉస్మాన్ ,సులేమాన్, మహమ్మద్ గౌస్, ఉప్పల వెంకటేష్, గునిగంటి రాజు, మహమ్మద్ అర్షద్, సజ్జు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీనరసింహస్వామి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన కమ్మరి నర్సయ్య సునీత దంపతులు



**ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్ ) జనవరి. 31** ఇందల్వాయి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి మందిరం సన్నిధిలో కమ్మరి నర్సయ్య సునీత దంపతుల కుటుంబం శనివారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి మూర్తులకు పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.తాము కోరుకున్న కోరిక నెరవేరి నందున సంతోషంగా ఉందని వారు అన్నారు,అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ లోకని గంగామని గంగారం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్లు హాజరయ్యారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రజాసేవలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం నర్సయ్య సునీత దంపతులను అభినందించారు. అన్నదాన కార్యక్రమానికి భక్తులు, గ్రామ ప్రజలు,శ్రీ లక్ష్మీనరసింహస్వామి మందిరానికి వచ్చి మొక్కులు చెల్లించి అన్నదాన కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నూతన కమిటీ సభ్యులు అధ్యక్షులు పాశం చిన్ననర్సింలు జగ్గ లక్ష్మణ్ , పూజం వీరయ్య తుమ్మల నరేష్ కమ్మరి గంగారం పాశం ప్రవీణ్ పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో సదర్ పెద్ద మనిషి దాసరి అంజయ్య,తొగరి ధర్మవ్వ,తొగరి నర్సయ్య,గన్నారం చిన్న నరసయ్య,యువకులు,భక్తులు, గ్రామస్తులు బారి సంఖ్యలో పాల్గొన్నారు.

## 21 వార్డులో పోటీ చేస్తున్న ఆశీర్వదించండి



**ఆర్మూర్,జనవరి 31( ప్రజాజ్యోతి )** ఆర్మూర్, మున్సిపాలిటీ కి విద్యావంతురాలిగా, మహిళ మణుల సంక్షేమం, వార్డు అభివృద్ధి కోసం 21వ వార్డు కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో నిలుస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దియా అగర్వాల్ చెప్పారు.కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జీ వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో 21 వార్డులో కాంగ్రెస్ పట్టణ యూత్ అధ్యక్షుడు, వార్డు ఇంచార్జి విజయ్ అగర్వాల్ బిటి రోడ్లు, డ్రైనేజీలపై దృష్టి సారించి పనులను దిగ్విజయంగా పూర్తి చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే వార్డుల్లో మరింత అభివృద్ధి జరుగుతుందని ఆమె చెప్పారు. మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారని, రాజకీయంలోనూ సత్తా చాటుతామని తెలిపారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



**రెంజల్, జనవరి 31(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో గల అర్హులైన లబ్ధిదారులకు సర్పంచ్ సుహాసినినితిన్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుహాసినినితిన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ చేయడం జరిగిందన్నారు. అదేవిదంగా గ్రామంలో ఇప్పటివరకు 89 ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని వాటిలో 54 ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయని మిగతా ఇందిరమ్మ ఇండ్లు కూడా అతి తొందర్లోనే నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. గ్రామ ప్రజల తరపున రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి సర్పంచ్ సుహాసినీనితిన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మెహబూబ్ అలీ, వార్డు మెంబర్లు రాజు, గంగాధర్,సాయమ్మ, సాయిలు, గ్రామస్తులు సాయిలు, గంగారాం,శ్రీనివాస్, మల్లేష్,శివ,కాలానివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

– ఎస్ఐ చంద్రమోహన్




**రెంజల్, జనవరి 31,( ప్రజా జ్యోతి న్యూస్):** ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన పెంచడం ద్వారానే ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించగలమని రెంజల్ ఎస్ ఐ చంద్రమోహన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో గల ప్రధాన చౌరస్తాలో ప్రమాదాల నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని ఇది కేవలం చట్టం కోసం కాదు మీ ప్రాణ రక్షణ కోసం అని ఏసీపి సూచించారు. వయసు నిండకుండా వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాల గురించి వివరిస్తూ తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇచ్చి వారి ప్రాణాలను ప్రమాదంలో పడేయవద్దని హెచ్చరించారు. ఈ సందర్భంగా మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆన్లైన్ మోసాలకు గురి కాకుండా జాగ్రత్త వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది , వాహనదారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేటలో నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు





**రాజంపేట జనవరి 31 (ప్రజాజ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలో విద్యుత్ భద్రతను మరింత బలోపేతం చేసే దిశగా శనివారం రెండవ రోజు కూడా విద్యుత్ మరమ్మతుల పనులు కొనసాగుతున్నాయి. కామారెడ్డి--మెదక్ ప్రధాన రహదారి వెంట ఉన్న పురాతన, ప్రమాదకర స్థితిలోని విద్యుత్ స్తంభాలను తొలగించి, ఎత్తైన నూతన స్తంభాలను ఏర్పాటు చేస్తూ విద్యుత్ లైన్లను ఆధునీకరిస్తున్నారు. ప్రత్యేకించి పిట్లగల్లి పరిధిలో విద్యుత్ సరఫరా మెరుగుపడేలా చర్యలు చేపట్టారు. గ్రామంలోని ప్రధాన చౌరస్తాల వద్దతో పాటు వీధి వీధిలో ఉన్న పాత స్తంభాలను తొలగించి నూతన స్తంభాలను ఎత్తైన విధంగా బిగించడం ద్వారా భవిష్యత్తులో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. పీర్ల పండగ, హనుమాన్ జయంతి, అయ్యప్ప స్వామి జయంతి ర్యాలీలు, వినాయక చవితి నిమజ్జన యాత్రల సమయంలో విద్యుత్ లైన్ల వల్ల ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఉండేందుకు ఈ పనులు ఎంతో ఉపయోగకరంగా మారనున్నాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దుబ్బ శ్రీకాంత్ మాట్లాడుతూ.. “రాజంపేట మండల హెడ్‌క్వార్టర్ అయినప్పటికీ ప్రధాన రహదారులపై వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా వరి ధాన్యం తరలించే లారీలు, చెరుకు ట్రాక్టర్లు, ట్రక్కులు వెళ్లేందుకు సమస్యలు ఉన్నాయి. అలాగే పండుగలు, ర్యాలీలు, నిమజ్జన యాత్రల సమయంలో ప్రమాదాలు తలెత్తకుండా ఉండేందుకు ఈ మరమ్మతుల పనులు చేపట్టాం. వర్షాకాలంలోనూ గ్రామ ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నాను” అన్నారు. విద్యుత్ శాఖ అధికారులు పూర్తి సహకారం అందిస్తున్నారని, విద్యుత్ అంతరాయం జరిగినా గ్రామ ప్రజలు సహనం చూపుతూ మద్దతుగా నిలిచినందుకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యుత్ శాఖ అధికారి నామదేవ్, లైన్మెన్ మహమ్మద్, జూనియర్ లైన్మెన్ సుధాకర్, గ్రామ కార్యదర్శి అశోక్ కుమార్, ఉప సర్పంచ్ మీర్ ఇమ్రాన్ అలీ, 2వ వార్డు సభ్యుడు గుర్రాల రాము, 7వ వార్డు సభ్యుడు శ్రీకాంత్, 8వ వార్డు సభ్యుడు దాగ్గారి నరేష్‌తో పాటు వివిధ వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్డీసీసీ బ్యాంకు ఆధ్వర్యంలో సొసైటీ సెక్రెటరీకు ఘనంగా పదవి విరమణ



**మెండోరా: జనవరి /31 (ప్రజా జ్యోతి)** ఎన్డీసీసీ బ్యాంకు వారి ఆధ్వర్యంలో బుస్సాపూర్ సొసైటీ సెక్రెటరీ సమయ మంత్రి మహేష్ చంద్రరావు కు ఘనమైన పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బ్యాంకు అధికారులు, సొసైటీ సిబ్బంది, సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.సుదీర్ఘ కాలం పాటు సొసైటీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి విశేష సేవలు అందించిన ఆయనకు ఈ సందర్భంగా ఘనంగా సన్మానం చేశారు. బ్యాంకు తరఫున శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ మేనేజర్ చంద్రమోహన్ మాట్లాడుతూ, చైర్మన్ నాయకత్వంలో సొసైటీ ఆర్థికంగా బలోపేతం కావడమే కాకుండా సభ్యులకు మెరుగైన సేవలు అందించగలిగిందన్నారు. రైతులు, వినియోగదారులు, ఖాతాదారుల సంక్షేమానికి ఆయన తీసుకున్న నిర్ణయాలు సంస్థ అభివృద్ధికి దోహదపడ్డాయని పేర్కొన్నారు.చైర్మన్ చేసిన సేవలు సొసైటీ చరిత్రలో చిరస్మరణీయమని తెలిపారు. క్రమశిక్షణ, పారదర్శకతతో ఆయన పాలన సాగిందని, భవిష్యత్తు తరాలకు ఆయన ఆదర్శంగా నిలుస్తారని ప్రశంసించారు. పదవి విరమణ సందర్భంగా సెక్రటరీ భావోద్వేగంగా మాట్లాడుతూ, తన పదవీకాలంలో తనకు సహకరించిన బ్యాంకు అధికారులు, డైరెక్టర్లు, సిబ్బంది, సొసైటీ సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్డీసీసీ బ్యాంకు మార్గదర్శకత్వంతో సొసైటీ మరింత ప్రగతి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సావెల్ సెక్రటరీ సురేందర్, ఎన్డీసీసీ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ గౌతమి, అభిలాష్, గంగాధర్, దేవిదాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

– నిజామాబాద్ ప్రజలకు పోలీస్ కమిషనర్ హెచ్చరిక



**నిజామాబాద్ రూరల్: జనవరి, 31 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతలు, ప్రజా ప్రశాంతత పరిరక్షణ దృష్ట్యా ప్రజలందరూ కొన్ని కీలక నిబంధనలు తూ.చ తప్పకుండా పాటించాలని పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య వెల్లడించారు. ఈ నిబంధనలు ఫిబ్రవరి 1 నుంచి ఫిబ్రవరి 15 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**విగ్రహాల ప్రతిష్టాపనపై ఆంక్షలు**

ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా విగ్రహాల ప్రతిష్టాపన చేపట్టరాదని, ముఖ్యంగా జనరద్దీ ప్రాంతాలు, పార్కులు, ఐలాండ్లు, ప్రభుత్వ భవనాల వద్ద ఎలాంటి విగ్రహాలను ఏర్పాటు చేయరాదన్నారు. విగ్రహాల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోని కమిటీ అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు.

**శబ్ద కాలుష్యం నియంత్రణ**

అధిక శబ్దంతో డీజేలు ఏర్పాటు చేయరాదని, దీని వల్ల వృద్ధులు, చిన్నపిల్లలు, మహిళలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొనే ప్రమాదం ఉందన్నారు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు డీజే సౌండ్ సిస్టమ్ పూర్తిగా నిషేధమని తెలిపారు. నివాస ప్రాంతాలు, వాణిజ్య ప్రాంతాల్లో రాత్రి సమయంలో 55 డెసిబెల్స్ మించరాదని, పోలీసుల అనుమతి తప్పనిసరి అని పేర్కొన్నారు.

**ఊరేగింపులు, బహిరంగ సభలు**

నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో పరిమితికి మించిన శబ్దం కలిగించే డీజేలు, సౌండ్ సిస్టమ్స్ నిషేధమన్నారు. జనసంచార ప్రాంతాల్లో లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేయాలంటే ముందస్తు అనుమతి తీసుకోవాలని సూచించారు. 500 మందితో సభలు నిర్వహించాలంటే సంబంధిత అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ అనుమతి, 500 మందికి మించిన సభలకు 72 గంటల ముందే పోలీస్ కమిషనర్ అనుమతి తప్పనిసరి అని తెలిపారు.

**సార్వజనిక ప్రదేశాల్లో నియమాలు**

మాల్స్, సినిమా థియేటర్లు, హోటళ్లు, ఎగ్జిబిషన్లు, వ్యాపార ప్రాంతాల్లో భద్రతా నిబంధనలు కచ్చితంగా పాటించాలని, ప్రతి ఒక్కరూ క్యూ పద్ధతి అనుసరించాలని ఆదేశించారు.

**డ్రోన్ల వినియోగంపై ఆంక్షలు**

డ్రోన్ల వాడకం వల్ల ప్రమాదాలు, శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉన్నందున నియంత్రణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా డ్రోన్లు వినియోగించాలంటే ప్రభుత్వ, పోలీస్, ఏవియేషన్ అధికారుల నుంచి ముందస్తు క్లియరెన్స్ తప్పనిసరి అన్నారు.

**నకిలీ గల్ఫ్ ఏజెంట్లపై హెచ్చరిక**

ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మాయమాటలు చెప్పి అమాయకులను మోసం చేస్తున్న నకిలీ గల్ఫ్ ఏజెంట్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అటువంటి వారికి ఇళ్లు అద్దెకు ఇవ్వేముందు సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని తెలిపారు.

**‘ఏ’ సర్టిఫికేట్ సినిమాలపై నిబంధన**

‘ఏ’ (పెద్దలు) సర్టిఫికేట్ పొందిన సినిమాలను మైనర్లు వీక్షించేందుకు థియేటర్లు అనుమతించరాదని ఆదేశించారు.

**బహిరంగ ప్రదేశాల్లో మద్యం నిషేధం**

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వల్ల మహిళలు, పిల్లలకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో మద్యం సేవనాన్ని పూర్తిగా నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.

ముఖ్య గమనిక ఈ నిబంధనలను అతిక్రమించిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకునేందుకు నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌వోలు, ఎస్ఐలకు ఆదేశాలు జారీ చేసినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

## వందేమాతరం స్ఫూర్తితో అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

– వ్యాసరచన ఉపన్యాస పోటీల విజేతలకు బహుమతులు











**నిజామాబాద్ రూరల్, జనవరి 31 (ప్రజా జ్యోతి)** స్వాతంత్ర్యోద్యమానికి ప్రాణం పోసిన వందేమాతరం గేయం స్ఫూర్తిని నేటి తరం యువత మనసుల్లో నింపుకొని దేశాభివృద్ధిలో క్రియాశీల భాగస్వాములుగా మారాలని తెలంగాణ విశ్వవిద్యాలయం క్యాంపస్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాంబాబు పిలుపునిచ్చారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శన ముగింపు సందర్భంగా శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సీబీసీ సహాయ సంచాలకులు కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ రాంబాబు మాట్లాడుతూ.. వందేమాతరం నినాదం నాటికీ నేటికీ దేశాభివృద్ధికి ప్రేరణగా నిలుస్తోందని, దేశభక్తి, జాతీయ సమైక్యతకు ప్రతీకగా నిలిచిందని అన్నారు. అనంతరం డిగ్రీ కళాశాలలు, పాఠశాలలు, విశ్వవిద్యాలయ విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీల విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ స్రవంతి, డాక్టర్ స్వప్న, డాక్టర్ స్వామిరావు, వివిధ విభాగాల అధ్యాపకులు, సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థినికి ఘనంగా సన్మానం





**సదాశివనగర్ జనవరి 31 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం ఉత్తునూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని కయ్యాల శ్రీజ నెల్లూరు జిల్లాలోని శ్రీహరి కోటలో ఉన్న ఇస్రో (భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ)ను సందర్శించి వచ్చిన సందర్భంగా గ్రామస్తులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అంతరిక్ష శాస్త్రంపై అవగాహన పెంపొందించుకోవడంలో భాగంగా శ్రీహరి కోట ఇస్రో కేంద్రాన్ని సందర్శించడం గర్వకారణమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. విద్యార్థినిలో ఉన్న ఆసక్తి, కృషి భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు దోహదపడుతుందని అభినందించి శ్రీజకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాలలో నూతనంగా ప్రారంభమైన లైబ్రరీని సందర్శించారు. విద్యార్థులు లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆమె సాధించిన ఈ అవకాశం పాఠశాలకే కాక గ్రామానికి కూడా గర్వకారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వి డి సి చైర్మన్ గుడ్ల శ్రీకాంత్ రావు, విజయ డైరీ అధ్యక్షులు దొడ్లే రవి, మాజీ ఉపసర్పంచ్ శివ పాటిల్, మెడికల్ వెంకట్రావు, పబ్బ సంజీవ్, నాగులగం చిన్న వీరన్న, మనంజి శ్రీకాంత్, కిషన్ రావు, శేఖర్ గ్రామస్తులు పాల్గొన్నారు

## జిల్లాలో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



**కామారెడ్డి ప్రతినిధి జనవరి 31. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు ( ఫిబ్రవరి 1వ తేది నుండి 28 వరకు) జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.జిల్లా వ్యాప్తంగా 4 మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున, ఇతర వ్యక్తులను గానికి, రాజకీయ పార్టీలను గాని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసినా, సామాజిక మాధ్యమాలలో పోస్టులు పేటిన చట్ట రిత్య కఠిన చర్యలు తప్పవని, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి కఠినంగా అమలు చేయడం జరుగుతుందని ఎస్పీ అన్నారు.

# ఘనంగా వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు




**నంగునూర్ జనవరి 31 (ప్రజా జ్యోతి):-** వెంకటేశ్వర స్వామి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పారిశ్రామికవేత్త వంగా రాజేశ్వర్ రెడ్డి అన్నారు శనివారం నాడు మండల పరిధిలోని కోనాయపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో వంగ రాజేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు వెంకటేశ్వర స్వామి దయతో పంటలు బాగా పండి సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. వెంకటేశ్వర స్వామి కళ్యాణం సందర్భంగా గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బ్రహ్మోత్సవాల నిర్వహణకు 25వేల రూపాయలు విరాళం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని కాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దువ్వల మల్లయ్య ఆలయ కమిటీ చైర్మన్ నిమ్మ విష్ణువర్ధన్ రెడ్డి, నిమ్మ ప్రదీప్ రెడ్డి సిద్దన్నపేట సర్పంచ్ సంగు పురేందర్ మాజీ సర్పంచులు వెంకటేశం మాజీ ఎంపిటిసి రవీందర్ రెడ్డి మల్ల మరి రాజు రాజారం శ్రీనివాస్ రెడ్డి నిమ్మ బాబు రెడ్డి దువ్వల చంద్రం పెద్ది శ్రీకాంత్ రెడ్డి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

### మల్లన్నను దర్శించుకున్న
## ఉపలోకాయుక్త బీఎస్ జగ్జీవన్ కుమార్ దంపతులు




**కొమురవెల్లి, జనవరి 31(ప్రజా జ్యోతి):-** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామిని ఉపలోకాయుక్త బీఎస్ జగ్జీవన్ కుమార్ దంపతులు శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లన్న మల్లన్న దర్శనానికి విచ్చేసిన ఉపలోకాయుక్త దంపతులకు ఆలయ వర్గాలు ఘనంగా స్వాగతం పలికాయి. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వేద ఆశీర్వచనం చేసి స్వామివారి ప్రసాదం, శేష వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి టంకశాల వెంకటేష్, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, కొమురవెల్లి తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసు తదితరులు ఉన్నారు

### జిల్లా పరిషత్ బాలుర ఉన్నంత పాఠశాల కాంప్లెక్స్
## సమావేశాన్ని నిర్వహించిన మండల విద్యాధికారి గజ్జల కనకరాజు




**దౌల్తాబాద్, జనవరి 31: ( ప్రజా జ్యోతి )** జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో, మండల వ్యాప్తంగా ప్రాథమిక పాఠశాలల సమావేశాన్ని నిర్వహించిన మండల విద్యాధికారి గజ్జల కనకరాజ్. శనివారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో ఉపాధ్యాయులకు సమావేశం నిర్వహించి, ఆయన మాట్లాడుతూ ఫౌండేషనల్ లేర్నింగ్ స్టడీ ఎఫ్ ఎల్ ఎస్ ఫిబ్రవరి లో జరిగే 3వ తరగతి విద్యార్థులకు సర్వే పరీక్ష నిర్వహించామన్నారు. ఈ పరీక్షలో 3వ తరగతి విద్యార్థుల సామార్థ్యల స్థాయిని పరిశీలించడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థిని సంసిద్ధులుగా తయారుచేసే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఇందులో ఇంగ్లీష్, గణితం అంశాలు ఉంటాయి ,వాటిపై పూర్తి అవగాహన కల్పించాలి అని తెలియజేశారు. అనంతరం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్ మాట్లాడుతూ ఎఫ్ ఎల్ ఎస్ పై నిబద్ధతతో పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకరావాలని సూచించారు. కాంప్లెక్స్ సమావేశంలో నేర్చుకున్న అంశాన్ని పాఠశాల లో విద్యార్థులకు నేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ త్యాగరాజు, వేణుగోపాల్, మెహరాజ్ బేగం,సర్దార్ హుస్సేన్, శివకుమార్ , సి ఆర్ పి లు రాజు, నగేష్, కుమార్ ,చంద్రమౌళి తోపాటు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో విద్యుత్ సమస్యలు త్వరి తగతిన పరిష్కరించాలి



**రాయికోడ్ జనవరి 31 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రమైన రాయికోడ్ గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు క్షేత్రస్థాయిలో సర్పంచ్ రాధా తుకారం మరియు వార్డ్ సభ్యులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కరెంటు స్తంభాల లూజ్ లైన్, లో వోల్టేజ్,తుప్పు పట్టిన స్తంభాలను మరియు విద్యుత్ స్తంభాలు అవసరమైన ప్రదేశాలలో నెలకొల్పుటకు ఏఈ అంబాటి మోహన్ గారికి లెటర్ ప్యాడ్ ద్వారా సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. వారు సానుకూలంగా స్పందిస్తూ వీలైనంత త్వరితగతిన ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు.

### ప్రజా యుద్ధ నౌక' గద్దర్ త్యాగాలు
## తరతరాలకు ఆదర్శం: సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆనంద్



**నారాయణఖేడ్ జనవరి 31 (ప్రజా జ్యోతి)** ప్రజా యుద్ధ నౌక' తెలంగాణ పోరాటయోధుడు గద్దర్ (గుమ్మడి విఠల్ రావు) త్యాగాలు తరతరాలకు ఆదర్శం అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆనంద్ తెలిపారు. శనివారం అంబేద్కర్ భవన్ లో ప్రజా యుద్ధం నౌక గద్దర్ జయంతి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆనంద్ మాట్లాడుతూ.. పేద ప్రజల గొంతు కై చైతన్య రగిలించే అనేక పాటలు పాడి ప్రజలు గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. గద్దర్ లేనిలోటు తీర్చలేదనితెలిపారు. అనంతరం సిపిఐ పార్టీ చిరంజీవి మాట్లాడుతూ..ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించారు. అణచివేతకు వ్యతిరేకంగా తన ఆటపాటల ద్వారా ప్రజలను చైతన్యపరిచిన పోరాటవీరుడు గద్దర్ అని ఆయన స్మరించుకున్నారు. సమాజంలో అసమానతలు, వివక్షలకు వ్యతిరేకంగా పోరాడిన గొంతుక గద్దర్ అని కొనియాడారు. గద్దర్ జయంతిని ఆయన పేరుతో అవార్డును నెలకొల్పి ప్రతి ఏటా కవులు, కళాకారులు, సినీ ప్రముఖులకు ప్రదానం చేయాలని నిర్ణయించిన విషయాన్ని గుర్తుచేశారు. గద్దర్ పాటలు, ఆలోచనలు, పోరాటస్ఫూర్తి ప్రజల మధ్య శాశ్వతంగా జీవిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్,ప్రేమ్, రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్,జాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా యుద్ధనౌక గద్దరన్న 78వ జయంతి వేడుకలు



**కొమురవెల్లి, జనవరి 31(ప్రజా జ్యోతి):-** మండల కేంద్రంలో ప్రజా వాగ్గేయకారుడు, ప్రజా యుద్ధనౌక గద్దరన్న 78వ జయంతి వేడుకలు తెలంగాణ సాంస్కృతిక సారథి కవి--గాయకుడు పిన్నింటి రత్నం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ గద్దరన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్దరన్న తన మాటలు, పాటల ద్వారా ప్రజాస్వామ్య విలువలను, తెలంగాణ సమాజ మార్పును ప్రజల్లోకి తీసుకెళ్లారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం గద్దరన్న చేసిన త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. రైతులు, కూలీలు, అడవి బిడ్డలు, బహుజనుల జీవితాలను తన పాటల ద్వారా ప్రతిబింబించిన గద్దరన్న కుల వివక్షత, మూఢనమ్మకాలపై పోరాటం చేశారని పేర్కొన్నారు. బహుజన బ్రతుకుల్లో వెలుగులు నింపిన ప్రజా గాయకుడిగా గద్దరన్న నిలిచారని అన్నారు. గద్దరన్న సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ అవార్డులు ఏర్పాటు చేసి గౌరవించుకోవడం గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి గ్రామ సర్పంచ్ గొల్లపల్లి పద్మ ఆంజనేయులు ఉప సర్పంచ్ పోతుగంటి శ్రీనివాస్, ఉద్యమ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పిన్నింటి దాసు, దేవస్థానం డైరెక్టర్ సార్ల లింగం, మాజీ ఎంపిటిసి మేరుగు కృష్ణ, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ బత్తిని నర్సింహులు, గద్దరన్న అభిమాన నాయకులు గొల్లపల్లి ఆంజనేయులు, పంజాల నర్సిములు, తీన్మార్ మల్లన్న టీం నాయకుడు పుట్ట రమేష్, సోషల్ మీడియా కన్వీనర్ రమేష్, పిన్నింటి కుమార్, గడ్డం పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

# రసులబాద్‌లో గ్రామాభివృద్ధే లక్ష్యంగా గ్రామసభ



### – ప్రజల సమస్యలపై వెంటనే స్పందిస్తాం: ఎంపీడీవో లక్ష్మప్ప




**కొమురవెల్లి, జనవరి 31(ప్రజా జ్యోతి):-** మాండలంలోని రాసులబాద్ గ్రామంలో సర్పంచ్ పచ్చిమడ్ల అనుష స్వామి గౌడ్ ఆధ్వర్యంలో గ్రామసభను శనివారం నిర్వహించారు. ఈ గ్రామసభకు ముఖ్యఅతిథిగా ఎంపీడీవో లక్ష్మప్ప హాజరై మాట్లాడారు. గ్రామంలో ఎదురవుతున్న సమస్యలను సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. గ్రామాభివృద్ధికి తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. గ్రామంలో తడి చెత్త--పొడి చెత్త వేరు చేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్లలో వేయాలని ప్రజలను కోరారు. ఉపాధి హామీ పథకం కింద ఉన్న కూలీలందరూ ఉపాధి పనులకు హాజరుకావాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పచిమడ్ల అనుష స్వామి గౌడ్ మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి వార్డులో అవసరమైన అభివృద్ధి పనులను వార్డు సభ్యులు గ్రామపంచాయతీ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. గ్రామానికి సంబంధించిన అన్ని తీర్మానాలు, సమాచారం గ్రామపంచాయతీ నోటీసు బోర్డులో ప్రదర్శించాలని సెక్రటరీకి సూచించారు. మహిళా భవనం మంజూరుకు మహిళలు స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయాలని వీవో అధ్యక్షురాలికి సూచించారు. గ్రామంలో వీధి దీపాలు, తాగునీటి సమస్యలు ఏవైనా వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ గ్రామసభలో పలు అభివృద్ధి పనులపై తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎర్రోళ్ల దర్శనం, సుదర్శన్, పంచాయతీ సెక్రటరీ బాల నరసయ్య, ఏఎస్ఐ సత్యనారాయణ రెడ్డి, ఏఈఓ రవళి, జీపీఓ నవీన్, టీఏ రమేష్, జేఎల్ఎం సంపత్, మాజీ సర్పంచ్ పచిమడ్ల స్వామి గౌడ్, వార్డు సభ్యులు మల్లేశం, బౌద్ధూర్ లక్ష్మి, పరశురాములు పాల్గొన్నారు. అలాగే గ్రామ ప్రజలు అబ్దుల్లా, ఐలేని యాదయ్య, శ్రీనివాస్, రాజు, భాను, రాములు, కిరణ్, విష్ణు, స్వామి, సంతోష్, సందీప్, కనకయ్యతో పాటు యువకులు, మహిళలు, గ్రామపంచాయతీ సిబ్బంది యాదయ్య, లక్ష్మి, రాజు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణోత్సవం

### – కళ్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక ప్రత్యేక పూజలు చేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి




**దౌల్తాబాద్, జనవరి 31: ( ప్రజా జ్యోతి)** ఘనంగా పెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణోత్సవం, కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి . శనివారం మండల పరిధిలోని ఇందుప్రియల్ గ్రామంలో ముదిరాజ్ కుటుంబ సభ్యులు పెద్దమ్మ పెద్దిరాజుల మొదటి వార్షికోత్సవం లో భాగంగా పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవానికి ముఖ్యఅతిథిగా, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దమ్మ పెద్దిరాజుల దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని పాడి పంటలు పండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు .అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్టేనని ఆయన అన్నారు . అనంతరం మాచినపల్లి గ్రామానికి చెందిన బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు లస్మయ్య వాళ్ళ అమ్మ ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే మాచినపల్లి ఏడవ వార్డులో 33 కెవి విద్యుత్ లైన్ ఇండ్ల మీద నుండి ప్రమాదకరంగా ఉన్నాయని గ్రామస్తులు తెలుపగా వెంబడే స్పందిస్తూ సిద్దిపేట విద్యుత్ ఎ జు కి తన మొబైల్ నుండి వీడియో కాల్ ద్వారా విద్యుత్ లైన్ ను చూపించారు. త్వరలోనే విద్యుత్ లైన్ ను పక్కనుండి సరిచేస్తామని ఎ జు తెలియజేశారు. ఏడవ వార్డు ప్రజలు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు జడ్జి గోపాల్ రెడ్డి, బి ఆర్ ఎస్ దుబ్బాక నియోజకవర్గ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్ , పి ఎస్ సి ఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పడకంటి శ్రీనివాస్ గుప్త , గ్రామ సర్పంచ్ వీరమ్మ స్వాతి స్వామి, మాజీ ఎంపీటీసీ వీరమ్మ మల్లేశం, తోపాటు ముదిరాజ్ సంఘ సభ్యులు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ బాయ్స్ హై స్కూల్‌కు సొంత ఖర్చులతో నేమ్ బోర్డ్ అందజేసిన రిసోర్స్ పర్సన్ రాజు



**దౌల్తాబాద్, జనవరి 31: ( ప్రజా జ్యోతి )** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాయ్స్ హై స్కూల్ కు సొంత ఖర్చులతో నేమ్ బోర్డు అందజేసిన రిసోర్స్ పర్సన్ రాజు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాయ్స్ హై స్కూల్ కు సుమారు 18000 ఖర్చుతో నేమ్ బోర్డ్ తయారు చేయించి ఇచ్చిన కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ రాజు ను గ్రామ సర్పంచ్ అనురాధ రమేష్ అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నేమ్ బోర్డ్ ఎంతో ఉపయోగపడుతుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆది బాలకృష్ణ , ఆర్డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ అభినయ్ , ఇంచార్జ్ ఏ పీ వో శ్రీనివాస్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్ , పాఠశాల ఉపాధ్యాయులు తో పాటు తదితరులు పాల్గొన్నారు.




## నామినేషన్‌లను సూక్ష్మ పరిశీలనతో పరిశీలించాలి

**ఎన్నికల అబ్జర్వర్ జి.రవి.ఐఏఎస్**






**కొడంగల్ జనవరి 31 ప్రజా జ్యోతి :** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా నామినేషన్‌ల సూక్ష్మ పరిశీలనతో జాగ్రత్తగా పరిశీలించాలని ఎన్నికల అబ్జర్వర్ జి. రవి ఐ ఎ ఎస్ అధికారులకు ఆదేశించారు. శనివారం కొడంగల్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్‌ల సూక్ష్మ పరిశీలన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా పరిశీలకులు మాట్లాడుతూ నామినేషన్ లను ఎక్కడ ఎలాంటి పొరపాటు జరగకుండా పూర్తి స్థాయిలో పరిశీలించాలని, ఎన్నికలకు దరఖాస్తు చేసిన అభ్యర్థుల పత్రాలు ఎన్నికల నియమ నిబంధనలకు అనుగుణంగా డాక్యుమెంట్లు ఉన్నాయా లేదా జాగ్రత్తగా నిబంధన బద్దంగా పరిశీలించాలని అన్నారు.వార్డు వారీగా గా ఎన్ని దరఖాస్తు లు వచ్చాయి, ఏవైనా వార్డులు ఏకగ్రీవం అయ్యాయా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, ఆర్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## మోమిన్‌పేటలో సీఎం కప్ మండల్ స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం





**మోమిన్ పేట జనవరి 31 (ప్రజా జ్యోతి :** మోమిన్‌పేట మండల కేంద్రంలోని జడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో శనివారం సిఎం కప్ మండల్ స్థాయి క్రీడా పోటీలను మండల స్పెషల్ ఆఫీసర్ సదానందం, ఎంపీడీవో సృజన సాహిత్య లు శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కప్ ద్వారా గ్రామీణ యువతలోని క్రీడా ప్రతిభను వెలికి తీయడం లక్ష్యమని తెలిపారు. క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని సూచించారు. ఈ మండల్ స్థాయి పోటీల్లో వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు. కబడ్డీ, వాలీబాల్, ఖో–ఖో, అథ్లెటిక్స్ వంటి క్రీడల పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతలను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మల్లేశం, ఎంపీఓ యాదగిరి, గ్రామ సర్పంచ్ సంధ్య సూభాష్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఆయా గ్రామాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శని త్రయోదశి సందర్భంగా మొక్కలు తీసుకున్న భక్తులు





**మోమిన్ పేట జనవరి 31 (ప్రజా జ్యోతి) :** మోమిన్ పేట మండల పరిధిలోని ఎన్కతల గ్రామంలో వెలిసిన శనేశ్వర ఆలయంలో శని త్రయోదశి సందర్భంగా భక్తులు శనివారం మొక్కులు తీర్చుకున్నారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని తెల్లవారుజామున నుంచే భక్తులు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని శనేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, నైవేద్య కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తమ కోరికలు నెరవేరాలని కోరుతూ పలువురు భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల జయజయధ్వానాలతో మార్మోగింది. ఆలయ కమిటీ ఈవో నరేందర్, ప్రత్యేక ఏర్పాట్లు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించామన్నారు.

## ఆదర్శ గ్రామ నిర్మాణానికి సమిష్టి కృషి అవసరం

**రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి గ్రామ సర్పంచ్ కర్ణం కీర్తి రామకృష్ణ**





**మోమిన్ పేట జనవరి 31(ప్రజా జ్యోతి) :** ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామస్తులందరూ కలిసి పనిచేయాలని రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి గ్రామ సర్పంచ్ కర్ణం కీర్తి రామకృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని కొత్త కోల్కొంద గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో పరిశుభ్రత, పచ్చదనం, విద్య, ఆరోగ్యం వంటి అంశాల్లో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలు విజయవంతం కావాలంటే ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను గుర్తించి సహకరించాలని సూచించారు. సమిష్టి కృషితోనే గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సృజన సాహిత్య, ఎంపీ ఓ యాదగిరి, ఆర్ ఐ సరిత, ఉపసర్పంచ్ మహేందర్ రెడ్డి, కార్యదర్శి జనార్ధన్, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల పరిశీలనలో జాగ్రత్తలు పాటించాలి

**తాండూరు మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన ఎన్నికల అబ్జర్వర్ జి రవి**





**తాండూరు జనవరి 31 ప్రజా జ్యోతి :** తాండూరు మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల పరిశీలన ప్రక్రియను ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, అభ్యర్థుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తాండూరు మున్సిపల్ ఎన్నికల అబ్జర్వర్ జి.రవి (ఐఎఎస్) నామినేషన్ల ప్రక్రియ విభాగాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రెండవ సాధన మున్సిపల్ ఎన్నికల సందర్భంగా తాండూర్ మున్సిపల్ పరిధిలోని 36 వార్డులకు సంబంధించిన నామినేషన్ల సూక్ష్మపరిశీలన ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా పరిశీలించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. శనివారం రోజు తాండూర్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్‌ల సూక్ష్మ పరిశీలనలో ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థుల దరఖాస్తు పత్రాలను ఎన్నికల నియమ నిబంధనలకు అనుగుణంగా అన్ని (దస్తావేదులు) డాక్యుమెంట్లు ఉన్నాయా లేదా అనే దానిపై ఎలాంటి పొరపాట్లు జరగకుండా పరిశీలించాలని సూచించారు. అదేవిదంగా వార్డుల ప్రకారం ఎన్ని దరఖాస్తులు వచ్చాయి అందులో ఒకే నామినేషన్ ఉన్న వార్డులు ఉన్నాయా అనే దానిపై ఆరా తీశారు. వార్డుకు ఒకే నామినేషన్ మాత్రమే ఉంటే అది ఏకగ్రీవం అయ్యేందుకు అవకాశం ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, స్థానిక తహసీల్దార్ తారా సింగ్, ఆర్‌ఓలు సంబంధిత ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మీ బిడ్డగా ఆశీర్వదించండి... అభివృద్ధి చేస్తా

- 14వ వార్డులో బీఆర్‌ఎస్ జెండా ఎగరవేస్తాం
- బీఆర్‌ఎస్ అభ్యర్థి తలారి యాదయ్య



**చేవెళ్ల జనవరి 31(ప్రజా జ్యోతి) :** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో బీఆర్‌ఎస్ జెండా ఎగరవేయడం ఖాయమని బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి తలారి యాదయ్య ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఆయన వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకు తిరుగుతూ ప్రజలను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాను ఈ వార్డు బిడ్డనని, ప్రజలు ఆశీర్వదిస్తే వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుంటున్నారు. నన్ను గెలిపిస్తే వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీలో బీఆర్‌ఎస్ జెండా ఎగరడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ సేవ చేసే అవకాశం కల్పించాలన్నారు. ప్రజల మద్దతు ఉంటే వార్డు అభివృద్ధి ఖాయమన్నారు. అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు.

# అభివృద్ధే లక్ష్యం.. కమలం గుర్తుకు ఓటేయండి

**బిజెపి అభ్యర్థి కేశపల్లి వెంకట్ రాంరెడ్డి**






**చేవెళ్ల, జనవరి 31 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పల్గుట్ట 5 వ వార్డును అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని బిజెపి అభ్యర్థి కేశపల్లి వెంకట్ రాంరెడ్డి తెలిపారు. శనివారం పల్గుట్ట వార్డులో బిజెపి నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పలుగుట్ట వార్డును అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని అన్నారు. పల్గుట్ట వార్డులో రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం వంటి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ఎలాంటి ఆపద వచ్చినా ముందుండి సేవ చేస్తానన్నారు. వార్డు అభివృద్దే ధ్యేయంగా పని చేస్తానన్నారు. మున్సిపల్ అభివృద్ధి బిజెపి పార్టీతోనే సాధ్యమని తెలిపారు. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో బిజెపి తరపున పోటీ చేస్తున్నానన్నారు. ప్రజలంతా తమ అమూల్యమైన ఓటును కమలం గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

- కాలి బూడిదైన రూ.లక్ష,ఇంటి వస్తువులు
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మార్వో,ఎస్ఐ ఎంపీడీవో





**యాలాల్ జనవరి 31 ప్రజా జ్యోతి :** యాలాల్ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఓ ఇల్లు దగ్ధమై, ఇంట్లో ఉన్న లక్ష రూపాయలు కూడా కాలీ బూడిదైన సంఘటన యాలాల మండలంలో చోటుచేసుకుంది. శనివారం యాలాల మండల కేంద్రంలోని ఈర్లపల్లి సాయిలు ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల కాలిపోయింది. ఇంట్లో ఉన్న సామాగ్రి బీరువాలో ఉన్న నగదు కాలిపోయాయి. దీంతో ఇంటి బాధితురాల రోదన అందర్నీ కలిసి వేసింది. స్థానికుల ఫిర్యాదుతో తాండూర్ ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు, ఈ విషయం తెలుసుకున్న యాలాల ఎమ్మార్వో వెంకటస్వామి యాలాల ఎంపీడీవో శ్రీనిజ, ఆర్ఐవేణు,గ్రామ సర్పంచ్ శివయ్య,ఎస్ఐ విఠల్ రెడ్డి. ఇంటిని పరిశీలించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని అధికారులకు వెల్లడించారు.

# ప్రజలు వాకర్స్ సహకారంతో మాంజా తొలగింపు

**సైబరాబాద్ పోలీసుల స్పెషల్ డ్రైవ్..**




**శేరిలింగంపల్లి, జనవరి 31 (ప్రజాజ్యోతి):** ప్రజలకు గాయాలు, ప్రాణనష్టం జరగకుండా నివారించే ముందస్తు లక్ష్యంతో వీధులు, చెట్లు, విద్యుత్ స్తంభాలు, భవనాలపై కోసిన,తెగి పడిపోయి ఉన్న మాంజాను గుర్తించి తొలగించేందుకు సైబరాబాద్ పోలీసులు ఈరోజు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించారు.ఈ డ్రైవ్ లో ప్రజలు, వాకర్స్ స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున పాల్గొనడం విశేషం.ఈ డ్రైవ్‌లో భాగంగా గచ్చిబౌలి,అమీన్ పూర్, పటాన్‌చెరు, కొల్లూరు, ఐడిఏ బొల్లారం పోలీస్ స్టేషన్‌ల పరిధిలో విస్తృతంగా ఈ స్పెషల్ డ్రైవ్‌లు చేపట్టారు.ఈ క్రమంలో గచ్చిబౌలి పోలీసులు మూడు టీమ్ లు గా మారి కొండపూర్, మజీద్ బండ ప్రాంతాల్లో ప్రజల సహకారంతో చెట్లు, విద్యుత్ స్తంభాలు, రోడ్లు,భవనాలు తదితర ప్రాంతాల్లో తనిఖీలు చేశారు.ప్రమాదకర మాంజా ను వినియోగించవద్దని ప్రజలకు అవగాహన కల్పించారు.అలాగే అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇలాపూర్ మైదానం,తులసివనం కాలనీలో 150 వాకర్లతో కలిసి దారాలను తొలగించారు. వీటి వాడకం చట్ట విరుద్ధమని, కొన్నా, వినియోగించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రజలకు అవగాహన కల్పించారు.పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలోని మైత్రి గ్రౌండ్,సాకి చెరువు, ప్రభుత్వ ఆసుపత్రి తదితర ప్రాంతాల్లో స్థానికులతో కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు.కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓఆర్ఆర్ రేడియల్ రోడ్డు, ఓజోన్ హైట్స్ గ్రౌండ్ తదితర ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. ఐడిఏ బొల్లారం పోలీస్ స్టేషన్ల పరిధిలోని రోడ్లపై ఉన్న గాజు నూలును తొలగించారు.ప్రాణాంతక పతంగి నూలు తయారీ, విక్రయించినా, నిల్వ ఉంచినా లేదా వినియోగించినా చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.ఎక్కడైనా చైనా మాంజా అమ్మకాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే డయల్ 100కి లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని పోలీసులు ప్రజలను కోరారు. క్కడైనా మాంజా వేలాడుతూ కనిపిస్తే జాగ్రత్తగా దాన్ని తొలగించి డిస్పోజ్ చేయాలని పోలీసులు ప్రజలకు సూచించారు.

## రవాణా, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో...

## డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం




**పరిగి, జనవరి 31 (ప్రజాజ్యోతి) :** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రవాణా శాఖ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఛత్రాజీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో స్కూల్ బస్, మాక్సీ క్యాబ్, ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పరిగి డీఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పని సరిగా పాటించాలని సూచించారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం డ్రైవర్ల బాధ్యత అని అన్నారు. ఛత్రాజీ హాస్పిటల్‌లో నెల రోజుల పాటు ఉచితంగా నిర్వహిస్తున్న ఈ కంటి వైద్య శిబిరాన్ని డ్రైవర్లు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ వీరేంద్ర నాయక్ మాట్లాడుతూ, "సర్వేంద్రియానాం నయనం ప్రధానం" అని తెలుపుతూ డ్రైవర్లు తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రజలందరి బాధ్యత అని గుర్తుచేశారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా వివిధ కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా డ్రైవర్లు, ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పరిగి సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ మోహన్ కృష్ణ, పోలీస్ సిబ్బంది తో పాటు ఛత్రాజీ హాస్పిటల్ ఎండీ డాక్టర్ సారా రాజేందర్‌తో పాటు రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.



## న్యూ బోయినపల్లిలో ఘనంగా గౌసుద్దీన్ పదవి విరమణ కార్యక్రమం





**బోయినపల్లి, జనవరి 31 (ప్రజా జ్యోతి):** న్యూ బోయినపల్లి ప్రభుత్వ బాలుర ప్రాథమిక ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు గౌసుద్దీన్ పదవి విరమణ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై గౌసుద్దీన్‌కు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది వారి జీవితాలకు బంగారు బాటలు వేసే ఉపాధ్యాయుల సేవలు చిరస్మరణీయమని అన్నారు. విద్యారంగానికి గౌసుద్దీన్ అందించిన సేవలు ప్రశంసనీయం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం మంజూల, ఉపాధ్యాయులు చాముండేశ్వరి, స్థానికులు షకీబ్ హుస్సేన్, టెంట్ రాజు, మధు, నర్సింహా, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మేడా ఆశీర్వాదంకి ఘన సన్మానం

**– ఉద్యోగ విరమణ సందర్భంగా అభినందించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే**





**బోయిన్ పల్లి, జనవరి 31 (ప్రజా జ్యోతి) :** బోయిన్ పల్లి బాపూజీ నగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మేడా ఆశీర్వాదం శనివారం ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయులు, విద్యార్థినీ–విద్యార్థుల సమక్షంలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, విద్యారంగంలో మేడా ఆశీర్వాదం గత 38 సంవత్సరాలుగా అంకితభావంతో అందించిన సేవలు అనన్యసాధారణమని కొనియాడారు. విద్యార్థుల భవిష్యత్తును మలిచే ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమని పేర్కొంటూ, వారి శేష జీవితం ఆరోగ్యం, ఆనందంతో సంతోషంగా గడవాలని మనసారా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంకి రవీందర్, సంజీవ్, ఉపాధ్యాయ సంఘం నాయకులు షడ్రక్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విప్రో ఎర్తియన్ జాతీయ అవార్డు గెలుచుకున్న పారమిత విద్యార్థులు

కరీంనగర్ బ్యూరో,జనవరి 31 (ప్రజాజ్యోతి ) నగరంలోని పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు మిహా ముబారక్, సాన్విక, అధితి, అమోఘ సాయి, జయకృష్ణ తమ గైడ్ టీచర్ లలిత్ మోహన్ సాహు మార్గదర్శక




త్వంలో రూపొందించిన వ్యర్థాల నిర్వహణ ప్రాజెక్ట్‌కు విప్రో ఎర్తియన్ జాతీయ అవార్డు–2025 లభించింది. బెంగళూరులో జరిగిన కార్యక్రమంలో అవార్డు, ట్రోఫీ, సర్టిఫికెట్లు అందజేయగా, పాఠశాలకు రూ.50 వేల నగదు బహుమతి కూడా లభించింది. దేశవ్యాప్తంగా ఎంపికైన 25 జట్లలో తెలంగాణ నుంచి ఎంపికైన ఏకైక జట్టు పారమిత పాఠశాల కావడం విశేషం. విద్యార్థుల విజయాన్ని పాఠశాల యాజమాన్యం అభినందించింది.

## టీఎన్జీవోల ఆధ్వర్యంలో గడ్డం సుధాకర్ జన్మదిన వేడుకలు

కరీంనగర్ బ్యూరో, జనవరి 31 (ప్రజాజ్యోతి) కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గడ్డం సుధాకర్ జన్మదిన వేడుకలను టీఎన్జీవోల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఏవో గడ్డం సుధాకర్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని



ఆకాంక్షించారు. జిల్లా ఉద్యోగులందరికీ సమర్థవంతంగా సేవలందిస్తూ పరిపాలనలో ప్రత్యేక గుర్తింపు పొందారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో భాగంగా టీఎన్జీవోలు ముద్రించిన డైరీలను రెవెన్యూ ఉద్యోగులకు అందజేశారు. కార్యక్రమంలో దారం శ్రీనివాస్ రెడ్డి, సంఘ్యం లక్ష్మణరావు, ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హరేమేందర్ సింగ్, విజయ్ మాధవి, రాజేష్ భరద్వాజ్, కమలాకర్, హస్గర్, శ్రీనివాస్ రెడ్డి, రాజమల్లయ్య, పత్యం శ్రీనివాస్, జగన్ గౌడ్, తిరుమల్ రావు, రాజేశ్వరరావు, మల్కా రాజు, బషీరు, లచ్చన్న, శంకర్ నారాయణ, సాయి బాలాజీ, కిషన్‌లతో పాటు పలువురు రెవెన్యూ ఉద్యోగులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## గూడెం గ్రామంలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ముస్తాబాద్, జనవరి 31( ప్రజా జ్యోతి ): గూడెం గ్రామంలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులను నలుగురు లబ్దిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించడం వల్ల వారి కుటుంబాలకు ఉపయోగకరంగా ఉంటుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బాలయ్య, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎల్ల



గౌడ్, వార్డు సభ్యులు బందెల పరుశురాం, గంగదారి రమేష్, ఏఎంసీ డైరెక్టర్ శంకర్, శ్రీనివాస్, తిరుపతి, విష్ణు, సుందరయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన గ్రామ శాఖ నాయకులను గ్రామస్తులు అభినందించారు.

## విశ్వతేజ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

చొప్పదండి, జనవరి 31 (ప్రజా జ్యోతి): చొప్పదండి మండలం కాట్నపల్లి గ్రామంలో లింగంపెల్లి విశ్వతేజ స్మారక క్రికెట్ టోర్నమెంట్ వారి కుటుంబ సభ్యుల,బంధు మిత్రుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు



ఇప్ప శ్రీనివాస్ రెడ్డి శనివారం ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో కాట్నపెల్లి గ్రామ సర్పంచ్ గన్ను శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ గన్ను నరేందర్ రెడ్డి, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ను బూచిగా చూపిస్తూ బీఆర్ఎస్ నేతల రాజకీయాలు




కరీంనగర్ టౌన్, జనవరి, 31( ప్రజాజ్యోతి) రాజకీయ ఇబ్బందులు వచ్చిన ప్రతిసారి చంద్రబాబు నాయుడిని బూచిగా చూపిస్తూ తెలంగాణ ప్రజలను మోసం చేయాలని బీఆర్ఎస్ నేతలు ప్రయత్నిస్తున్నారని టీడీపీ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు వంచ శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో అనవసర ఆరోపణలు చేస్తున్నారని, గత పదేళ్ల పాలనలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా రైతులను మోసం చేసిన పార్టీకి నైతిక హక్కు లేదన్నారు. కుటుంబ పాలనతో రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి ఇప్పుడు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటించడం మనందరి బాధ్యత..

ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలి..
జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, జనవరి 31 (ప్రజాజ్యోతి) ట్రాఫిక్ నిబంధనలు పాటించడం మనందరి గురుతరమైన బాధ్యత అని భారం అనుకోవద్దని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. వాహనదారులతో పాటు ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రయాణం సాగించాలని సూచించారు. సురక్షితమైన ప్రయాణం ద్వారా మన కుటుంబంతోపాటు ఇతరుల కుటుంబాలకు నష్టం కలగకుండా చూసుకోవాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. శనివారం తిమ్మాపూర్ లోని ఆర్టిఏ కార్యాలయంలోని జువ్వాడి చొక్కా రావు (సారధి) చిల్డ్రన్స్ అవేర్నెస్ పార్క్ ఆడిటోరియంలో జరిగిన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం ముగింపు సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాహనదారుల అజాగ్రత్త నిర్లక్ష్యం వల్ల రోడ్డు ప్రమాదాలు అత్యధికంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. ఎవరికివారు తమ బాధ్యతగా భావిస్తూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఎక్కడా వాటిని బ్రేక్ చేయవద్దని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఆయా పాఠశాలల విద్యార్థులు తల్లిదండ్రులు చుట్టుపక్కల వారికి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించాలని తెలిపారు. తిమ్మాపూర్ సారధి చిల్డ్రన్స్ అవేర్నెస్ పార్క్





లో ఇప్పటివరకు దాదాపు 22,000 మంది విద్యార్థులు ట్రాఫిక్ నియమ నిబంధనలు తెలుసుకున్నారని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలోని పాఠశాలల విద్యార్థులు తిమ్మాపూర్ చిల్డ్రన్స్ అవేర్నెస్ పార్క్ ను సందర్శించి రూల్స్ పై శిక్షణ పొందాలని సూచించారు. అడిషనల్ డిసిపి వెంకట రమణ ట్రాఫిక్ రూల్స్ పాటించడం వల్ల రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నియంత్రించవచ్చన్నారు. అతివేగము నిర్లక్ష్యం అజాగ్రత్త తో నడపడం వల్ల ప్రమాదాలు అధికంగా చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. పోలీస్ శాఖ ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతోనే పూర్తిగా రోడ్డు ప్రమాదాలు నియంత్రించవచ్చన్నారు. ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, డిటిఓ శ్రీకాంత్ చక్రవర్తి మాట్లాడుతూ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా నెలరోజులపాటు జిల్లాలో ట్రాఫిక్ నియమ నిబంధనలపై వివిధ కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించామని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని చెప్పారు. పోలీస్ శాఖ ఆర్ అండ్ బి శాఖ వైద్యశాఖ వివిధ శాఖలతో కలిసి ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. నెలలో ఒకరోజు ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన తరగతులు నిర్వహించాలని ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ సూచించారు. రోడ్ సేఫ్టీ ట్రాఫిక్ అవేర్నెస్ లో భాగంగా నిర్వహించిన క్విజ్ రంగోలి పోటీల్లో ప్రథమ చూపిన పలు పాఠశాలల విద్యార్థులకు మహిళలకు బహుమతులు ప్రశంసా పత్రాలు జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ డిటిఓ శ్రీకాంత్ చక్రవర్తి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ ఆర్ అండ్ ఈ ఈ నరసింహ చారి ఎంవీఐ రవికుమార్ తిమ్మాపూర్ సిఐ సదన్ కుమార్ ఏఎంవీఐ లు స్రవంతి, హరిత చిల్డ్రన్స్ అవేర్నెస్ పార్క్ ఇన్స్ట్రక్టర్ హారిక తో పాటు పలువురు అధికారులు ఆర్టిఏ పోలీస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారహోరు.

వేములవాడ, జనవరి, 31:(ప్రజాజ్యోతి). వేములవాడ పట్టణం లో28వార్డ్ లలో నిన్నటి తో నామినేషన్ల పర్వం పూర్తి అవడం తో అభ్యర్థులు, ప్రచారం, మొదలు పెట్టారు. వేములవాడ,మున్సిపల్ఎన్నికల్లో ప్రచార వేడి రోజురోజుకూ పెరుగుతోంది.నామినేషన్ల,ప్రక్రియ ముగియడంతో అభ్యర్థులు ఎత్తుకు పైఎత్తులు వేస్తూతమప్రయత్నాలనుమరింత ముమ్మరం చేశారు. ఓటర్లను ఆకర్షించేందుకు గడపగడపకు ప్రచారంనిర్వహిస్తూ వ్యూహాత్మకంగాముందుకుసాగుతున్నారు... ప్రధాన రాజకీయ పార్టీలు, కాంగ్రెస్,బీఆర్ఎస్,బీజేపీలు గెలు పేలక్ష్యంగాతీవ్రంగాశ్రమిస్తున్నయి. ప్రతివార్డులోబలమైనఅభ్యర్థులను నిలబెట్టి విజయంపై దృష్టి సారించాయి.... వేములవాడ,సిరిసిల్ల,మున్సిపాలిటీల్లో,కాంగ్రెస్జెం డాఎగరవేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా ఉన్న వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్అన్నివిధాలుగా కృషి చేస్తున్నారు పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూవిస్తృతప్రచారాన్నికొనసాగిస్తున్నారు.గతంలోమొదటి సారి, నామాల. ఉమా లక్ష్మి రాజం, బీజేపీ చైర్మన్ గాఉన్నారు,రెండవ సారి,తెరాస,చైర్మన్గా,రామతీర్థపు. మాధవి,రాజు,ఉన్నారు. మూడవ సారి,అధికార కాంగ్రెస్పార్టీ,చైర్మన్,పదవికైవసంచేసుకోవాలని దృఢ,నిశ్చయముగా,వేములవాడఎమ్మెల్యే,ప్రభుత్వ విప్, మరి యు కాంగ్రెస్, నాయకులు, కృషి



చేస్తున్నారు,ఆదిశగాప్రభుత్వవిప్, దిశ, నిర్దేశం చేయుచున్నారు... మరోవైపుబీఆర్ఎస్,నియోజక వర్గఇంచార్జి,చల్మెడ.లక్ష్మీనరసింహరావు కూడా మెజారిటీ స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి తనరాజకీయబలంచాటుకోవాలని విశ్వ ప్రయత్నాలుచేస్తున్నారు. పార్టీ కార్యకర్తలతో సమన్వయం చేస్తూ ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేశారు... ఇక బీజేపీ తరపున కరీంనగర్ ఎంపీ,బండి.సంజయ్‌నురంగంలో దింపి,వేములవాడ,మున్సిపాల్ టీపైకాషాయజెం డాఎగరవేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప. రామకృష్ణ తన బృందంతో కలిసి వ్యూహరచనలోనిమగ్నమయ్యారు.... ఏది ఏమైనా, ఈ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు రాబోయే సార్వత్రిక ఎన్నికలపై లపై ప్రభావం చూపే అవకాశముండటంతో అన్ని పార్టీలు విజయంపై దృష్టి కేంద్రీకరించాయి. దీంతో వేములవాడలో ఎన్నికల పోరు మరింత ఉత్కంఠభరితంగా మారింది

## విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికావద్దు.....

మానసిక వైద్యులు డాక్టర్ ప్రవీణ్ కుమార్

ఎల్లారెడ్డిపేట జనవరి 31( ప్రజా జ్యోతి ) ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశా లలో శనివారం రోజు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రముఖ మానసిక వైద్య నిపుణులు సైకియాట్రిస్టు డాక్టర్ ప్రవీణ్ కుమార్ విద్యార్థులకు మానసిక ఆరోగ్యపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల నేపథ్యంలో ఒత్తిడి ఆందోళనకు గురికా వద్దని భయంను వీడాలని ప్రతి రోజు శారీరక వ్యాయామం చేయడం వల్ల మానసిక ఒత్తిడినితగ్గుతుందని ధ్యానంతో పాటు శుభ్రత పాటించాలని ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా శ్రద్ధ వహించాలని మానసిక సమస్యలకు కారణాలు నివారణ మార్గాలపైన విశిష్టంగా వివరించారు .మానసిక సమస్యలతో బాధపడే వారు ప్రభుత్వ హెల్ప్ లైన్ నంబర్ కు 14416 నెంబర్ కు కాల్ చేసి ఉచితంగా సలహాలు సూచనలు పొందవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం పిఓ గజ్జల గంగాధర్ కళాశాల ఇన్చార్జి కే సత్యనారాయణ, అధ్యాపకులు వాసర వేణి పరశురాములు ,మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, బట్టు



కవిత ,నేరేటి విష్ణు ప్రసాద్, జాతుల శ్రీనివాస్ ,అనుముల రవిచంద్ర, వెల్దండ సౌమ్య ,గౌతమి ,బోధన ఇతరసిబ్బంది విమల్ కుమార్, సుల్తానా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చేపల కాలనీలో గోపుసతీమణి ప్రచారం

తిమ్మాపూర్ జనవరి 31 (ప్రజాజ్యోతి) కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల పరిధిలోని నగర పాలక సంస్థ 8వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గోపు మల్లారెడ్డి సతీమణి గోపు సరిత శనివారం చేపల కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆమె ఇంటింటి వెళ్లి ప్రజల మద్దతు కోరారు. సుదీర్ఘ కాలంగా రాజకీయాల్లో ఉంటూ గ్రామాభివృద్ధికి పాటుపడుతున్న తన భర్త గోపు మల్లారెడ్డిని కార్పొరేషన్ ఎన్నికల్లో గెలిపించాలని సరిత అభ్యర్థించారు. ఈ ప్రచారంలో గోపు సరితతోపాటు ముంజ స్వాతి, ఐతం లావణ్య తదితరులు పాల్గొన్నారు.



## గోపు మల్లారెడ్డికి అవకాశం ఇవ్వండి

అల్గునూరు ఓటర్లను కోరిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



తిమ్మాపూర్ జనవరి 31 ( ప్రజాజ్యోతి) కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని 8వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గోపు మల్లారెడ్డి కార్పొరేటర్ గా అవకాశం కల్పించాలని టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అల్గునూరు ఓటర్లను కోరారు. శనివారం అల్గునూరు లో ఆయన కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన గడప గడపకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం వినూత్న పథకాలు అమలు చేస్తున్నదని చెప్పారు.ఈ ఎన్నికల్లో కార్పొరేటర్ గా గోపు మల్లారెడ్డిని గెలిపిస్తే శీఘ్రగతిన డివిజన్ అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో 8వ డివిజన్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తమ్మనవేణి రమేశ్ యాదవ్, డివిజన్ మాజీ కార్పొరేటర్ సల్ల రవీందర్, పార్టీ నాయకులు కంది లక్ష్మి నారాయణరెడ్డి, చిందం కిష్టయ్య, కంది అశోక్ రెడ్డి, దాసం నాగేందర్, జాప రాఘవరెడ్డి, జాప మల్లారెడ్డి,మామిడి నరేందర్ రెడ్డి, సింగం శ్రీనివాస్, ప్రశాంత్ గౌడ్, ముంజ స్వాతి–శ్రీకాంత్ గౌడ్, అట్ల అనిల్ కుమార్, తొర్తి అరవింద్, ఐతం మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాజ్యోతి క్యాలెండర్ ఆవిష్కరణ

తిమ్మాపూర్ జనవరి 31 (ప్రజాజ్యోతి) కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రిపోర్టర్ కొంపల్లి శాంతికుమార్ ప్రజా జ్యోతి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ప్రజాదారణలో ముందున్న న్యూస్ పేపర్ ప్రజాజ్యోతి అని తెలిపారు ప్రజలకు న్యూస్ ను అందించడంలో ముందున్నటువంటి ప్రజా జ్యోతిని ప్రజలు ఆదరిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో మహాత్మా నగర్ గ్రామపంచాయతీ వార్డు మెంబర్ నేదునూరి గంగరాజాం, కొంపెల్లి వేణు, కోదాటి రవిచంద్ర, చెట్టి వివేక్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలి

చొప్పదండి, జనవరి 31 ( ప్రజా జ్యోతి): మునిసిపాలిటీ ఎన్నికలకు సంబంధించి చొప్పదండి పట్టణంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉందని, అందరూ ఎన్నికల మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని ఎస్ఐ ఎన్. నరేష్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.డబ్బు, మద్యం, బహుమతులు పంపిణీ చేయడం, స్వీకరించడం, ఓటర్లను ప్రభావితం చేయడానికి ఏవైనా ప్రేరేపణలు చేయడం ఎన్నికల చట్టాల ప్రకారం తీవ్రమైన నేరాలని అన్నారు. వాటికి పాల్పడిన వారిపై




కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజల శాంతిభద్రతలకు, ఎన్నికల నిర్వహణకు భంగం కలిగించే ఏ ప్రయత్నమైన చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు.ఎవరైనా బెల్టుషాపులు నడిపిన, మాదక ద్రవ్యాలు వినియోగించిన, అమ్మిన, అసాంఘిక కార్యకలాపాలు చేసిన వారిపై చర్యలు ఉంటాయన్నారు.అభ్యర్థులు గాని, వారి అనుచరులు ఎవరైనా సోషల్ మీడియా, వాట్సాప్ వంటి మాధ్యమాలలో వ్యక్తిగత దూషణలు చేసిన, ప్రజా శాంతికి భంగం కలింగించేలా పోస్ట్ లు పెట్టినా అతనితో పాటు గ్రూప్ అడ్మిన్ లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అభ్యర్థులు ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ర్యాలీలు, ఊరేగింపులు తీయటం, ప్రచార వాహనాలు, స్పీకర్లు వినియోగించటం ఎన్నికల నిబంధనల ఉల్లంఘన కిందకి వస్తుందని, ముందస్తు అనుమతి తప్పనిసరి అని తెలిపారు.

## ముస్తాబాద్‌లో రెండు రోజుల పాటు కాంప్లెక్స్ సమావేశాలు


ముస్తాబాద్, జనవరి 31 ( ప్రజా జ్యోతి ): ముస్తాబాద్ మండల కేంద్రంలో మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు రెండు రోజుల పాటు కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించడం జరిగిందని మండల విద్యాధికారి నిమ్మరాజి రెడ్డి తెలిపారు.
ఈ సమావేశాలలో ఎఫ్ఎల్ఎస్ ( ఎఫ్ ఎల్ ఎస్ ) విధానంపై సులువు పద్ధతిలో బోధన చేయడం, మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా విద్యాబోధనలో తీసుకోవాల్సిన మార్పులు, ఎఫ్ఎల్ఎస్



మాక్ టెస్టులు, వాటి ఫలితాల విశ్లేషణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. విద్యార్థుల అభ్యాస ఫలితాలు మెరుగుపడేలా ఉపాధ్యాయులు తీసుకోవాల్సిన చర్యలపై స్పష్టమైన అవగాహన కల్పించారు.ఈ సమావేశాలకు ఆర్పీలుగా రాజేశం, శివ శంకర్, రాజేందర్, శ్రీనివాసులు వ్యవహరించి ఉపాధ్యాయులకు శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

## తాటి చెట్టు నుంచి జారి పడి గీత కార్మికుడు గాయాలు

శంకరపట్నం, జనవరి 31 (ప్రజా జ్యోతి): కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం ఆముదాలపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు బొడిగె రవీందర్ తాటి చెట్టు ఎక్కుతున్న సమయంలో ప్రమాదవశాత్తు జారి కిందపడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఘటనను గమనించిన తోటి కార్మికులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి, ఆయనను చికిత్స నిమిత్తం జమ్మికుంటలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.



# ప్రజా సమస్యల కోసం పోరాడిన వ్యక్తి కృష్ణారెడ్డి

- ఎమ్మెల్సీ తాత మధు




**కారేపల్లి, జనవరి 31, ప్రజా జ్యోతి :** ప్రజా సమస్యల కోసం అనునిత్యం పోరాటం చేసిన గొప్ప నాయకుడు దాచేపల్లి కృష్ణారెడ్డి అకాల మరణం బాధాకరమని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధు సూదన్ అన్నారు. సింగరేణి మండల పరిధిలోని గాదేపాడు గ్రామంలో శనివారం దాచేపల్లి కృష్ణారెడ్డి సంతాప సభ నిర్వహించారు. ఈ సభకు ఆయన హాజరై మాట్లాడుతూ ఈ ప్రాంత పరిసర గ్రామాల ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా నేనున్నా అంటూ పార్టీలకు అతీతంగా పేదల పక్షాన పెద్దదిక్కుగా వ్యవహరించే కృష్ణారెడ్డి గుండెపోటుతో మృతి చెందడం విచారకరమన్నారు. అందరితో కలుపుగోలుగా ఉండే కృష్ణారెడ్డి మన మధ్యలో లేకపోవడం తీరని లోటన్నారు. అంతకుముందు దాచేపల్లి కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి, వైరా నియోజకవర్గ నాయకుడు లకావత్ గిరిబాబు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ జడ్పీటీసిలు ఉన్నం వీరేందర్, వాంకుడోత్ జగన్, వివిధ పార్టీల నాయకులు నున్న నాగేశ్వరరావు, సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు పి.సోమయ్య, మాజీ ఎంపీపీ బానోత్ దేవులా నాయక్, ముత్యాల వెంకట అప్పారావు, కొండబోయిన నాగేశ్వరరావు, కే.నరేంద్ర, కోటి అప్పారావు, అడ్డగోడ ఐలయ్య, దారావత్ మంగీలాల్, హనుమకొండ రమేష్, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, అభిమానులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన సర్పంచి బాబురావు



**కారేపల్లి, జనవరి 31, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం పాత కమలాపురం గ్రామపంచాయతీ లోని బోటి తండా గ్రామంలో ఉపాధి హామీ పనులను సర్పంచ్ తేజవత్ బాబురావు, ఉప సర్పంచ్ స్వాతి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతికూలికి ఉపాధి లభించేలా చర్యలు తీసుకుంటాము. రైతులకు ఉపయోగపడేలా పనులు చేపట్టాలని రైతు కూలీలు పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూలీలందరూ అధిక మొత్తంలో చెరువు పనిలో పాల్గొని ప్రభుత్వం కొలతల ప్రకారం పనిచేసినట్లైతే అధిక మొత్తంలో కూలి పొందుతారని గ్రామంలో కూలీలందరూ వంద రోజుల పని దినాలు వినియోగించుకోవాలని, అలాగే కూలి ప్రదేశంలో ఫస్ట్ ఎయిడ్ ఏర్పాటు చేయాలని, ఫీల్డ్ అసిస్టెంట్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో తేజవా శ్రీనివాస్, కొర్ర నాగేశ్వరరావు, బాదావత్ లక్ష్మణ్, మాజీ ఉపసర్పంచ్ సపవట్ రమేష్, మీట్య కిరణ్,మంగ్యా,ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

## యడవల్లి ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల మంజూరు

- ప్రజల అభివృద్ధికి మరో కీలక అడుగు
- భట్టి విక్రమార్కకి యడవల్లి గ్రామం ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు
- యడవల్లి ఎస్సీ కాలనీకి సీసీరోడ్ల వెలుగు



**ముదిగొండ జనవరి 31(ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు కందిమల్ల వీరబాబు నాయకత్వంలో యడవల్లి గ్రామానికి ఎస్సీ సబ్ ప్లాన్ కింద 68 లక్షల రూపాయలు సాంక్షన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చెరుకుపల్లి రాంబాబు, గ్రామ శాఖ అధ్యక్షుడు దొంతగాని కాశయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతగాని నాగరాజు,నిశాన్సెల్ అధ్యక్షుడు గుంజులూరు వీరయ్య,మాజీ సొసైటీ డైరెక్టర్ చెరుకుపల్లి నాగయ్య,చింత గాలయ్య, ఎస్సీ కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఇరుముడి మహోత్సవం

- అమ్మ శరణం తిరుపతమ్మ శరణం అంటూ ఇరుముడి మహోత్సవం




**నేలకొండపల్లి, జనవరి 31 ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలోని నాచేపల్లి గ్రామంలో శనివారం తిరుపతమ్మ, గోపయ్య స్వామి మాల ధారణ స్వాములు, ఇరుముడి కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురు స్వామి నెహ్రు గురుస్వామి, గిరి గురుస్వామి, ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమం ను నిర్వహించారు. 41 రోజులపాటు నీయమ్మ నిష్ఠలతో ప్రత్యేక పూజలు చేసి దీక్షను పూర్తి చేశారు. అమ్మవారి సన్నిధి పెనుగంచిప్రోలు బయలుదేరారు. ఈ సందర్భంగా భక్తులు, ఆటపాటలకు సందడి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధరావత్ మౌనిక, ( నాగేశ్వరరావు) బానోత్ నెహ్రూ స్వామి, నరేష్ స్వామి, నాగేశ్వరరావు, భార్గవ్, నాగరాజు, బజార్, మహేష్, పుల్లయ్య, నగేష్, మహేష్, శేఖర్, గోపి, అంజి, వినోద్, శివ, గణేష్, సైదులు,సాయి, తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుడికి సన్మానం



**టేకులపల్లి,జనవరి31,ప్రజాజ్యోతి:** మండలలోని కొప్పురాయి గ్రామపంచా యతీ లక్ష్మీపురం గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న సుందరయ్య (సుందర్)శనివారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా పాఠశాలలో తెలంగాణ ప్రోగ్రాం టీచర్స్ ఫెడరేషన్( టిపిటిఎఫ్) ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఉపాధ్యాయుడు సుందరయ్యను శాలువ, పులామాలతో సత్కరించారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ మాట్లాడుతూ ప్రగతిశీల భావాలు,జానపద కళా నైపుణ్యం,సంగీత నైపుణ్యం కలిగి అనేకమంది విద్యార్థినీ విద్యార్థులకు సులభంగా,సరళంగా పాఠ్యాంశాలు అర్థమయ్యేటట్లు బోధించి, బోధనేతర విషయాలలో విద్యార్థులకు చక్కటి శిక్షణలు ఇచ్చి అనేకమందిని ప్రయోజకుల్ని చేసి వారందరి హృదయాలను గెలుచుకున్న ఆదర్శ ఉపాధ్యాయుడు సుందర్ అని కొనియాడారు.వీరు ఒక మంచి కళాకారునిగా ఉపాధ్యాయ లోకంలో మన్ననలు పొందారన్నారు.టిపిటిఎఫ్ జిల్లా సాంస్కృతిక విభాగానికి కన్వీనర్ గా పనిచేస్తూ సంఘంలో వారు ఉపాధ్యాయులకు అనేక సేవలు అందించారని అన్నారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు బానోత్ రామరాజు, ప్రధాన కార్యదర్శి పూనెం సమ్మయ్య,జిల్లా కౌన్సిలర్ వాసం భాస్కరరావు, మండల ఉపాధ్యక్షులు పూనెం నాగేశ్వరరావు, మండల నాయకులు జి.రాంబాబు ఉపాధ్యాయులు, శంకర్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అచ్చన లాలయ్య ఆదర్శ కమ్యూనిస్టు - భాగం



**ఖమ్మం వైరా: జనవరి 31 ప్రజా జ్యోతి** అచ్చన లాలయ్య ఆదర్శ కమ్యూనిస్ట్ అని, నమ్మిన సిద్ధాంతం కోసం తుది వరకు రికార్స్ గా నిలబడ్డ నాయకుడని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. సీనియర్ నాయకులు అమరజీవి అచ్చన లాలయ్య జీవితం నిబద్ధత, నిజాయితి, నిబద్ధత కలిగిన ఆదర్శ కమ్యూనిస్టు అని, హేమంతరావు కొనియాడారు. శనివారం పెద్దమునగల గ్రామంలో తలారి కృష్ణ అధ్యక్షతన జరిగిన లాలయ్య ఐదవ వర్ధంతి సభలో పాల్గొని మాట్లాడుతూ, కొనిజర్ల మండలంలో పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన ఉత్తమ కమ్యూనిస్టుగా ప్రజా పోరాటంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా వెనకడుగు వేయని ధైర్యశాలి అని ఆయన ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేశారు. ఈనెల 18న ఖమ్మంలో జరిగిన సిపిఐ వందేళ్ళ ఉత్సవాల బహిరంగ సభ కమ్యూనిస్టులు లేరని చెప్పుకునే వాళ్లకు సమాధానంగా నిలిచిందని అన్నారు. ఆ ఉత్సవాల స్ఫూర్తితో భవిష్యత్తులో కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ కామ్రేడ్ లాలయ్యతో సుదీర్ఘకాలం కలసి పనిచేసిన ఉద్యమ సంబంధం ఉన్నదని తెలిపారు. రైతు సంఘములో జిల్లా నాయకులుగా రైతుల సమస్యల కోసం పోరాటం చేసామని గుర్తు చేశారు. అమరుల ఆశయాలను సాధించటం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యర్రా బాబు, తాటి వెంకటేశ్వర్లు, ఏపూరి లతా దేవి, పోటు కళావతి, మండల కార్యదర్శి గడల భాస్కరరావు, జిల్లా సమితి సభ్యులు పాపగంటి సుదర్శన్, మనీగ కోటేశ్వరరావు, పెద్ద మునగాల ఉప సర్పంచ్ సుంకర రాధాకృష్ణ, పిట్టల రాంబాబు, తలారి పాపయ్య, తుప్పతీ ముత్తయ్య, అచ్చన శ్రీను, ఏపూరి భాస్కరరావు, దాసరి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు

# కల్లూరు మున్సిపల్ చైర్మన్ పీఠం కైవసం ఏ పార్టీదో

- ప్రధాన పార్టీల అభ్యర్థుల పై కొనసాగిన సర్వేలు - నాయకుల అంతర్గత సమావేశాలు నిర్వహణ
- ఆశావాహులకు బి, ఫామ్ గండం, ఫలితాలు తారుమారయ్యే అవకాశం




**కల్లూరు, జనవరి 31: ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ఒకటి సత్తుపల్లి మున్సిపాలిటీ కాగా రెండవది మేజర్ గ్రామపంచాయతీ నుంచి నూతన మున్సిపాలిటీగా 20 వార్డులతో 18,886 ఓటర్లు లతో ఏర్పడిన కల్లూరు మున్సిపాలిటీ లో ప్రధాన పార్టీల నుండి "బి" ఫామ్ ఆశించిన అందుకోలేక నిరాశతో బరిలో ఉండాలో? లేక కిట్టు అవ్వాలో నైరస్యంలో అభ్యర్థిలు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ఖరారు కాకముందే అభ్యర్థుల పై పార్టీలు వారీగా మూడు దఫాలుగా సర్వే నిర్వహణ. నాయకులు వరస అంతర్గత సమావేశాలతో నిర్వహణ ఇచ్చారు. జరకనున్న ఎన్నికలలో ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా నాయకుల తలకెత్తుకుని శుక్రవారం నామినేషన్ ప్రక్రియ పూర్తి పూర్తి చేశారు. తదుపరి కార్య చరణ సాగుతున్న వేళ మున్సిపాలిటీ వార్డుల ప్రజల సర్వేలో ఏ పార్టీ విజయకేతనం ఎగరవేస్తుందో చూడాలి అంటున్న ప్రజలు. జరిగిన సర్వేలు ఫలితం ఆధారంగా విజయం సాధించే అభ్యర్థులేనా పార్టీకి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందా? ఫలితాలు తారుమారా? అభ్యర్థుల ఎంపికలో నిర్లక్ష్యం వహిస్తున్నాయా? ప్రత్యాయనం లేదా అంటున్న మున్సిపాలిటీ ప్రజల ఇష్టాగోష్టి చర్చలు కొనసాగుతున్నాయి. బరిలో విజయం తమదే అంటూ ప్రచారంలో నిమగ్నమైన అభ్యర్థులు. సరైన అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న నాయకులు కార్యకర్తలు. ప్రతి వార్డు గెలుపు ముఖ్యమే. రెబల్స్ విషయంలో సమన్వయం చేసుకోవాలి అంటూ నాయకులు కు సూచనలు చేస్తూ. అభిమాన అభ్యర్థి పై సోషల్ మీడియా గ్రూపులో హల్ చల్ నాయకులు ప్రత్యేక దృష్టితో పార్టీలు బలహీనంగా ఉన్న వార్డులపై ఇన్చార్జులు, అభ్యర్థులు, కార్యకర్తలు మధ్య అంతరాలు లేకుండా సమన్వయం పరచాలని విరివిగా చర్చలు సాగుతున్నాయి.

# పదవీ విరమణ పొందిన జిఎం(ఫైనాన్స్)కు ఆత్మీయ సన్మానం




**కొత్తగూడెం సింగరేణి, జనవరి 31 - ప్రజాజ్యోతి:** పదవీ విరమణ పొందుతున్న సంధర్భముగా సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) ఎం.సుబ్బారావును శనివారము నాడు సింగరేణి ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ లో ఐడపిఎం డిపార్ట్మెంట్ ఆధ్వర్యం లో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరక్టర్(పిడపి) కే.వెంకటేశ్వర్లు, డైరక్టర్ (ఈడఎం) ఎం.తిరుమల రావు, జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) ఎం.సుబ్బారావును పుష్పగుచ్చాన్ని అందజేసి శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా డైరక్టర్లు మాట్లాడుతూ... సుమారు 37 సంవత్సరాల సుధీర్ఘ సర్వీసులో శ్రీ ఎం.సుబ్బారావు గారు సింగరేణి సంస్థ లో పలు పదవుల్లో వారు క్రమ శిక్షణ తో, అంకిత భావముతో విధులు నిర్వహించి స్నేహపూర్వకంగా అందరి మన్ననలు పొందారని, ఫైనాన్స్ విభాగం లో తనదైన శైలిలో ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని తెలుపుతూ వారు చేసిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. పదవీ విరమణ అనంతరం వారి శేషజీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమములో జిఎం(సిపిపి) ఏ.మనోహర్, జిఎం(క్వాలిటి) ఏ.రవి కుమార్, జిఎం(సేఫ్టీ) కే. సాయిబాబు, జిఎం(పర్సనల్) ఐఆర్డపిఎం కవితా నాయుడు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ డ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, జిఎం(పర్సనల్) ఈఈ డ ఆర్సి ఏ.జి.ఎం.మురళీధర రావు, జిఎం(ఎంఎస్) బొజ్జ రవి, జిఎం(సిహెచ్పి) పి.ఎలిషా, జిఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, జిఎం(ఐడపిఎం) సిహెచ్.శ్రీహరి, జిఎం(ట్రాన్స్పోర్ట్) ఎం.రామనాథం, జిఎం(ఈడఎం) పి.మురళీ కృష్ణ, జిఎం(స్టోర్స్) కే.ప్రసాద రావు, జిఎం(పిడపి) జి.దేవేందర్, జిఎం(సోలార్) బి.సీతారామం, హెచ్ఓడి(విజిలెన్స్) పి.రాజీవ్ కుమార్, ఇతర జిఎం లు, అధికారులు పాల్గొన్నారు.

# యాప్‌లోనే యూరియాను కొనుగోలు చేయాలి




**ఇల్లందు, జనవరి 31, ప్రజాజ్యోతి:** ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా యాప్ లోనే యూరియాను కొనుగోలు చేయాలని డిఏఓ వి బాబురావు సూచించారు. శనివారం ఇల్లందు పట్టణంలోని మన గ్రోమోర్ ఎరువుల గోడౌన్లతో పాటు పలు ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ, ప్రైవేటు ఎరువుల దుకాణాలలో నైనా ఎరువులను కొనుగోలు చేయాలంటే యాప్ ద్వారానే సాధ్యమవుతుందన్నారు. సెల్ ఫోన్ లలో యాప్ ను డౌన్లోడ్ చేసుకొని రైతులు యూరియాను బుక్ చేసుకోవచ్చని, కేవలం 24 గంటల్లోపు యూరియాను తీసుకువెళ్లాలని లేనియెడల బుకింగ్ ఐడి పోతుందని తెలిపారు. రైతులు ఎవరి సెల్ ఫోన్ ద్వారానైనా యూరియాను బుక్ చేసుకోవచ్చని సూచించారు. రైతులకు యాప్ అవగాహన కలిగేంతవరకు వ్యవసాయ శాఖ అధికారులతో పాటు ప్రతి షాపులో వాలంటీర్లను అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా వ్యవసాయ శాఖ యూరియా కోసం ఈ యాప్ ను తీసుకురావడం జరిగిందన్నారు. యూరియా కట్టలు అందుబాటులో ఉన్నప్పుడే యాప్ ద్వారా రైతులు బుక్ చేసుకొని వెంటనే తీసుకు వెళ్ళవచ్చని కోరారు. రైతులకు వ్యవసాయ పనుల నిమిత్తం ఆలస్యం జరగకుండా ఉండేందుకే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ ఉన్నతాధికారులు ఈ యాప్ ను వినియోగంలోకి తీసుకురావడం జరిగిందని, రాష్ట్రంలోని 10 జిల్లాలలో ఈ యాప్ ద్వారా యూరియాను బుక్ చేసుకునే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈరోజు నుండి జిల్లా వ్యాప్తంగా ఈ యాప్ అందుబాటులో ఉంటుందని, రైతులకు ఏమైనా సందేహాలు ఉంటే వ్యవసాయ శాఖ అధికారులు సంప్రదించాలని కోరారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యంఏఓ పి సతీష్, ఏఈఓ సుమన్, సిబ్బంది, ఎరువుల దుకాణాల నిర్వహకులు పాల్గొన్నారు.

# కారు ఆటో ఢీకొని ఒక యువకుడు మృతి

- ముగ్గురికి తీవ్ర గాయాలు - దైవ దర్శనానికి వెళ్లి వస్తూ అనంత లోకానికి



**పాల్వంచ: జనవరి 31: ప్రజా జ్యోతి** కారు ఆటో ఢీకొన్న సంఘటనలో ఒక యువకుడు మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం పాల్వంచలో జరిగింది, అప్పటి వరకు ఎంతో ఆనందంగా కలసి భద్రాచలం శ్రీ రామచంద్ర స్వామి ఆలయంకి వెళ్లి స్వామి వారిని దర్శనం చేసుకొని ఆటోలో తిరిగి వెళుతుండగా మృత్యువు వెంటాడింది...ఎదురు గా వెళ్తున్న కారును తప్పించ పోయి ఆటో పల్టీ కొట్టడంతో ఓ విద్యార్థి అక్కడిక్కడే మృతి చెందాడు.. మరో ముగ్గురికి గాయ్యాలయ్యాయి.. ఈ సంఘటన కు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ లోని చింతల్ లోని గౌతమ్ డిగ్రీ కళాశాల లో చదువుకుంటుంన్న 8 మంది విద్యార్థులు దైవ దర్శనం కోసం హైదరాబాద్ నుంచి పాల్వంచ సమీపంలోని కోడిపుంజుల వాగు లోని తోటి మిత్రుడు శ్రీనాథ్ ఇంటికి చేరుకున్నారు. అక్కడి నుంచి ఆటోలో భద్రాచలం వెళ్లి దర్శనం చేసుకొని ఎంతో సంతోషం తో తిరిగి వెళ్తుండగా మృత్యువు యువకుడిని కబలించింది... ఎదురుగ వెళ్తున్న కారు ను తప్పించ పోయి ఆటో పల్టీ కొట్టింది.. ఈ ప్రమాదంలో రోహిత్ పటేల్ అనే విద్యార్థి ఆటోలో నుంచి ఎగిరి కారు టైర్ కింద పడటంతో అక్కడి కక్కడే ప్రాణం విడిచాడు.మరో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా వారిని వెంటనే 108 ద్వారా చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ వైద్య శాలకు తరలించారు. వైద్యులు రోహిత్ పటేల్ మృతి చెందాడని తెలపడం తో తోటి విద్యార్థులు శోక సముద్రం లో మునిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేశారు. రోహిత్ పటేల్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వైద్యశాలకు తరలించారు, మృతి చెందిన రోహిత్ పటేల్తో పాటు గాయాలైన నలుగురు హైదరాబాద్ సమీప ప్రాంతాలకు చెందిన వారిగా ఉన్నారు, రోహిత్ పటేల్ మృతి చెందిన విషయాన్ని తోటి స్నేహితులు పటేల్ కుటుంబ సభ్యులకు విషయాన్ని తెలియజేశారు, ఈ మేరకు పట్టణ ఎస్ఐ నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## సిట్ నోటీసులపై కేసీఆర్ సమాలోచనలు

### కేటీఆర్, హరీష్‌రావులతో పాటు న్యాయనిపుణల సలహాలు
### సిట్ విచారణకు హాజరుపై తొలగని ప్రతిష్టంభన

గజ్వేల్,జనవరి31(ప్రజాజ్యోతి): ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ జారీ చేసిన నోటీసులపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.. నేతలు, న్యాయవాదులతో ఎర్రవల్లిలో సమాలోచనలు చేశారు. కేటీఆర్, హరీశ్‌రావు శుక్రవారం నుంచి ఎర్రవల్లిలోనే ఉన్నారు. ఆదివారం నాటి సిట్ విచారణ అంశంపై చర్చిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లిలో తాను ఉంటున్న ఇంటికే వచ్చి విచారించాలన్న కేసీఆర్ విజ్ఞప్తిని సిట్ తోసిపుచ్చిన విషయం తెలిసిందే. అక్కడకు రాలేమని చెబుతూ హైదరాబాద్‌లోనే విచారణకు హాజరు కావాలని స్పష్టం చేసింది. ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాద్ నందినగర్‌లోని నివాసంలో విచారణకు అందుబాటులో ఉండాలని పేర్కొంది. దీంతో ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్ హౌస్ వద్ద హడావుడి నెలకొంది. సిట్ నోటీసులపై మాజీ సీఎం కేసీఆర్ సమాలోచనలు జరుపుతున్నారు. నందినగర్ నివాసంలో సిట్ విచారణకు కేసీఆర్ హాజరవుతారా లేదా అన్న దానిపై సస్పెన్స్ కొనసాగుతుంది. ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో తనని విచారించవచ్చన్న విజ్ఞప్తిని తిరస్కరించి నందినగర్ కే రావాలని సిట్ అధికారులు అంటున్నారు. సిట్ నోటీసులపై న్యాయ నిపుణుల సలహా తీసుకున్న అనంతరం కేసీఆర్ తీసుకుబోయే నిర్ణయంపై ఉత్కంఠ చెలరేగుతుంది. .అయితే ఇప్పటికే మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, జగదీష్ రెడ్డిలతో గులబీ బాస్ కేసీఆర్ సమావేశం అయ్యారు. ఫామ్ హౌస్ లోనే కేటీఆర్, హరీష్ రావు, సంతోష్ రావులు ఉన్నారు. నేడు మరోసారి బిఆర్ఎస్ కీలక నేతలతో కెసిఆర్ సమావేశం సమావేశం అయ్యారు. మరోవైపు ఫామ్ హౌస్ లో బీఆర్ఎస్ పార్టీలో చేరికల ప్రోగ్రాం కొనసాగుతుంది. కేటీఆర్ సమక్షంలో నాగార్జున సాగర్ నియోజకవర్గ బీజేపీ, కాంగ్రెస్ నాయకులు పార్టీ కండువా కప్పుకోనున్నారు.

## మేడారం జాతరలో పోలీసుల పనితీరు భేష్

### అధునిక టెక్నాలజీతో సమర్థంగా విధులు
### రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి వెల్లడి

ములుగు,జనవరి31(ప్రజాజ్యోతి):
అదివాసీల సహకారంతో పోలీసులు జాతరలో ఉత్సాహంగా విధులు నిర్వహించారని రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. వనదేవతలను దర్శించుకున్న డీజీపీ.. కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానించిన సీసీ పుటేజీల్లో జాతరలో భక్తుల రద్దీ, జాతరకు వచ్చే దారుల్లో ఉన్న ట్రాఫిక్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. లక్షలాది మంది భక్తులు తరలివచ్చే జాతరలో పిల్లలు, వృద్ధులు తప్పిపోతే అచూకీ తెలుసుకోవడానికి గత జాతరల్లో జాప్యం జరిగేదని, కానీ ఈ జాతరలో కొత్తగా చైల్డ్ ట్రాక్ మేనేజ్‌మెంట్ సిస్టం అనే కొత్త పద్ధతికి శ్రీకారం చుట్టి పిల్లలు, వృద్ధుల చేతులకు హ్యాండ్ బ్యాండ్ పెట్టడం ద్వారా క్యూఆర్ కోడ్ ద్వారా తప్పిపోయిన పిల్లలు, వృద్ధులను కనుక్కోవడం సులువ గా మారిందన్నారు తద్వారా బాధితులతో పాటు పోలీస్‌శాఖకు సంతృప్తిని కల్గించం దన్నారు. పొలీస్‌శాఖలో విధులు నిర్వహించేందుకు సిద్ధమవుతున్న ట్రైయినీ ఐపీఎస్, డీఎస్పీలు పని నేర్చుకునేందుకు జాతరలో విధులు కేటాయించామన్నారు. 1996లో తాను ట్రైనీ ఐపీఎస్‌గా ఉన్నప్పుడు మేడారం వచ్చానని, అప్పటికీ ఇప్పటికీ జాతరలో చాలా మార్పులు వచ్చా యన్నారు. జాతరకు వచ్చే అన్ని మార్గాల్లో రోడ్లను వెడల్పు చేసి, ట్రాఫిక్ జామ్ అయితే పక్క నుంచి పోయేందుకు ప్రత్యా మ్నాయ మార్గాలు ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్ జామ్‌కు అస్కారం లేకుండా పొయిందన్నారు. డ్రోన్ లను ఏర్పాటు చేయడం ద్వారా జాతరలో ప్రతీ మూలకు జరుగుతున్న కార్యకలాపాల ను పరిశీలిం చేందుకు అనువుగా మారిందన్నారు. డీజీపీ వెంట మల్టీజోన్-1 ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి, వరంగల్, రామగుండం పోలీస్ కమిషనర్లు సన్‌ప్రీత్ సింగ్, అంబర్ కిషోర్ ఝా తదితరులు పాల్గొన్నారు.



# నోటీసు అక్రమం

మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. ఈ సందర్భంగా సతేందర్ కుమార్ యాంటిల్ వర్సెస్ సీబీఐ కేసు తీర్పును లేఖలో ఉటంకించారు. ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న చిరునామాకు, సీఆర్పీసీ సెక్షన్ 160 కింద జారీ చేసే నోటీసులకు ఎలాంటి సంబంధం లేదని కేసీఆర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం నివసిస్తున్న చిరునామాలోనే విచారణ జరపాలని పార్లమెంట్ చట్టం స్పష్టంగా చెబుతోందని తెలిపారు. హరీష్ రావుకు జారీ చేసిన నోటీసుల విషయంలో పోలీసులు వేర్వేరు ప్రమాణాలు పాటిస్తున్నారని కేసీఆర్ విమర్శించారు. ఈ తరహా చర్యలు కోర్టు ధిక్కరణ కిందకు వస్తాయని హెచ్చరించారు. పోలీసుల తీరు తన వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను బాధ్యతాయుతమైన పౌరుడిగా, ప్రతిపక్ష నేతగా విచారణకు పూర్తి సహకారం అందిస్తానని కేసీఆర్ వెల్లడించారు. ఫిబ్రవరి 1వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. నందినగర్ నివాసంలోనే విచారణకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. అక్రమ పద్ధతిలో జారీ చేసిన నోటీసులను విస్మరించే హక్కు తనకు ఉందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో తనకు సంబంధించిన నోటీసులన్నీ ఎర్రవల్లి చిరునామాకే పంపాలని పోలీసులకు సూచించారు. అలాగే ఏపీ హైకోర్టులోని వీడీ మూర్తి కేసు తీర్పును కూడా లేఖలో ప్రస్తావించారు. చట్టపరమైన అభ్యంతరాలున్నా తాను విచారణలో సిట్‌కు సహకరిస్తానని చెప్పారు. సిట్ పోలీసుల వైఖరి కోర్టు ధిక్కారం కిందకే వస్తుందని తెలిపారు. పోలీసుల తీరు నా వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించే విధంగా ఉందని వెల్లడించారు. కేసీఆర్ లేఖలో ఏం రాశారంటే.. 'సిట్ అధికారులు వ్యవహరించిన తీరు చట్టాలకి వ్యతిరేకం. సుప్రీంకోర్టు తీర్పులను తుంగలో తొక్కిన సిట్ అధికారుల తీరు. సిట్ అధికారులకి నోటీసు ఇచ్చే అధికారమే లేదు. ఇది నా రాజ్యాంగ హక్కులను కాలరాయడమే. మొన్న రెండుసార్లు సిట్ అధికారులు ఇచ్చిన నోటీసులు చట్టవిరుద్ధం, చట్టాలను అతిక్రమించి ఇచ్చారు. మీరు ఇచ్చిన మొదటి నోటీసుకు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బిజీగా ఉండటంవల్ల వేరే రోజు విచారణకు తేదీ ఇవ్వాలని చెప్పాను. దాంతోపాటు 65 ఏళ్ల పైబడిన వ్యక్తులను వారు నివసించే చోటనే విచారించాలని చెప్పే సెక్షన్ 160 అసఖఅ నిబంధనలను మీ దృష్టికి తెచ్చాను' అని పేర్కొన్నారు. 'తదుపరి నోటీసులన్నీ కూడా ఎర్రవల్లిలోని నా నివాసానికే పంపాలని చెప్పాను. కానీ, ఇది చెప్పిన తర్వాత కూడా గుర్తుతెలియని వ్యక్తులు మీ సంతకంతో ఉన్న లేఖను రాత్రి 9 గంటలకు నందినగర్ నివాసంలోని మా ఇంటి గోడకు అతికించినట్లు తెలుస్తోంది. ఆ లేఖ మీరే పంపినట్లయితే, మీ సూచనల మేరకే అతికించినట్లయితే, ఆ లేఖను తీవ్రంగా ఆక్షేపిస్తున్నాను. ఇది భారత రాజ్యాంగం, చట్టం, గౌరవ సుప్రీంకోర్టుల పట్ల మీకు ఏమాత్రం గౌరవం లేదు అనే విషయాన్ని సూచిస్తుంది. గతంలో సుప్రీంకోర్టు 'సతేంద్ర కుమార్ యాంటిల్ వర్సెస్ సీబీఐ' అనే కేసులో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. వాట్సాప్ లేదా ఇతర ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా నోటీసులు పంపడం చట్టబద్ధమైన పద్ధతి కాదని, చట్టం నిర్దేశిరచిన రీతిలోనే నోటీసులు ఇవ్వాలని పేర్కొంది. నోటీసులను వ్యక్తిగతంగా అందజేయాలి. కానీ మీరు కావాలనే చట్టాన్ని, సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించారు. ఇది కోర్టు ధిక్కరణ కిందకు వస్తుంది' అని కేసీఆర్ తన లేఖలో సూచించారు. 'భవిష్యత్తు నోటీసులన్నీ ఎర్రవల్లికే పంపాలని చెప్పినప్పటికీ మీరు దాన్ని విస్మరించారు. కాబట్టి మీరు ఇచ్చిన రెండో నోటీసు చట్టబద్ధంగా అందలేదు, అది చెల్లదు. మీరు ఇచ్చిన నోటీసు నా రాజ్యాంగబద్ధ హక్కులను ఉల్లంఘించడమే. నేను మీ పోలీస్ స్టేషన్ పరిధిలోగానీ, పొరుగు పోలీస్ స్టేషన్ పరిధిలోగానీ నివసించడం లేదు. కాబట్టి మీకు నోటీసు ఇచ్చే అధికార పరిధి లేదు. ఈ నోటీసుతో నన్ను కట్టడి చేసే అధికారం లేదు. ఎలక్షన్ అఫిడవిట్‌లో, అసెంబ్లీ రికార్డులో ఉన్న అడ్రస్ ఆధారంగా ఎర్రవల్లిలో విచారించలేమని మీరు చెప్పడం సరికాదు. నోటీసు ఇచ్చే సమయానికి వ్యక్తి ఎక్కడ నివసిస్తున్నారు అన్నదే ముఖ్యం. నేను కొన్ని సంవత్సరాలుగా ఎర్రవల్లిలో నివసిస్తున్నాను అన్నది నిర్వివాద అంశం. అక్కడే నా స్టేట్‌మెంట్ రికార్డ్ చేయవలసిన బాధ్యత మీపై ఉన్నది' అని పేర్కొన్నారు.

# ముగిసిన జనజాతర



మొదటిపేజీ తరువాయి..

సంప్రదాయ సంగీత వాయిద్యాల చప్పుళ్లు.. కొమ్ముబూర శబ్దాలకు భక్తులు నృత్యాలు చేస్తుండగా.. శివసత్తులు పూనకాలతో ఊగిపోయారు. మిగతా గద్దెలపై కొలువై పూజలందుకున్న సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులను సైతం ఆయా గొట్ల పూజారులు తమ ప్రాంతంలోని గుళ్లకు తీసుకెళ్లారు. సమ్మక్కను బయటకు తీసుకొచ్చిన సందర్భంలో భక్తులంతా 'సమ్మక్క తల్లికి జై.. అందరినీ సల్లంగ చూడమ్మ'.. అని వేడుకుంటూ భక్తిపారవశ్యంతో ఓలలాడారు. ఆదివాసీ పూజారులు సమ్మక్కను గద్దె నుంచి తీసుకొని చిలకలగుట్టకు చేర్చే వరకు దారిపొడవునా భక్తులు వెంటనడిచారు. పూజారుల బృందానికి చుట్టూ మూడంచెల భద్రతతో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర, ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ సహా పలువురు ఉన్నతాధికారులు వనప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. మొత్తంగా మేడారం మహా జాతర ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు . నాలుగు రోజుల్లో రెండు కోట్ల మంది పైచిలుకు భక్తులు మేడారం జాతరకు తరలి వచ్చారు. మహా జాతర వేళ భక్తులు తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా దేశం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు. తల్లుల వనప్రవేశంతో వన జాతర పూర్తయ్యింది. సాయంత్రం సమయంలో గద్దెలను పరిశుభ్రం చేసి, గిరిజన పూజారులు అమ్మవార్లకు సంప్రదాయ పూజలను నిర్వహించారు. అనంతరం రాత్రి 7 గంటల సమయంలో డోలు వాయిద్యాలు, డప్పు చప్పుళ్ల నడుమ దేవతల వనప్రవేశం కార్యక్రమం ఆరంభమయ్యింది. ప్రతీ రెండేళ్లకోసారి జరిగే ఈ మహాఘట్టం జనవరి 28 నుంచి 31వరకు జరుగగా.. శనివారం సాయంత్రం వరకు భక్తులు మొక్కులు చెల్లించుకోవడానికి తరలివచ్చారు. జంపన్నవాగులో పుణ్య స్నానాలను ఆచరించి వన దేవతలకు నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించుకున్నారు. సమ్మక్క సారలమ్మలకు చీర, ఒడిబియ్యం, సారె పోసి దేవతలను మనసారా కొలుచుకున్నారు. సమ్మక్క ప్రధాన పూజారులు కొక్కెర కృష్ణయ్య, సిద్దబోయిన మునీందర్, సారలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్యలు పూజల అనంతరం వనప్రవేశం చేయిస్తారు.
సమ్మక్కతల్లి చిలుకల గుట్టకు వెళ్లనుండగా సారలమ్మ కన్నెపల్లికి చేరుకోనున్నారు. అదేవిధంగా ఏటూరునాగారం మండలం కొండాయికి గోవిందరాజు, మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్ల కు పగిడిద్ద రాజును తిరిగి చేర్చనున్నారు. ఈ తంతుతో మహాజాతర ముగిసింది. అమ్మవార్ల దర్శనం అనంతరం మళ్లీ వస్తాం తల్లీ అంటూ భక్తులు ఇండ్లకు పయనమయ్యారు. జాతరలో చివరిరోజు మేడారంలోని వనదేవతలను పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. మహిళా శిశు అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనితా రామచంద్రన్ అమ్మవార్లకి మొక్కులను సమర్పించారు. అనంతరం దేవాదాయ శాఖ అధికారులు వారికి అమ్మవారి ప్రసాదాన్ని అందించారు. హైకోర్టు జడ్జిలు సృజన, రాణి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కుటుంబ సమేతంగా అమ్మవార్లను దర్శించుకున్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లి తిరుగు ప్రయాణంలో భక్తులు నానా అవస్థలు పడ్డారు. దర్శనం సాఫీగా జరిగినా, రిటర్న్ జర్నీ ఇబ్బందులు మాత్రం తప్పడం లేదని వాపోయారు. గంటల కొద్దీ బస్సుల కోసం వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.

### గోదావరి పుష్కరాలకు
# సిద్ధం కండి



మొదటిపేజీ తరువాయి..

లక్ష్య సాధనలో భాగంగా ఈ రోజు రెవెన్యూ, దేవాదాయ, పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీస్‌లు, రవాణా, రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖలపై డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో ఉన్నతాధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. దేవాదాయ శాఖ పరిధిలోని ప్రముఖ ఆలయాల అభివృద్ధి, సౌకర్యాల కల్పన, పరిపాలన వ్యవస్థ పై సమీక్షించారు. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం, ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. రాష్ట్రంలోని ఇతర ప్రముఖ దేవాలయాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, భక్తులకు అందిస్తున్న వసతులు, భద్రత, పారిశుద్ధ్యం, ప్రసాదాల పంపిణీ, రవాణా సౌకర్యాలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా యాదగిరిగుట్ట, వేములవాడ, భక్తుల రద్దీ ఉండే ఇతర ఆలయాల్లో దర్శనక్యూల నిర్వహణ, పార్కింగ్, త్రాగునీరు, టాయిలెట్స్, పరిసరాల పరిశుభ్రత నిర్వహణను మరింత మెరుగుపరచాలని సూచించారు. హ్యాండ్లూమ్స్, టెక్స్టైల్స్ డిపార్ట్‌మెంట్ ద్వారా చేనేత కళాకారులకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి ప్రోత్సహించాలని సూచించారు. రెవెన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ల శాఖ సమీక్షా సమావేశంలో భూ భారతి రికార్డుల నిర్వహణ, రైతులకు అందిస్తున్న సేవలు, భూ సర్వేలు, సబ్ రిజిస్ట్రార్ల కార్యాలయ భవనాల నిర్మాణం, ఇ-ఫైలింగ్, లైసెన్స్ సర్వేయర్లు, 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యసాధన, తదితర అంశాలపై సమీక్షించారు. క్రీడలు, యువజన సర్వీసులు, పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, సెట్విన్, రాష్ట్ర మ్యూజియమ్స్ అభివృద్ధి, ఆయా శాఖల పనితీరుపై సి.ఎస్ సమీక్షించారు. ప్రస్తుత కార్యక్రమాల అమలు స్థితి, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికల, తెలంగాణ 2047 విజన్ లక్ష్య సాధన పై విస్తృతంగా చర్చించారు. ముఖ్యమంత్రి ఆదేశాల నేపథ్యంలో రాబోయే 2036 ఒలింపిక్స్ నాటికి రాష్ట్రంలో అంతర్జాతీయ క్రీడాకారులను అధిక సంఖ్యలో తయారు చేసే విధంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ రైజింగ్ 2047లో భాగంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఆ విధంగా క్రీడల అభివృద్ధికి యువతను గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రీడల వైపు మరింత ఆకర్షించే విధంగా విధానాలను రూపొందించాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. యువజన సర్వీసులు శాఖ ద్వారా అమలు చేస్తున్న నైపుణ్యాభివృద్ధి, నాయకత్వ శిక్షణ, యువత సంక్షేమ కార్యక్రమాలు లక్ష్య సాధనలో ఉండేలా పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు. ముఖ్యంగా యువతలో క్రీడా ప్రతిభను గుర్తించి, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ప్రోత్సహించే విధంగా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. క్రీడాకారులకు అందిస్తున్న శిక్షణ, కోచింగ్ సదుపాయాలు, ప్రోత్సాహకాలు, అవార్డులు, ఆర్థిక సహాయంపై సమీక్ష జరిపి ప్రతిభావంతులైన క్రీడాకారులను మరింతగా ప్రోత్సహించాలని అన్నారు. ఈ సందర్భంగా సీఎం కప్ వాట్సాప్ యాప్ ను ఆవిష్కరించారు. పర్యాటక రంగంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న చారిత్రాత్మక ప్రదేశాలను అభివృద్ధి చేసి పర్యాటకులను ఆకర్షించాలని అన్నారు. రవాణా, రోడ్లు భవనాలు శాఖ సమావేశంలో రాష్ట్ర రహదారుల నిర్మాణం, నిర్వహణ, ప్రభుత్వ భవనాల నిర్మాణ పురోగతి, నాణ్యత ప్రమాణాలు, ప్రజలకు అందిస్తున్న సేవల సామర్థ్యం తదితర అంశాలపై ప్రధాన కార్యదర్శి సమగ్రంగా సమీక్షించారు. రహదారుల అభివృద్ధి రాష్ట్ర ఆర్థిక వృద్ధికి కీలకమని, ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలను అనుసంధానించే రహదారుల పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ విభాగంలో చేపట్టిన పలు ప్రభుత్వ ఆసుపత్రులు వరంగల్, ఎల్.బి.నగర్, ఆల్వాల్, సనత్ నగర్, న్యూ ఉస్మానియా, హైకోర్టు నూతన భవనం, భవన నిర్మాణ పనులు నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రవాణా శాఖకు సంబంధించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా సేవలు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా అందించాలని, వాహనాల నమోదు, డ్రైవింగ్ లైసెన్సులు, రహదారి భద్రత చర్యల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. రహదారి ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, సెర్ప్, మిషన్ భగీరథ శాఖల పనితీరు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, గ్రామ పంచాయతీల పనితీరు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, ఉపాధి హామీ పథకం అమలు పురోగతి, గ్రామీణ రహదారుల అభివృద్ధి, మహిళ సంఘాల బ్యాంక్ లింకేజ్, తదితర అంశాలపై సి.ఎస్ సమీక్షించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు సకాలంలో అందేలా అధికారులు మరింత బాధ్యతతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. పథకాల అమలులో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పారదర్శకతను పాటించాలని అన్నారు. గ్రామాల్లో రానున్న వేసవి కాలంలో త్రాగు నీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జయేష్ రంజన్, వికాస్ రాజ్, ముఖ్యకార్యదర్శులు శైలజా రామయ్యర్, సందీప్ కుమార్ సుల్తానియా, ఎన్. శ్రీధర్, రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్.లోకేష్ కుమార్, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, సెర్ప్ సీఈఓ దివ్య, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి కమిషనర్ శృతి ఓఝా, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ఐజి రాజీవ్ గాంధీ హన్మంతు, దేవాదాయశాఖ డైరెక్టర్ ఎస్. హరీష్, డైరెక్టర్ స్పోర్ట్స్ సోనిబాలా దేవి, డైరెక్టర్ కల్చర్ నరసింహారెడ్డి, ఇంజనీర్ ఇన్ చీఫ్ లు ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## చర్లపల్లి వద్ద విషాద ఘటన

మొదటిపేజీ తరువాయి..

తెల్లవారుజామున చర్లపల్లి - ఘట్కేసర్ రైల్వేస్టేషన్ల మధ్య ఈ ఘటన జరిగింది. ఎంఎంటీఎస్ డౌన్‌లైన్‌లో తల్లి, ఇద్దరు పిల్లలు ఆత్మహత్య చేసుకున్నట్టుగా రైల్వే పోలీసులు గుర్తించారు. మృతులు బోడుప్పల్ హరితహారం కాలనీకి చెందిన పిన్నింటి విజయశాంతి రెడ్డి, విశాల్ రెడ్డి, చైతన్య రెడ్డిగా తెలుస్తోంది. గూడ్స్ రైలు లోకో పైలట్ సమాచారంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. సమాచారం అందిన వెంటనే రైల్వే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకుని.. పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుల వద్ద రైల్వే టికెట్లు, విలువైన వస్తువులు లేవని జీఆర్పీ పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కుటుంబం ఆత్మహత్యకు గల కారణాలు ఏంటి? ఆర్థికపరమైన ఇబ్బందులేమైనా ఉన్నాయా? ఇంకా ఇతర కారణాలా? అనే కోణంలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ఈ కుటుంబం ఆత్మహత్యతో బోడుప్పల్ హరితహారం కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## మహా ఉప ముఖ్యమంత్రిగా సునేత్రా పవార్ ప్రమాణం

మొదటిపేజీ తరువాయి..

మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా శనివారంనాడు ప్రమాణస్వీకారం చేశారు. ముంబైలోని లోక్‌భవన్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గవర్నర్ ఆచార్య దేవవ్రత్ ఆమె చేత ప్రమాణస్వీకారం చేయించారు. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, మరో ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, మహాయుతి మంత్రులు, ఇతర నేతలు పాల్గొన్నారు. ఎన్‌సీపీ నేతలు శరద్ పవార్, ఆ పార్టీ ఎంపీ సుప్రియా సూలే ఈ కార్యక్రమానికి దూరంగా ఉ



న్నారు. సునేత్ర పవార్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడంతో రాష్ట్రంలో ఆ పదవిని చేపట్టిన తొలి మహిళగా ఆమె గుర్తింపు పొందారు. అజిత్ పవార్ ఇటీవల విమాన ప్రమాదంలో మరణించడంతో ఆయన స్థానంలో డిప్యూటీ సీఎం పగ్గాలను సునేత్ర చేపట్టారు.విమాన ప్రమాదంలో మరణించిన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్ భార్య సునేత్రా పవార్ ఆ పార్టీ శాసనసభా పక్ష నాయకురాలిగా ఎన్నికయ్యారు. రాజ్యసభ ఎంపీ అయిన ఆమె శనివారం ఉదయం ముంబైలోని విధాన్ భవన్‌కు చేరుకున్నారు. అక్కడ ఎన్సీపీ ఎమ్మెల్యేలతో సునేత్రా పవార్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమెను ఆ పార్టీ శాసనసభా పక్ష నాయకురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాజ్యాంగం ప్రకారం శాసన సభ లేదా శాసన మండలికి ఎన్నిక కాని వ్యక్తి కూడా మంత్రి పదవి చేపట్టవచ్చు. అయితే ఆ వ్యక్తి ఆరు నెలల్లోగా శాసనసభ సభలేదా శాసనమండలి సభ్యుడిగా ఎన్నికవ్వాలి. దీనికి ముందు, శనివారం ఉదయం ఎన్‌సీపీ శాసనసభాపక్ష నేతగా సునేత్ర పవార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967